ఆంధ్ర సచిత్ర వారపత్రిక



25-1-80



అమ్మా! నాబూటు ఎంత బాగా మెరుస్తుందో చూడు.
టింకూ లాంటి బాబు మీకూ వుంటే
రీగల్ కావలసిందేమరి! ఇండియాలో అత్యధిక
శక్తి గల డిటర్జెంట్ బట్టల సబ్బు.
టింకూ లాంటి పిల్లలు ఉంటే బట్టలు ఉతికే పని అధికం. అందుకు 'రీగల్' మాత్రమే సరయిన డిటర్జెంట్ సబ్బు. 'రీగల్'కుగల అధిక తెల్లదనాన్నిచ్చే శక్తి ఎంతటి మురికినైనా తొలగించి, మీ బట్టలను తళతళలాడే తెలుపుతోను, వెలుగుతోను మెరిసేలా చేస్తుంది. లోనికి చొచ్చుకొనిపోయి మురికిని తరిమివేయగల—శక్తివంతమైన—నురుగునిచ్చేది 'రీగల్.' ఇతర డిటర్జెంట్ సబ్బులన్నిటికన్న ఎక్కువ ఉతుకులు ఇచ్చే 'రీగల్,' మీకు ఎంతో పొదుపుచేస్తుంది.
'రీగల్'ను మీ కుటుంబపు డిటర్జెంట్ సబ్బుగా చేసుకోండి.
Regal
DETERGENT CAKE

"క్లీన్ బవుల్డ్"

ఏడవ లోక్‌సభకు జనవరి 3, 6 తేదీలలో జరిగిన మధ్యంతరఎన్నికలలో రాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోను ఓడిపోయిన ప్రముఖ రాజకీయ నాయకులు !


ఢిల్లీలో బ్రహ్మప్రకాశ్(లోక్‌దళ్), రాజేంద్రపూరి (లోక్‌దళ్), సి. ఎం. స్టీఫెన్ (కాంగ్రెసు–ఐ) సికందర్ భక్త (జనతా); గుజరాత్‌లో హెచ్. ఎం. పటేల్ (జనతా), పీలూ మోడీ (జనతా) హితేంద్ర దేశాయ్ (కాంగ్రెసు - యు); కర్నాటకలో కాంగ్రెసు–యు అభ్యర్థులు ఎం. వి. కృష్ణప్ప, టి. వి. వఋ, రాసయ్య; కేరళలో యం. యస్. గోవిందన్‌నాయర్ (సి. పి. ఐ) డా. హెన్రీ ఆస్టిక్ (కాంగ్రెసు - యు), ఆంధ్రప్రదేశ్‌లో డా. కె. ఎల్ రావు (జనతా). గౌతు లచ్చన్న (లోక్‌దళ్) భాట్టం శ్రీరామమూర్తి (కాంగ్రెస్ - యు). కొమ్మారెడ్డి సూర్యనారాయణ (జనతా), ఎన్. జనార్ధనరెడ్డి (జనతా); మహారాష్ట్రలో ఎ. పి. షిండే (కాంగ్రెసు-యు), ఎన్. జి. గోరే (జనతా) ఒరిస్సాలో రబిరే(లోక్‌దళ్), సమరేంద్ర కుందు (జనతా); యు.పిలో రాజ్‌నారాయణ్(లోక్‌దళ్), రాజమాత విజయరాజ సింధియా (జనతా), కమలాబహుగుణా, తమిళనాడులో అరవింద్ బాల పజనూర్ (అన్నా డిఎంకె), పి. రామచంద్రన్ (జనతా), పంజాబ్‌లో జి ఎస్. థిల్లాన్ (కాంగ్రెస్–ఐ), డి ఎస్. గుల్షన్, సుర్‌జిత్ సింగ్ బర్నాలా (అకాలీ) శ్రీమతి అంబికా సోనీ (కాంగ్రెసు–యు), బీహార్‌లో జగదాంబి ప్రసాద్ యాదవ్ (జనతా).

పరాజయం పొందిన వారిలో వీరు కూడా వున్నారు. ఎన్ శ్రీకాంత నాయర్ (ఆర్. ఎస్. పి), వాయలార్ రవి (కాంగ్రెస్ యు). ఆర్. కె. అమిన్ (లోక్‌దళ్) కన్వర్‌లాల్ గుప్త (జనతా), శ్రీమతి అహల్యా రగ్నేకర్ (సి. పి. ఎమ్), శ్రీమతి మృణాల్ గోరే, శకుంతలా దేవి (స్వతంత్రులు), జయప్రకాష్ నారాయన్ మరదలు శ్రీమతి కమలా ప్రసాద్, ఐ. ఎస్. జోహార్.

[8వ పేజీ తాజాకాలమ్ చూడండి]







ముఖచిత్రం

4—1—80 నాటి ఆంధ్రసచిత్ర వారపత్రిక ముఖచిత్రం నటి జయసుధ చాల అందంగా కన్పిస్తుంది.

కె. ప్రమీల, జె. పద్మ, ఎస్. అన్నపూర్ణ, ఎస్. గాయత్రి [మొలగవల్లి]

కార్టూనలు

28—12—79వ తేదీన విడుదలయిన ఆంధ్ర పత్రికలో 10, 41, 47వ పేజీలలోని కార్టూన్స్, ఎక్సలెంట్‌గా ఉన్నాయి. ఇటువంటి కార్టూన్సే వేయమని మనవి !

విజేంద్రనాద్‌ప్రసాద్, మధుసూధనరావు [ఆదోని]

వ్యాసాలు

జయసుధ ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో మధ్యప్రదేశ్‌లో మరో ఖజూరహో ఫోటోలతో కూడిన వ్యాసం అత్యంత ఆకర్షనీయంగా ఉంది. పెట్రోలు కొరత వ్యాసం చాలా బాగుంది.

మాదల శివరామప్రసాద్, హనుమంతరావు [పొన్నూరు]

శీర్షికలు

అందాల నటి జయప్రద ముఖచిత్రంతో వెలువడిన 21.12.79 తేదీ నాటి పత్రిక చాలా బాగుంది.

ఈ సంచికయందు సుదూర తీరాలు సీరియల్ ముగింపు బాగుండలేదు.

శ్రీరంగం గారి ప్రాక్టీసు పెట్టినవాడు సీరియల్ బాగానే వుంది.


మంచి విజ్ఞాన దాయక విషయమైన సైకత భావములనుంచి సిరిసంపదలు, చాల బాగుంది.

ఎల్. నాగేశ్వరరావు, పడమటిసీధి, ఏలూరు.

కథలు

జయసుధ ముఖచిత్రంతోవెలువడిన4.1.80నాటి ఆంధ్రపత్రిక ఎంత తేజోవంతంగా వెలిగిపోతుందో చూస్తుంటే నాలో పొంగిన ఆనందం ఇంత అంత కాదు. నిజానికి ఆ ముఖచిత్రాన్ని గుండెల్లో పదిలంగా దాచుకునే విధంగా ఉంది అనడంలో సందేహంలేదు. బదిలీ కధ చదివాను చాల బాగుంది. వేరు వేరు ప్రాంతాల్లోఉంటూ ఉద్యోగాలుచేస్తూ, భార్యభర్తలు కలుసుకోలేక వారుపడిన ఆవేదనను బహు చక్కగా చిత్రించారు. మధ్యప్రదేశ్‌లోని ఖజూరహో శిలా ఖండాన్ని గురించి చదివి చాల ఆనందించాను. మరో పక్క విచారం కల్గింది. అంతటి శిల్ప సంపద కలి శిధిలమై పోవడం విచారించతగినది.

కందిగట్ల ప్రభాకర్ [జనగామ్]


ఛాంపియన్ డిటర్జంట్ కేక్ !
1అప్
మరింత
తెల్లదనంతో
మీకు
విజయం!
మీకు
డబ్బులో
మరింత
ఆదా!
1up
అధిక తీవ్రంగా పని
చేసే నురుగ, అధికంగా
తెలుపుచేసే పదార్థాలతో
శక్తి. దాంతోటే శుభ్రతతో
బాటు తెల్లదనాన్ని
యిస్తుంది మీకు వన్-అప్.
దాంతో తెల్లవాటికి మరింత
తెలుపు. రంగువాటికి
మరింత మెరుపూ వస్తుంది.
వన్-అప్, మరే యితర
డిటర్జంట్ కేక్ కన్నా
ఎక్కువకాలం మన్న
తుంది. ఎందుకంటే,
వాడగానే తొందరగా అరి
పోతుంది గనక. అంటే
ఉతికే ప్రతిసారీ మీరు
డబ్బును ఆదా
చేస్తున్నారన్నమాటే!
POWER PLUS
1UP
THE CHAMPION DETERGENT CAKE
తెల్లదనానికి మీ పాలిట ఛాంపియన్!
ASP/WL-1UP 2R
విట్కో లిమిటెడ్, కాలోల్ 389 330 గుజరాత్

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 1972]

శుక్రవారం : 25-1-'80
సిద్ధార్థినామ సం. మాఘ శు. అష్టమి
సంపుటము 73 : సంచిక 22

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ఫ్రంట్ పేజీ బొమ్మ :
'ఏడంతస్తుల మేడ'లో
నాగేశ్వరరావు, జయసుధ

దీపావళి కథలపై మొదటి బహుమతి రు. 250 లు పొందిన వ్యాసం

ఈ సారి దీపావళి పోటీ అయిదు కథలు ఎంచదగినవాటిలాగ ఉన్నాయి.

మనిషిని బట్టి నువ్వసలు అంచనా వేసుకోరాదన్న అర్థాన్ని సూచించే కథానిక "పులివన్నె మేక" నా దృష్టిలో ప్రథమ స్థానం పొందింది. మాట కరుకుదైనా మనస్సు మంచుగడ్డ అన్న సూక్తి నూటికి నూరుపాళ్లు నిజం. భీకరాకృతితో మొరటు మాటలతో మనుష్యులను భీతిగొలిపే ప్రిన్సిపాల్ గజపతి నారి ఆక్రందనలకు మేకలాంటి తన మెత్తని మనస్సులో చోటిచ్చాడు. అందులో తన ధర్మానికి భంగం రాకుండా తన కష్టార్జితంతో రుద్రయ్య కుటుంబాన్ని కాపాడాడు. ప్రపంచములో పులిలాంటి ఆకృతి కలిగినా మేకలాంటి మనస్సుగల వారుంటా రనుటకు గజపతి చేతలే తార్కాణము.

ప్రతి ఒక్కరూ నిజం చెప్పాలన్న గాంధి గారి సూక్తి మంచిదేగాని యిది కొన్నిచోట్ల యిబ్బందులకు గురిచేస్తుంది! ముఖ్యంగా నిత్య జీవితంలో నిజం చెప్పాలన్న ధ్యేయంకు నిందలు పడక తప్పదు. భాస్కరం క్రొత్త సంవత్సరం చేసుకున్న నిర్ణయాలతో క్రొత్త జీవితం ప్రారంభింపబోయాడు. తను ఒకే ధ్యేయంతో ఉన్నమాట ఉన్నట్టు చెప్పగానే అటు స్నేహితునితో, ఇంటాయనతో, ఆఖరికి భార్యతో కూడ నింద పడవలసి వచ్చింది. నిజం నిప్పులాంటిదని అనుభవ పూర్వకంగా తెలుసుకున్న భాస్కరంకు ఆ నిజం నిర్ణయానికి స్వస్తి చెప్పించింది భార్య. నిజాన్ని నిజంగా నిరూపించిన ఈ కథానిక ద్వితీయ స్థానం పొందింది.

పసితనంలో అందమైన అక్షరాలు అలవరచుటకు కాపీలు వ్రాయని పక్షంలో గుంజీలు తీయించి పేకబెత్తం దెబ్బలు కొట్టే మాష్టారి పనిష్మెంటు ప్రాణాంతకంగా ఉంటుంది. అదే పెద్దల పాటకాన్ని ప్రాణాలకు "పనిష్మెంటు"గా మారి ప్రమాదాలకు దారి తీస్తుంది. దీనికి నిదర్శనం జీవితమే నిదర్శనం. ఈ కథానిక పిల్లలకు, తల్లిదండ్రులకు, మాష్టార్లకు మార్గదర్శి. పిల్లల కష్టాన్ని తగ్గించాలని తామే కాపీలు వ్రాసే తల్లిదండ్రులకు, అందమైన అక్షరాలు అలవరచుటకు కాఠిన్యం చూపవలసిన మాష్టారుకు యిదొక వెలుగుబాట. భావి పౌరులకు భద్రతకు మార్గదర్శి అయిన ఈ కథానిక తృతీయ స్థానం పొందింది.

కడుపున పుట్టకపోయినా పెంచిన మమకారంతో మనవన్ముకు చేయూతగాడు పెద్దకొడుకు. కొడుకులు ప్రవర్తనను భేదాలు చేసుకొని పరివర్తన చెందిన పెరిందేవమ్మ తన అంతిమ యాత్రకు అంత్యక్రియలు పెద్దకొడుకు చేయాలంటుంది. తన్ను ప్రేమతో పెంచిన ప్రేమ గొప్పదని చాటిచెప్పింది కథానిక.

మనిషన్న మనస్సుండాలంటే మాటలు రాని మార్గం ద్వారానే మమతలు అందుకోగలిగాడు బుజ్జిగాడు. తనకిష్టమైన తోడుగా మెలిగిన పిల్లిని ప్రాణమర్పించి క్షేమంగా మలిచాడు. మాటలు రాకపోయినా మమతలు అందుకోగలమని నిరూపించింది కథానిక.

—సామినేని సావిత్రి (బరంపురం)

దీపావళి కథలపై రెండవ బహుమతి రు. 150 లు పొందిన వ్యాసం

ఈ సారి రచనల్ని వాస్తవికతకు ప్రతిబింబాలుగా ఉండడమే కాకుండా మధ్య తరగతి ప్రజల జీవితాలకు దగ్గరగా కూడా వున్నాయి.

కంచే చేను మేసే ఈ కాలంలో, పులి లాగ ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తూ, వ్యక్తిగతంగా మేక లాగ ప్రవర్తించే గజపతి లాంటి సహృదయు లెంత మంది ఉన్నారు? అధికారు లందరూ పులివన్నె మేకలే అయిన రోజునే ప్రజల సమస్యలు తీరగలవు.

అబద్ధాలు ఆడకుండా ఉండడం ఎంత కష్టమో, నిజం చెప్పడం కూడా అంతే నిష్ఠూరంగా ఉంటుందనేది నగ్న సత్యం. కొన్ని కఠినమైన నిజాలకన్నా కొన్ని అందమైన అబద్ధాలే జీవితాన్ని కష్టాల పాలు కాకుండా సుఖమయం చేస్తాయి. సుఖమయ జీవితాన్ని కోరుకునే సాధారణ మానవుడు నిజం చెప్పి కడగండ్ల పాలు కాకుండా అందమైన అబద్ధాలతోనే ప్రశాంత జీవనాన్ని సాగిస్తున్నారు.

దస్తూరి అనేది అందంగా ఉండక పోయినా ఇతరులకు అర్థమయే రీతిలో ఉండాలి. అందుకే బాల్యంలో ప్రతి విద్యార్థి చేతా ఉపాధ్యాయుడు పనిష్మెంట్‌గా చూచి వ్రాత వ్రాయిస్తాడు. కాని ఆ చూచి వ్రాత వేరొకరు వ్రాయడం వలన జరిగే నష్టమేమిటో పిల్లలు పెద్దవారయిన తరువాత తెలుస్తుంది. తక్కువ చదువుకున్నవారైనా, ఎక్కువ చదువుకున్నవారైనా వారి దస్తూరి ఇతరులకు అర్థం కాకపోవడం వలన ఎటువంటి అనర్థమైనా జరుగవచ్చు. ఈ చిన్న కథ చక్కటి సత్యాన్ని తెలియచేస్తుంది.

సాధారణంగా ఇంట్లో పెద్దకొడుకు అంటే బాధ్యతతో పాటుగా ఒక విధమైన గౌరవం కూడా వుంటుంది. తల్లి, తండ్రి తనకన్నా చిన్నవాళ్లను ఎక్కువ గారాబంగా చూసినా అలగకుండా చిన్నవాళ్లతో పంతాలు వేసుకోకుండా తన బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించగలిగిన వాడే నిజంగా పెద్దకొడుకు అనిపించుకోగలుగుతాడు. అలాగే వృద్ధాప్యంలో ఎందరున్నా పెద్దకొడుకు అండగా నిలిచినప్పుడే ఆ తల్లిదండ్రులకు నిజమైన తృప్తి.

పసి హృదయాలెప్పుడూ నిర్మలంగానే ఉంటాయి. తరువాత అవి రాయిగా మారినా, వెన్నలా వున్నా దానికి కారణం పెద్దల ప్రవర్తనే. పసి మనసు స్పందింపచేయు దానికి ప్రేమ అవసరం. ఒక్కోసారి అది మానవుల వలన కాకుండా జంతువుల వలన లభ్యమవవచ్చు. ఇది హృదయం కథ ద్వారా తెలుస్తోంది.

— పి. హెచ్. వి. రమాదేవి, ఖమ్మం.

(57వ పేజీ చూడండి)

"హస్త"లాఘవం: ప్రత్యర్థులంతా "క్లీన్‌బౌల్డ్" అంచనాలన్నీ తారుమారు చేస్తూ "డిపాజిట్"లు గల్లంతు చేస్తూ దేశంలో జనతా కంచుకోటలపై - జైత్ర యాత్ర పూర్తి

"ఇందిరమ్మ పార్టీ" 'దారుణ' విజయం!



యు. పి., ఎమ్. పి. మహారాష్ట్రలలో 'విజయభేరీ' మ్రోగించింది - యమర్జన్సీ "కేసు"లన్నీ ప్రజల కోర్టు కొట్టేసింది - సకల మర్యాదలతో మాజీ ప్రధానమంత్రిని ఉత్తర భారతదేశం కూడా "విడుదల" చేసింది "కాంగ్రె" నుంచి "జనతా" 'కబ్జా'లో పడి 'సెగ'లో నుంచి పొగలోకి' వచ్చాం అనుకున్న ప్రజానీకం పార్టీ ఫిరాయిపుదార్ల పీడ వదిలించుకోవాలనుకున్నారు - 'చచ్చు పరిపాలన' కన్న దుష్టపాలనే మేలు అన్నట్లు బన్సీ, శుక్లా, సంజయ్‌లని కూడా క్షమించేశారు! అర్స్ ఎక్కడ? ఎం జీ ఆర్ గ్లామరేదీ? - డి ఎమ్ కే. గెల్చిందక్కడ... చరణ్ యు పి, బాబూజీ బీహార్‌లక్కూడా యిందిరమ్మ "తుఫాన్" దెబ్బ దారుణంగా కొట్టింది. (ప. బెంగాల్‌కి తప్ప)

1971 రికార్డు బ్రేక్ అయింది.... కనికట్టు విద్య లాగ "మణి" కట్టువిద్య ఏదైనా వుందా? అన్నట్టు ఇందిరమ్మ కర్ణాటకని కైవశం చేసుకుంది. పంజాబ్, గుజరాత్, ఒరిస్సాలను ఆంధ్ర ప్రదేశ్ లాగే సొంతం చేసుకుంది. తిరుగులేని మెజారిటీ దోచుకుంది.

అస్థిరత పరిపాలనా రాహిత్య క్లిష్ట స్థితిలో ధరలు కొండెక్కి కూర్చున్న 'గతి'లో, దేశ చుట్టూరా ప్రపంచ రాజకీయాల సంక్షోభం 'యుద్ధ మబ్బు'లు కొడుతున్న తరుణంలో "ఇందిరమ్మని" దిక్కులు పిక్కటిల్లే లాగ - మధ్య తరగతి కార్మిక తరగతి వోటర్లు ఒకే గొంతుకతో పిలిచారు!

3 సం.ల గుణపాఠాలతో నలిగి నిదిగిన శ్రీమతి యిందిరా నెహ్రూ ప్రియదర్శిని గాంధీ నవ్వి 'భక్తుల' వలలో పడకుండా మధ్య తరగతుల వోటు కంట చూస్తూ, దేశాన్ని యిట్లా "ఏలుతుందో?" - శాంతిభద్రతల పరిరక్షణకి పార్లమెంటరీ వ్యవస్థ నెట్లా నిలయోగిస్తుందో... అనే ఆబాల గోపాలం ఎదురు చూస్తున్నారిప్పుడు.

దేశం యిందిరమ్మ "హస్త"గతమైంది. 1977 మార్చి 21 సుప్రభాత వేళ ఇందిరమ్మ రాజకీయ జీవితం మీద

"తా చెడ్డ కోతి........"




"సూర్యాస్తమయమైంది!" వోహ్హో! ఏమి ఆగ్రహావేశాలతో, యమర్జన్సీ అత్యాచారాలను నాటి వోటర్లు తిరస్కరించారు! ఐపోయింది - "శ్రీమతి 'ఇందిరా నెహ్రూ గాంధీ' అధ్యాయం" అనుకున్నారు పొలిటికల్ పండిట్స్.

సరిగా మూడేళ్లు తిరిగేలోగా. జనవరి 7 రాత్రి కూడా అటువంటి సంచలనాత్మకమైన రాత్రిగానే ప్రేలింది కాని, యీనాటి సాయంకాలం సూర్యాస్తమయం వేళ "ఫీనిక్స్" లాగ యిందిరమ్మ రాజకీయ పునరుత్థానం చేసింది; ఆమె రాజకీయ రంగాన భళ్లున అరుణోదయమైంది.

మార్చి 21 '77 నాటి రాత్రికీ యీ రాత్రికీ తేడా ఒక్కటే అప్పుడు "జనతా రథం ఎల్తేరు మీద బండీలాగ జైత్రయా

తాజా 'కాలమ్'

—వీరాజీ



ఎర్రకోట మీద మళ్లీ 'కబ్జా':

చేసింది. నేడు యిందిరమ్మ – ఉత్తరం దక్షిణం తూర్పు పడమర అని దిక్కులెంచకుండా పంజాబ్ నుంచి, తమిళనాడు దాకా "హస్త"గతం చేసుకోడం ప్రారంభమైంది!

చరిత్రను తిప్పిరాయగల సమర్థులా? భారతీయ వోటర్లు? నిరక్షర కుక్షులు – అవినీతి పక్షులు – అధిక సంఖ్యలోగల యీ దేశంలోనా? యీ సంచలనాత్మక సన్నివేశం? అంటూ మరోసారి – ప్రపంచం అంతా, యీ భూమ్మీద అన్నింటికన్నా, పెద్దదైన ప్రజాస్వామ్య వ్యవస్థ వేపు – ముక్కున వేలేసుకుని చూసింది!!


ముక్కు కోస్తానంటే నెత్తురు తాగే మొండి మనిషి, జైల్లో పెడతామంటే బేడీలు తెమ్మనే దుస్సాహసురాలు! యెమర్జన్సీ పెట్టి – తెల్లారేసరికి ప్రత్యర్థుల్ని మూసేసిన చండ శాసనురాలు తన పేరిట కాంగ్రెసును పెట్టిన మహానాయకురాలు... సంజయ్‌గాంధి కన్నతల్లి ... కాని యింత అయినా, ఆమె 'ప్రియదర్శిని' ప్రజల మనిషి – మళ్లీ "చెయ్యి" జారింది! జనతా గవర్నమెంట్‌ని, లోక్‌దళ్ గవర్నమెంట్‌ని, అనుభవించిన జనాలు మళ్లీ ఆమె 'చెయ్యి' అందుకున్నారు – 'రమ్మని' పిలిచారు! – ఆమె రాజకీయ ప్రత్యర్థుల గుండెలవిసేలాగ పిలిచారు!

"జనతా ఏం చేసింది?"

ఈమెని తిరస్కరించారానాడు, కంట తడితో – యీనాడు ఆదరించారు ఏమిటో తెలియని చిత్రమైన ప్రేమతో – యిది మామూలు దృష్టికి తోచేమాట! కాని "జనతా గవర్నమెంటేం చేసింది? మూడేళ్లల్లో? అక్కరకు మించిన "పరదూషణ, ఆత్మస్తుతి" అవసరానికి

(18వ పేజీ చూడండి)

"జనతా" కుల మొసలం....



"...............!"



సీరియల్

దిగిరాని స్వర్గాలు

ఆకెళ్ల వెంకట సూర్యనారాయణ * కెవిస్వ

రంగు... రంగుల బొమ్మలు రకరకాల బొమ్మలు పొట్టి పొడుగూ బొమ్మలు అందంగా వున్నాయి– బ్రాహ్మడు– పల్లె పడుచు... తర్వాత రాజూ, బంటు, కంసాలి, కుమ్మరి, వడ్రంగి ఒకటేంటి అన్నిజాతుల బొమ్మలు. ఒకేవరుసలో హెచ్చు – తగ్గు లేకుండా వున్నాయి.

ప్రపంచంలో దేవుడు సృష్టించిన బొమ్మలన్నీ... ఇలా గేవుంటే ఎంత బాగుంటుంది అన్యోన్యంగా– అనుకుంది రాధ.

పేరంటాళ్లకు కాళ్లకు పసుపు రాసి... నుదుట కుంకుమ పెట్టి– నానబెట్టిన శనగలు అందిస్తున్నది సుందరమ్మ. కాశ్మీర్ సిల్కు చీరమీద జరీ అల్లుకున్న చీర గట్టుకొని తల్లికి సాయం చేస్తోంది గీత.

ఎక్కడ చూసినా పట్టుచీరలు సెంటు వాసనలే. తెల్లటి వెంకటగిరి చీరమీద తెల్లజాకెట్ తొడుక్కున్నది. సింపుల్‌గా వచ్చింది రాధ మాత్రమే.

ఎవరో ఆడవాళ్లు మంగళహారతి పాడుతున్నారు. కంఠం మధ్యలో పీలగా నొక్కుకుపోతోంది. పిల్లల ఏడుపు ఆ కంఠాన్ని డామినేటు చేస్తున్నాయి.

రాధ కూర్చున్న చోటికి ఎదురుగా వున్న తలుపు రెక్కల సందులోంచి– గదిలో మంచంమీద పడుకొని రాధకేసి చూస్తున్నాడు గీత అన్న బాబ్జి. అతని మొహానికి పుస్తకం చాటు వేసికొని నవ్వటం, పెదాలు కొరుక్కోటం గమనించిన రాధ పక్కకు తప్పుకొని కూర్చుంది.

ఎక్కడ కనబడినా ఏదో వంకతో పలకరించి లేని చనువు తీసికొని అసభ్యంగా ప్రవర్తించడం బాబ్జికి కొత్త కాదు.

ఓ నిమిషం తర్వాత లేచి మరికాస్త తలుపు తెరిచి, మళ్లా రాధకేసి చూసి వెళ్ళాడు బాబ్జి "నేను వెళతానే గీతా" అంది "అదేంటే... అప్పుడే... ఉండవా..

(గత సంచిక తరువాయి)

కుసుమ వాళ్లమ్మగారు వస్తానన్నారు" అంది గీత. ఇంతలో కుసుమా, మాణిక్యాంబ లోపలికొచ్చేరు. "ఏయ్ బొమ్మలరాణి వచ్చేశాము" అంది కుసుమ.

"రండి" ఆహ్వానించింది సుందరమ్మ వాళ్ళని.

రాధ వెళ్ళి వాళ్ళ దగ్గర కూర్చుంది. పేరంటం పూర్తయింది. అందరూ లేచేరు.

"పద్దెనిమిదోవ తారీకు మా అన్నయ్య పెళ్ళి. ఇప్పుడు మన్రటయొగా ... మమ్మీతో కల్సి మా వదిన చీరల సెలక్షన్‌కి వెళతాం" అంది కుసుమ రాధకేసి తిరిగి.

"సారీ...కుసుమా నేను రాలేనే" అంది రాధ.

"అలా కాదమ్మా రాధ. ఈ కాలం ఫ్యాషన్లు మీకే తెలియాలి స్టైగా కట్టుకొనే పిల్ల మీ వయసుది" అంది మాణిక్యాంబ.

"మాష్టారుకెటూ ఇక్కడకొస్తున్నట్టు చెప్పేవుగా ... ఆలస్యమైనా ఫరవాలేదు. కంగారు పడరు" అంది కుసుమ.

రాధ తల వూపింది.

"రావే గీతా..."

"నేను రానే తలనొప్పిగా వుంది."

"ఏం? దిష్టి తగిలిందా? అవునే ఈ ఎర్రటి కాశ్మీర్ సిల్కు చీరలో చాలా బాగున్నావు. ఏయ్ రాధా! నాకంటే గీతకే బాగుంది కదే ఆ చీర..." అంది కుసుమ తనూ వెళ్లి గీత పక్కన నిలబడి

ఇద్దరివీ ఒకేరంగు చీరలు. ఒకేలా ముస్తాబయ్యారు!

"అవును చెప్పేనుగా డాడీ కూడా చీరలు తెచ్చేరు. సేమ్ మోడల్ అవి" అంది కుసుమ.

"సరే పదండి" అంది మాణిక్యాంబ.

"రావే గీతా"

"అబ్బా...పద...తల్లీ" అంది గీత.

ముగ్గురూ కారు వెనక సీట్లో కూర్చున్నారు. మాణిక్యాంబ కారు స్టార్టు చేసింది.

"డ్రైవర్ని తీసికురాలేదా?"

"మా మమ్మీ బజారు కెళితే రోజులే తిరిగి పోతాయట. అందువల్ల డ్రైవరు పాపం అవస్థ పడతాడు. నువ్వే వెళ్ళు అన్నారు డాడీ" అంది కుసుమ నవ్వి

గంటన్నరగా రకరకాల చీరలు చూపి వాటి ఖరీదులు, నాణ్యతలు చూపిన గీతకు తలనొప్పి ఎక్కువయింది.

"తలనొప్పి ఎక్కువయిందే నేను వెళ్తానా" అడిగింది గీత కుసుమని.

"ఎందుకూ. కాస్సేపుండు, అంతా వెళ్ళిపోవచ్చు. పోని బోర్ కొడితే నువ్వెళ్ళి కారులో కూర్చో వస్తాము, ఫైవ్ మినిట్స్‌లో" అంది కుసుమ.

గీత తల వూపి బయట కొచ్చి కారులో కూర్చుంది.

బజారు హడావిడిగా వుంది. కొట్ల ముందు ఫ్లోరసెంటు దీపాలు కాంతిని విరజిమ్ముతున్నాయి.

కారు బేక్ సీటులో కూర్చుని– డబ్బు... డబ్బు ప్రపంచం అంతా డబ్బు చుట్టూ తిరుగుతోంది. చీర ఖరీదు మూడు వేలా? అలాంటి చీరలెన్ని కొంటారో...కొట్టువాడి మర్యాదలు... కారు చూడగానే గూర్ఖా కారు తలుపు తెరవటం... అంతదాకా ఎందుకూ, రోడ్డుమీద వెళుతున్న ఎంత మంది ఆరాధనగా కారుని– కారులో వున్న నన్ను చూస్తూ వెళ్లటం లేదు. ఈ కారు నాదేనని భ్రమ పడుతున్నారు. ఇదంతా క్షణ భోగం... ఇంటి దగ్గర కారు దిగగానే కల కరిగిపోతుంది. మళ్లా నా బతుకు... నేనూ... నిజంగా డబ్బుంటే ఎంత బాగుంటుంది– ఆలోచిస్తోంది గీత.

జరిగినకథ: రాధ, కుసుమ, గీత, ప్రాణస్నేహితులు. రాధతండ్రి రామయ్య కూతురు పెండ్లి చేయలేని స్థితిలో వుంటాడు. కుసుమ సంపన్నురాలయినా తాను ఒక మనసున్న, సామాన్యమైన మనిషిని చేసుకుంటానంటుంది. గీత ఒక లక్షాధికారిని చేసుకోవాలనుకుంటుంది. సహాయం చేసే స్థితిలోవున్నా, చేయలేనని ఉత్తరం వ్రాసాడు రాధ అన్న రామం.

గీత దృష్టి నాకర్షించేదు పేవ్‌మెంటు మీద నిలబడి ఒళ్లంతా కళ్లు చేసుకొని చూస్తున్న యువకుడు.

పావుగంట నుంచి అక్కడే నిలబడ్డాడు. చూపు తిప్పుకోవటం లేదు. ఆలోచిస్తూనే గమనిస్తోంది గీత బోరుకొట్టి - వంగి ... స్టీరింగు పక్కనున్న రేడియో ఆన్ చేసింది. ఆమె పమిట జారింది. రేడియో ట్యూన్ చేస్తున్న గీత గమనించలేదు. ఆ యువకుడు మరో రెండు అడుగులు ముందుకేసి మరీ గీతను పరీక్షగా చూస్తున్నాడు. ట్యూన్ చేసి కూర్చోబోయి పమిటి జారటం గమనించిన గీత సర్దుకొని అటు చూసింది.

"ఫెంటాస్టిక్" అన్నాడతను.

గీత కోపంగా అతని వేపు చూసి తల తిప్పుకొంది. రోడ్డుకేసి ఓ క్షణం చూసి షాపులోంచి వాళ్లు మళ్లా వస్తారేమోనని మళ్లా పేవ్‌మెంటు కేసి చూసింది.

ఆ యువకుడు నవ్వేడు.

స్థిరంగా సుమారు ఆరు అడుగుల పొడుగు తెలుగు నవలా నాయకుడిలా వున్నాడతను.

అతనికేసి క్షణకాలం చూపిన గీత — 'బాగున్నాడు. కాకుంటే మీసం బొద్దింకలా వుంది' అనుకుంది.

మళ్లా ఆమె చూపులు అటే తిరిగేయి. గీత మళ్లా చూడటంతో అతనొక అడుగు ముందుకేసి "టైము ఎంతయిందండీ" అడిగేడు.

"చూడు మిస్టర్! ఇందాకా నీ చేతిని వాచీ చూశాను. నన్ను పలకరించడానికే జేబులో చేయి పెట్టుకొని వాచీ ఊడదీసుకొని వుంటావు. నీ వాచీ నీ పాకెట్‌లో వుంది చూసుకో" అంది గీత.

అతను నవ్వి "స్మార్ట్ గర్ల్" అన్నాడు వాచీని తీసి పెట్టుకుంటూ.

"థాంక్యూ! మిస్టర్...ఇక్.. ఇందాకా ఫెంటాస్టిక్ అని కామెంటు విసిరేవు కదూ.. థాంక్స్ ఫర్ దట్ ఆల్సో... నేనూ ఓ కామెంట్ ఇస్తాను టేక్ ఇట్ ఈజీ. నీ మీసాలున్నాయే... అవి మీసాల్లా లేవు... బొద్దింకల్లా వున్నాయి. ఛీ" కోపంగా అంది గీత.

అతను బిత్తరపోయి మీసాలు తడుము కొంటూ అక్కడే నిలబడి పోయాడు.

"ఇంకా నిలబడ్డారేం— వెళ్లిరండి... ఇంకో కామెంట్ వినరాలా. ఇదేం బస్‌స్టాపు కాదు. బస్సులు అక్కడ ఆగుతాయి" అంది రోడ్డు కవతలి పక్క చూపిస్తూ గీత.

అతను గబగబా నడిచి వెళ్లిపోతుంటే తిరిగొచ్చింది కుసుమ. "ఏవిటే అతగా డెవరో గొణుక్కుంటూ పోతున్నాడు. ఫూల్ చేశావా?" అడిగింది.


"ఏం లేదులే" అంది గీత రేడియో కట్టేసి.

వెనకగా మాణిక్యాంబ, రాధ వచ్చేరు. షాపు యజమాని కారువరకు సాగనంపేడు. బోయ్ చీరలు ఫ్రంట్ సీట్లో పెట్టి వెళ్లి పోయాడు. మాణిక్యాంబ కారు స్టార్టు చేసింది.

కారు దిగి యింట్లోకి వెళ్లబోతుంటే గీతకు బొద్దింక మీసాలబ్బాయి జ్ఞాపకాని కొచ్చేడు. నవ్వుకొని తలుపు తట్టింది.

4

పెళ్లివారంతా నెల్లూరు చేరేరు. లక్ష్మీపతి— మాణిక్యాంబ స్వయంగా వచ్చి పిలవటంవల్ల, గీత – తండ్రి రంగారావు – తల్లి సుందరమ్మ – బాబ్జి అందర్నూ



బయల్దేరేరు. రామయ్య తను రాలేనని రాధని పంపేడు.

రాజేంద్రకు పిల్ల నిస్తున్న అత్తవారు బాగా డబ్బున్న ఉద్యోగాధికారులు కావటంతో ఏర్పాట్లు ఘనంగానే చేశారు. పెళ్లి గ్రాండ్‌గా జరిగిపోయింది. మగవాళ్ళంతా రాజకీయాలు, కుర్రకారు పేకాటలు ఆడుకొంటున్నారు. విడిదిగా ఒక లాడ్జి పెళ్లివారు పూర్తిగా తీసుకొన్నారు. మంచాలు, కుర్చీలు, ఎటాచ్ బాత్స్ అధునాతనంగా వున్నాయి గదులన్నీ. రాధా-గీతల కుటుంబాలు ఒకే గదిలో వుంటున్నాయి.

భోజనానికింకా ఆలస్యముందని పెళ్ళివారు అనటంతో రాత్రంతా పెళ్ళి చూస్తూ కూర్చున్న రాధ కట్టుకొన్న చీర విప్పకుండానే గీత వస్తుందేమోనని తలుపు దగ్గరగా వేసి మంచం మీద వాలిపోయింది. అలసి వున్న రాధ నిద్రలోకి ఒరిగిపోయింది.

బరువేదో తనమీద పడినట్లు అవటంతో రాధ ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది. బాబ్జి మీద కొరిగి పమిట తప్పిస్తున్నాడు — లేవబోయింది. ఆమె నణిచి పెట్టాడు. రాధ తలుపు కేసి చూసింది. గడియవేసి వుంది.

"ఏయ్ ... ఏమిటిది ... వదులు" లేవబోయింది.

బాబ్జి నవ్వి "అల్లరి చేయకు, ఎంతో కాలానికి దొరికిన అవకాశం" అన్నాడు.

"ఏయ్ అరుస్తాను. చుట్టుపక్కల గదుల్లో అందరూ వున్నారు. నీ డొక్క చీలుస్తారు జాగ్రత్త" బెదిరించింది.

"అరిస్తే నీకే నష్టం. నలుగురు నోట్లోను నువ్వే నానతావు. మగాణ్ని. నాకేం సిగ్గులేదు. అరు మాద్దాం" అన్నాడు బాబ్జి, లేవబోయిన ఆమె భుజం పట్టుకొని.

అతని బెదిరింపుకు లక్ష్యం చేయకుండా కెవ్వున అరవబోయింది రాధ అందుకోసమే కాచుకొన్నట్లు భుజంమీదున్న తువ్వాలు ఆమె నోట్లో బలవంతంగా కూరేడు బాబ్జి. అతనెందుకు అరవమన్నాడో ఆలస్యంగా గ్రహించిన రాధ. నోట్లో కుక్కిన తువ్వాలు ఊడలాక్కోబోయింది.

ఆమె రెండు చేతులు పట్టుకొని బుగ్గ మీద ముద్దు పెట్టుకోబోయాడు. ఆమె విదలించుకొంది.

"ఎందుకలా విదిలించుకొంటావు. బుగ్గ మీద ఇష్టంలేదా? పోని పెదాలమీదే పెట్టుకుందునా. ఆ అదృష్టం లేకుండా చేసుకొన్నావు. కానీయ్ నెక్స్ట్ టైము, బెటర్ లక్" అన్నాడతను.

రాధ గింజుకొంటోంది. విదిలించుకొంటోంది.

అతను... కాళ్ళతో చీరను పైకి తోస్తున్నాడతను. అతనిలో పశుత్వం విజృంభిస్తోంది. రాధ కళ్ళు జాలిగా అర్థిస్తున్నాయి.

'భగవాన్ రక్షించు' తనలో తనే గొణుక్కుంది రాధ.

అతను నవ్వుకున్నాడు.

నా హృదయం

చిరునవ్వుల వెన్నెలలో
చిగురాకుల వన్నెలలో
చెలి సోగ కన్నులలో
కనిపించే అందం
కలిగించున్ ఆనందం
తీయని స్నేహంలో
తీరేదాహంలో
మమతల మాలికలో
అనురాగ వీచికలో
పరిమళించు కుసుమం హృదయం
అది పరవశించు ప్రతినిముసం

— వి.వి ఎస్.బి కుటుంబరావు.

"రాధా, రావే భోజనానికి" తలుపు తడుతూ పిల్చింది కుసుమ.

ఉలిక్కిపడ్డాడు బాబ్జి.

"అబ్బా, మొద్దు నిద్రపోయినట్లుంది. తరువాత తింటుంది లే పద" మాణిక్యాంబ కంఠం వినపడింది బయట నుంచే.

రాధ వేయి దేవుళ్ళను ప్రార్థిస్తోంది. ఎలాగైనా కుసుమ తలుపు తట్టి పిలుస్తే బాబ్జి, పీడ వదులుతుంది. తన నుంచి సమాధానం లేకుంటే తలుపులు బద్దలు కొట్టి వస్తే బాగుండును.

"రాధా...రాధా..." తలుపు శబ్దం.

"రావే...ఆ పిల్ల నిద్రపోతున్నట్లుగా వుంది."

ఒక్క నిమిషం తలుపు శబ్దం ఆగి పోయింది.

రాధ గుండెలు దడదడలాడేయి. బాబ్జి తేలికగా వూపిరి వదిలి నవ్వేడు.

తలుపు...శబ్దం...

"రాధా. రావే నీకోసం అంతా కూర్చున్నాం. వదినపక్క మనిద్దరమూ కూర్చోవాలి" అంది కుసుమ.

తలుపు గట్టిగా శబ్దం.

బాబ్జి ఉలిక్కిపడి మంచం మీంచి లేచి గదికి ఆనుకొని వున్న బాత్‌రూమ్ కేసి పారిపోయాడు. రాధ లేచి నోట్లో వున్న తువ్వాలు ఊడలాక్కొని, మొహం తుడుచుకొని నెమ్మదిగా తలుపు తెరిచింది.

"అంత నిద్ర ఏమిటే, పద" అంది కుసుమ

"పద" అంది రాధ గండం తప్పినందుకు వేయి దేవుళ్ళకు మొక్కుకుంటూ

"ఉండు. మొహం కడుక్కొని వస్తాను" అంటూ కుసుమ బాత్‌రూమ్ కేసి వెళ్ళబోయింది.

రాధ గుండె ఆగినంత పని అయింది— లోపల బాబ్జిని చూస్తే కుసుమ ఏమను కుంటుంది.

"వద్దులేవే. నీ మొహం బాగానే ఉంది. పద" అంది.

"సరే పద. అన్నాలు వడ్డించేరు" అంటూ గదిలోంచి వరండాలోకి అడుగు పెట్టింది కుసుమ.

రాధ తేలిగ్గా వూపిరి వదిలి— కుసుమతో పాటు బయటకెళ్ళబోతూ... బాత్ రూమ్ తలుపు తోసింది. చెమటలు కక్కుతూ నిలబడి వున్నాడు బాబ్జి. "యూ ... బ్రూట్" అంటూ బాబ్జి మొహంమీద ఉమ్మివేసి వెళ్లిపోయింది రాధ.

5

"హలో మిస్...మీ కారు చెడిపోయిందా? బస్సుకోసం చూస్తున్నారు" పలకరింపు ఎదురుగా ఆగిన కారులోంచి వినపడటంతో ఉలిక్కిపడింది గీత.

చుట్టూ చూసింది. తను తప్పించి బస్ స్టాపు దగ్గర మరెవరూ లేరు.

"మిమ్మల్నే మిస్" కారులో వ్యక్తి అన్నాడు.

పచ్చరంగు స్పోర్ట్స్ కారులో కూర్చున్నతను ఫూల్ సూటులో వున్నాడు

అతను నన్ను ఇలా తిరుగుతూ! అనుకొని

"మీరూ..." ఆగిపోయింది గీత.

"గుర్తు పట్టలేదా?"

"క్షమించండి"

"పోనీ బొద్దింక మీసాలు గుర్తు వున్నాయా?"

"బొద్దింక మీసాలా"... 'ఆ...అవును ఆ రోజు బస్సుల షెపు దగ్గర.. రోమియో. అతనే ఇతనా? మీసాలు లేవే' అనుకుంది గీత.

"గుర్తు రాలేదా? వాడేవీడు! మీసాలు లేవనా? బొద్దింకల్లా వున్నాయని కామెంటు చేశావుగా. సో రిమూవ్డ్ హౌ యు ఫీల్ నా" అన్నాడతను నవ్వి.

గీత నోట మాట రాలేదు - "ఆ రోజు రోమియో ఈవాళ కారలో రావటం ఏమిటి! బాగా డబ్బున్నవాడా?" ఆలోచిస్తోంది.

అతను కారు దిగివచ్చి "కారు చెడిపోయిందా" అడిగేడు.

"మీబోటి వాళ్ళంతా కార్లు ఎక్కుతున్నారని నడిచి వెళ్తున్నాను" అంది విసురుగా గీత.

అతను నవ్వి "నేను కారు ఎక్కకూడదా?" అడిగేడు.

"లాటరీ ఏమైనా తగిలితే ఎక్కచ్చు."

"ఈ జన్మకు లాటరీ కొట్టాల్సిన పని లేదు. పైగా ఆ రోజు కారులోనే వచ్చేను. మిమ్మల్ని చూసి, మీ బ్యూటీ చూసి కారుదిగి నిలబడ్డాను."

గీత మాట్లాడలేదు — బాగా డబ్బున్న వాళ్ల అబ్బాయి అయి వుంటాడు అనుకొంది.

"మీరేం అనుకోకపోతే యూజ్ మై కార్."

"అంటే"

"ఐ విల్ గివ్ యు లిఫ్ట్"

గీత మాట్లాడలేదు.

"మీలాంటి అందగత్తె కారు ఎక్కినందుకు కారు, దానితో నేనూ ఆనందపడతాను."

"మిస్టర్! దయచేసి మీ దారిని మీరు వెళ్ళండి" కటువుగానే అంది గీత.

"చూడండి మిస్, అందమైన ఆడదానికి కోపం అందమే కాని అదుపూ అవసరం. నేనేం తప్పు మాట్లాడలేదు. ఆ ఫర్ద్ యిలిఫ్ట్. అదే మరె కంట్రోలేనైనా అయితే..."

"దిస్ ఈజ్ ఇండియా... మీరు వెళ్ళండి."

"ఆల్ రైట్. మీ కంటికి నేనో జులాయిలా కనబడుతున్నాను కాబోలు ఓకే. వెళ్ళిపోతాను ఒన్ థింగ్! సేమ్ కామెంట్ యు ఆర్ ఫెంటాస్టిక్. అందాన్ని మెచ్చుకోవడం తప్పుకాదు" అన్నాడతను కారు కేసి వెళుతూ. అతని ధైర్యానికి విస్తుపోతూ నిలబడింది గీత ఇంతలో బస్సు వచ్చింది. ఆమె బస్సు కేసి పరుగెత్తింది. బస్సులో కూర్చుని, నేను బాగోలేనంటే మీసాలు తీసేసుకొన్నాడా? అదేం పిచ్చి అనుకుంది...

"యు ఆర్ ఫెంటాసిక్..."

నవ్వుకొంది

నేను ఓ పెద్ద అధికారి కూతుర్ని అనుకుంటున్నాడేమో...

గీత ఇంటిగుమ్మం ఎక్కబోతూ హారన్ వినపడటంతో వెనక్కి తిరిగింది.

కారలోంచి హారన్ కొడుతూ వెళ్ళిపోతూనే చేయి ఊపేడతను.

బస్సును వెంబడించి వచ్చేడా? ఆదేం క్రేజ్ ఎప్పుడు ఇప్పుడు నా ఇల్లు ఏమిటో నా స్థితి ఏమిటో అతనికి తెలుసు. ఇటు పైన పలకరించడులే అనుకుంది.

రాత్రి మంచం మీద పడుక్కొని నిద్రలోకి జారబోతుంటే "యు ఆర్ ఫెంటాసిక్" అంటూ మధురంగా ఆమె చెవులకు వినిపించింది.

ఉలిక్కిపడ కళ్ళు తెరిచి నవ్వుకొంది.

యు ఆర్ ఛార్మింగ్ అనుకొందామె.

* * *

"రాధా నువ్వు శకునం వచ్చేవు వెళ్ళిన పని దిగ్విజయంగా జరిగింది" అన్నాడు రామయ్య వస్తూనే.

"ఏం పని నాన్నా."

"ఇంకేమిటి నీ పెళ్ళి విషయం. వెంకట్రామయ్య మాష్టారు చెప్పేరు. కుర్రాడు వాళ్ళకి స్నేహితుడట. బ్యాంకులో క్యాషియర్. కట్నం అక్కర్లేదుట. లాంఛనాలు ముందే వద్దుట. అతనికొక ముసలి తల్లి వుందట్ట ఆవిడ పెళ్ళి చేసికోమని పోరుట. వాళ్లది ఒంగోలు. వెంకట్రామయ్యగారు ఒంగోలులో వారి యింటి పక్కనే ఉండే వారుట."

రాధ మాట్లాడలేదు.

"మధ్యాహ్నం వచ్చి చూసుకొంటారట. చూసుకోవడానికి ఎవరూ ... అతనొక్కడే. తల్లి పెళ్ళికే వస్తుందట. కాకుంటే అతనొక కోరిక కోరేడు."

"ఏమిటి నాన్నా"

"పిల్ల నచ్చితే పెళ్లి వారం లోపున చేయాలిట"

"ఎందుకో అంత తొందర."


"ఈ వారం దాటితే రెండు నెలలవరకు ముహూర్తాలు లేవు. అంతవరకు ఆ ముసలి తల్లి ఆగదు. ఆమె ఉండగానే పెళ్ళిచేసికొని ఆమె కోరిక తీర్చాలని అతని ఉద్దేశం."

రాధ మాట్లాడలేదు.

"సరే. అన్నింటికి ఆ శ్రీనివాసుడే వున్నాడు కానియ్. మధ్యాహ్నం పెళ్ళి చూపులు. ఇల్లు కొంచెం సర్ది ఎక్కడనుంచేనా రెండు కుర్చీలు తెప్పించు" అన్నాడాయన.

రాధ తల వూపింది

(ఇంకా వుంది)



ఏ గోడ చూసినా...

కరీంనగర్ జిల్లా అంతా గాలించినా తెల్లని శుభ్రమైన గోడ ఒక్కటికూడా లేదట. ఏ గోడ చూసినా ఎన్నికల ప్రచారాలు, అవి తొలగించలేనివేనట. ఇప్పుడు మళ్ళీ కొత్తగా రాయాలంటే ఆ గోడలకు సున్నం వేసి, అపైన రాయాలట. ఈ ఖర్చు భరించలేక పోస్టర్లు ప్రింటు చేయించుకుని, తలుపుల మీదా, లాంతరు స్తంభాల మీదా అంటిస్తున్నారట.

ఏది నిజం ?

శ్రీమతి అబిదా బేగం గౌహతి నుంచి బార్‌పేట వెళుతూండగా ఆమెను అటకాయించడానికి ప్రయత్నించిన వారిపై పోలీసులు జరిపిన దాడిలో ఒక విద్యార్థి మరణించాడట. ఈ వార్తను అబిదా బేగం ఖండిస్తూ తాను గౌహతి వచ్చాక అసలు ఇల్లే కదల్లేదన్నారట. విడ్డూరం.

భానుమతి ప్రత్యేకత !

నటి భానుమతి తాను ఇన్నేళ్ళుగా సినిమాలలో అనేక వేషాలు వేశానని, చాలా మంది నటులకు భార్య వేషం వేశానని, అయినా ఏ నటుడూ కూడా తనను డైలాగులలో ఏమే అన్న పదం ఉపయోగించి పిలవలేదని, ఆ సందర్భం ఉన్న డైలాగులను కూడా సెట్స్ మీద మార్చి (ఏమే పోవే) అనే పదాలకు బదులు పాత్రలోని తన పేరు పెట్టి పిలిచేలా మార్పులు జరిగాయని, అయితే నటుడు శివాజీగణేశన్ ఒకే ఒక్క సినిమా రంగూన్ రాధలో ఒకే ఒక్కసారి 'పోవే' ['పోడీ'] అని అన్నారని అన్నారట.

అళ్ళగడ్డలో అల్లర్లు !

ఇందిరా కాంగ్రెసుకు, ఇండిపెండెంట్ అభ్యర్థి తరపు వారికి అళ్ళగడ్డలో జరిగిన సంఘర్షణలో సుమారు డజను నాటుబాంబులను ఇరుపక్షాలవారూ వాడిన ఫలితంగా ఒక వ్యక్తి మరణించాడట!

ఆస్తి కోసం అమ్మని, అత్తని చంపిన ఘనుడు!

తిరుచెంగోడుకు చెందిన విడుగపాలయంలో 30 ఏళ్ళ మణి అనే అతను ఆస్తిలో తన వాటా విడదీయమని రోజూ పోట్లాడేవాడట. ఒకరోజు పోట్లాట స్థితి ఎదిగి కోపంతో అతను రోకలిబండతో తనతల్లి ఆత్తాయమ్మాళ్ నెత్తి మీద కొట్టాడట. దాంతో తల పగిలి ఆమె అక్కడికక్కడే చనిపోయిందట. ఈ ఘర్షణలో అతను ఓ పెద్ద రాయితో తన అత్త నల్లనమ్మాళ్‌ను, రామాయమ్మనుకూడా కొట్టాడట. నల్లనమ్మాళ్ ఒళ్ళంతా గాయాలవై ఆసుపత్రిలో చనిపోయిందట. ఈ కేసువిచారించిన న్యాయమూర్తి తల్లిని చంపినందుకు ఏడేళ్ళు, అత్తను చంపినందుకు అయిదేళ్ళు, కఠినకారాగార శిక్ష విధించి, రెండూ ఏకకాలంలో జరపాలని తీర్పు నిచ్చారట.

కరెంటు లేని గ్రామాలు !

స్వతంత్ర భారత దేశంలో 5,75,936 గ్రామాలు వున్నాయట. వీటిలో యిప్పటికీ 3,72,434 గ్రామాలకు విద్యుచ్ఛక్తి లేనేలేదట. అసలా విద్యుచ్ఛక్తి వున్న గ్రామాలెన్ని? మొత్తము గ్రామాలా పైవన్ లేనివి యిలా లెక్కలు వున్నవి.

బల్లి మానవ !

బొంబాయిలో రేఖారాయ్ అనే అతడు బల్లిలాగ పైపు వెనుక కాళ్ళ వరకూ నోట్లో పెట్టేసుకుని చూపరులు ఒళ్ళు జలదరించేలా ప్రదర్శిస్తున్నాడట. ఏ బల్లినయినా సరె అతగాడు వెనుకనుంచి సగం వరకు నోట్లో పెట్టుకు చప్పరిస్తాడట. అంతే గాక, శాంత అనే ఒకజాతి బల్లినుంచి తీసిన నూనెతో శరీర సంబంధమైన నొప్పి పోగొట్టే మందు తయారు చేసి అమ్ముతున్నాడట. బల్లుల శరీరం నుంచి తీసిన నూనెలు ఏ రోగాన్నయినా నయం చేయగలవని అతడు వుద్ఘాటించి, పునరుద్ఘాటిస్తున్నాడట.

ఫాలాక్షుని డైరీ

పెళ్లయిన మూణ్నెల్లకే ఆత్మహత్య!

సేలం పొన్నమ్మపేటకు చెందిన పాండియన్ అనే అతని భార్య 20 ఏళ్ల రజియా అనే అమ్మాయి నూతిలో దూకి ఆత్మహత్య చేసుకున్నదట. ఈమెకు పెళ్లయి మూడు నెలలు అయిందటంతే! పాండియన్ రోజుకు మూడుపూటలా పెళ్లాన్ని చితకబాదే వాడట. ఈ క్రియకు అతని తల్లి కూడా శాయశక్తులా సహాయపడేదట. అంతే గాక కొడుకు లేనప్పుడామె కోడలును శక్తివంచన లేకుండ కొట్టుకు తినేదట. ఈ విషయం [illegible]లకు చెప్పుకుని ఏడ్చి, అదీ వీల్లేక, గుండెలో దాచుకోవాలంటే గుండె యిముడక ఆమె ఆత్మహత్య చేసుకున్నదట.

దశాబ్దంగా అధ్యాపకుల కొరత!

పత్తువల్లిలో బండి శోభనాచలం కళాశాలలో అది స్థాపించబడిన 1970 సంవత్సరం నుంచి అధ్యాపకులు కొరత ఉంటూనే ఉందట. ఈ విషయం ఆ కాలేజీ విద్యార్థులు ఖమ్మం జిల్లా లెక్చరుకు, డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు అనేకసార్లు విన్నవించారట. ప్రస్తుతం ఆరు వందల మంది విద్యార్థులకు కేవలం ఏడుగురు ఉపాధ్యాయులే ఉన్నారట. దీని అంతు తేల్చాలని కొందరు విద్యార్థులు మంత్రి గారిని కలవడానికి హైదరాబాద్ చేరారట. ఆనక!! ఏమయ్యిందో ఇంకా తెలీదు. ●

డాక్టరు సలహాలు

జి. ఎస్. కె. — తిరుపతి

మా పాపకి 9వ సంవత్సరములో జ్వరం వచ్చి నది. కీళ్ళు వాచినవి. గవర్నమెంటు హాస్పిటల్ లో ట్రీట్‌మెంట్ చేయించాము. రుమాటిక్ హార్ట్ డిసీజ అన్నారు. ఇప్పుడు 14 సంవత్సరములు. ఇప్పటికీ ఇంకా తగ్గలేదు. ఇలా ఎందుకువస్తుంది. పాటించవలసిన నియమాలు దీనికి చేయవలసిన వైద్యము తెలుపప్రార్థన.

కీళ్ళవాతం వచ్చినతర్వాత, దానికారణంగా హృద్రోగాలు సంభవించిన తర్వాత, తిరిగి మామూలు పరిస్థితికి మందులు ద్వారా రావటం అసంభవం. మందులు వాడటం వల్ల ఈరోగం ఇంకా విస్తరించకుండా మాత్రమే కాపాడవచ్చును. మన దేశములో కొన్ని చోట్ల శస్త్రచికిత్స ద్వారా హృదయకవాటములలో ఏర్పడిన మార్పులను సరిదిద్దటం జరుగుతున్నది. కీళ్ళనెప్పులు వచ్చిన వెనువెంటనే మంచివైద్య సహాయం అందచేస్తే చివరికి శస్త్రచికిత్సదాకా రావలసిన అవసరం వుండదు.

యం. వి. వి. ఎల్. — కదిరి

గర్భస్రావం జరిగేవారికి గర్భంవస్తే వాళ్ళీఅలా కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపవలసినది.

ఒకసారి గర్భస్రావం జరిగినంత మాత్రాన ప్రతిసారీ అలా అవుతుందనుకోవటం పొరపాటు. ప్రతిసారీ నిర్ణీత కాలంలో అబార్షన్ జరుగుతూ వుంటే అలా జరగటానికి తోడ్పడగల కారణాలను కనిపెట్టి వాటికి తగినచికిత్స చెయ్యాలి. సాధారణంగా ప్రొజెస్టిరాన్ డిపో అనే ఇంజక్షన్లనుమూడవ నెల నుండి కొన్ని రోజులు డాక్టర్లు వాడుతారు. అయినా అలా జరగటానికి కారణాలు తెలుసుకొని వాటికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

పి. ఆర్. ఆర్. — రాజమండ్రి

నాకు 1న్నర సం. క్రితం పక్షవాతము వచ్చినది. కుడి కన్ను, కుడి ప్రక్క మూతి వంకర అయినవి. నరం ఎఫక్టు అని డాక్టరు అన్నారు. ఇంజక్షనులు, మాత్రలు వాడాను. ఆయుర్వేదము మందులుగూడా వాడాను. కాని ఇంత వరకుపూర్తిగా నయమవలేదు.

పక్షవాతం వచ్చిన త్వర త్వరగా రోగం నయమయి తిరిగి మామూలుగా ఉండగలుగుతామనుకోవడం పొరపాటు. క్రమబద్ధంగా శాస్త్రోక్తంగా ప్రతి కండరానికి వ్యాయామం కలిగించాలి. రోగ లక్షణాలు కనపడిన వెంటనే చికిత్స చేయించుకొంటే మామూలు పరిస్థితి త్వరగా ఏర్పడే అవకాశం ఉన్నది.

ఎన్ని మందులు వాడినా, ఎంత వ్యాయామం చేసినా మూతి వంకర మొదలయిన లక్షణాలు కొద్దిగా నయినా కనబడటం సహజం. ఈ లక్షణాలు పూర్తిగా కనపడకుండా ఉండాలంటే ప్లాస్టిక్ సర్జరీ చేయించుకోవాలి.

వి. ఆర్. బి. — తాడేపల్లిగూడెం

మా స్నేహితురాలికి ఒకే కొడుకు. ఆవిడ భర్త ఆపరేషన్ చేయించుకున్నాక ఆ కొడుకు చనిపోయినాడు. ఇప్పుడు తిరిగి ఆపరేషన్ చేయించుకుంటే పిల్లలు పుట్టే అవకాశము ఉన్నదా? ఉంటే ఎక్కడ చేయించుకోవలెనో సలహా యివ్వ ప్రార్థన.

ఒకసారి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్న తర్వాత తిరిగి పిల్లలు కావాలనుకుంటే రీకెనలైజేషన్ ఆపరేషన్ చేయించుకొంటే పిల్లలు పుట్టే అవకాశం ఉన్నది.

ఈ ఆపరేషన్ పెద్ద పట్టణాలలోను జిల్లా కేంద్రాలలో ఉన్న కుటుంబ నియంత్రణ కేంద్రాలలో చేయడం జరుగుతున్నది.

కె. ఎస్. — సామర్లకోట

నాకు ముందర పళ్ళు రెండు ఎత్తుగా ఉన్నవి. చూడటానికి బాగానే ఉంటాయి గాని పెద్దవిగా ఉన్నవి. క్రింది పళ్ళు వరసగానే ఉన్నాయి.

మీరు దంత వైద్యుల సలహా పొందడం అవసరం. వారు పరిస్థితిని బట్టి క్లిప్పు వాడటమో లేక చిన్న శస్త్ర చికిత్స ద్వారా సరిచేయడమో చేస్తారు. విశాఖపట్నంలోగాని, హైదరాబాద్, మద్రాసు వంటి నగరాలలోని దంత వైద్య కళాశాలలోగాని చూపించండి.

ఎమ్. ఆర్. ఎమ్. — సిరిపూర్

పక్షవాతం అనే వ్యాధి ఏ కారణాన వస్తుంది ? ఈ వ్యాధి రావడంతో ఉద్భవించే లక్షణాలు ఏమిటి? ఈ వ్యాధి వస్తే దానికి నివారణోపాయము ఏమిటి ?

పక్షవాతం అనే రోగాన్ని వైద్య శాస్త్రంలో హెమిప్లీజియా అని అంటారు. మెదడు నుంచి క్రిందికి ప్రాకే నరాలన్నీ కేంద్రీకృతమయ్యే "ఇంటర్నల్ కేప్స్యూల్" అనే భాగానికి నెత్తురు సరఫరా సరిగా జరుగకపోయినా, మెదడు వాయడం జరిగినా, మెదడు పై పొర వాచినా ఈ రోగం ఏర్పడవచ్చును.

ఒక చెయ్యి, అదే వైపున ఉన్న కాలు స్వాధీనం తప్పటం జరుగుతుంది. అదనంగా ఒక్కోసారి మూతి వంకర పోవడం జరుగుతుంది.

ఈ రోగం వచ్చిన వెంటనే ఆస్పత్రులలో చేర్పించి చికిత్స చేయించాలి. రక్త సరఫరా వృద్ధి చేయటానికి మందులు వాడవలసి ఉంటుంది. తర్వాత కండరాలు స్వాధీనంలోకి రావటానికి ఎక్సర్ సైజు చేయడం అవసరం.


టి. జె. ఎమ్. — గుంటూరు

మా బాబుకు నాలుగు సంవత్సరములు. చెవుల క్రింద గ్లాండ్స్ ఉన్నవి. కుడి చెవి క్రింద సన్నగా ఉండి ఎడమ చెవి క్రింద లావుగా ఉన్నవి. ఎడమ చెవి నొప్పిగా ఉంటుంది.

దీనిని సెర్వైకల్ అడినైటిస్ అని అంటారు. వీటిని వైద్యులచే పరీక్షింపచేయటం అవసరం. చెవులలో చీము కారినా, తలలో కురుపులు పేలు ఉన్నా, క్షయ రోగపు క్రిములు ఈ గ్రంధులలో ప్రవేశించినా ఇలా వాయడం జరుగుతుంది. టి. బి. వల్ల ఏర్పడే వాపు వల్ల లింప్ గ్లాండ్స్ ఒకదానికొకటి అతుక్కొని ఉంటాయి.

రోగ నిర్ధారణ చేసిన తర్వాత మందులుగాని ఇంజక్షన్లుగాని వాడటం చాలా అవసరం. ఒక్కోసారి రోగ నిర్ధారణకు గ్లాండ్ బయాప్సీ అవసరమవుతుంది.

— డా॥ కె. వెంకటేశ్వరరావు



"వేవ్ కాదిది టైడల్ వేవ్" ప్రత్యర్థుల వ్యాఖ్య

(9వ పేజీ తరువాయి)

మించి కక్ష సాధింపు చర్యలూ, నిరంతరం అంతఃకలహాలు సమాజంపట్ల ఉదాసీన భావం!" అన్నారెందరో...

"పార్టీ ఫిరాయింపు దార్లనీ మెజార్టీ లేకపోయినా "అథార్టీ" చెలాయిస్తామన్న వాళ్లను తిరగ్గొట్టేం" అన్నాడొక వోటరు!

"యాదవ కుల మొసలం" లాగ చరణ్ సింగ్, తా చెడ్డ కోతి వనమంతా చెరిచిందన్నట్లు రాజ్‌నారాయణ్; కేవలం కోర్టు పక్షులుగా మారిపోయిన అధికారపార్టీ నైతికస్థాయి – యివన్నీ – యిందిరమ్మను మళ్లీ బ్రతికించాయి" అన్నాడో రిటైర్డు బడిపంతులు!

"దేశంలో నూతన శకానికి నాంది పలక వలసిన అమూల్య కాలాన్ని "పరనిందా" పరమైన సాహిత్య సృష్టిలో తగలేశా రన్నాడు" ఒక రచయిత.

యమర్జన్సీ కింగ్‌లు....

ఏరీ? అతిరథులంతా? చరణ్ సింగ్, రాజ్‌నారాయణ్, దేవరాజ్ అర్స్? జగజ్జీవన్ రాంలు? ఎన్. జి. ఆర్ గ్లామరేమైంది?– సంజయ్‌గాంధీ, బన్సీలాల్, శుక్లా ప్రభృతి యమర్జన్సీ "కింగ్" లను క్షమించేసింది ప్రజానీకం. "అర్స్" రాజీనామా చేయక తప్పిందికాదా.

"శిక్షపూర్తి ఐంది"

"ఇందిరమ్మను మేమే శిక్షించాం. అది చాలు" నన్నదొక గృహిణి.

మరొక వృద్ధురాలు– విజయవాడ బందరు రోడ్డుమీద, మనుమల సాయంతో వోటువేసి యింటికి పోతూ యిట్లా అంది "నా 'అమ్మ' (యిందిరాగాంధీ)కాడెద్దులు లాక్కున్నారు. ఆ తల్లి, ఆవూ దూడతో నిలబడ్డాది... అదీ పోడపెరుక్కున్నారు... (ఎవరో ఆమెకు తెలియదు) ఆయనేనం చల్లని తల్లి – చల్లని "చెయ్యే"నే రాజ్యా లేలుతాది..."

"అంటే నువ్వు హస్తం గుర్తుకే వేశా వన్నమాట అవ్వా!? నీ వోటు. నీ అభ్యర్థి పేరు చెప్పగలవా?"



"అమ్మ దయ వుంది...."

"ఇంకెవరు బాబా! – యిందిరమ్మే. హస్తం గుర్తు... లోపలికెళ్లాను. మొదట హస్తం గుర్తు కాపడలేదు... గాబ్రా ఐపోనా... మళ్లీ చూసినా... ఐదేళ్లు, ఆపడినై ముద్దర గుద్దేసినా"– ఆమెకు యిందిరమ్మ తన నియోజకవర్గంలో పోటీ చేస్తున్నదని ఎవరో చెప్పారు. అదే నమ్మకం!

వోటు వేసి వస్తూంటే పదేళ్లలోపు బాలలు "ఏం గుర్తమ్మా మీది?" "హస్తం గుర్తమ్మా నాది." అంటూ ఆడుతున్నారు. "ఎవరికమ్మా మీ వోటు, యిందిరమ్మకే మీ వోటు" వాళ్లే [illegible]మ్మకి ప్రచార సాధనాలు. వాళ్ల తల్లులే, యిందిరమ్మని "దిక్కులు పిక్కటిల్లే లాగ" పిలిచింది!

"జనతా పార్టీ"ని "కిచిడీ" పార్టీ లు అందామె... వోడిపోయాక కూడా అది కములాపండు పార్టీ. తొక్కతీస్తే తొనలు ఊడిపోతాయుంది– మొరార్జీలా, బాబూజీ లాంటి అనుభవజ్ఞులు, చరణ్, చవాన్ లాంటి మహారథులు కూడా ఆ [illegible]టను "వమ్మ" చేసె కృషి చెయ్యలేక పోయారు. పార్టీలు సిద్ధాంతాలు ప్రక్కకి తోసేశారు–

పులినాకి విడిచింది!....



వ్యక్తుల మధ్య "పంపకాల" తగాదా స్థాయికి దేశపాలనా వ్యవస్థని దిగజార్చే శారు!– మంత్రులకి; యిందిరాగాంధీని తిట్టడం– గవర్నమెంటుకి కోర్టులో యిందిరమ్మమీద కేసులు పెట్టడం యివే దినచర్యలైనాయి! రాజకీయ సంక్షోభాన్ని రాజ్యాంగ ప్రతిష్ఠంభన్ని తెచ్చుకొచ్చారు!" అన్నారే అంతటా కనబడ్డ అసంతృప్తి!

'77 నాటి జనతా పవనం రుతుపవనం లాగ, యిట్లాంటి అలా తిరిగి "కాంగ్రె" ఝంఝామారుతమైందెవిటి? యిదే పొలిటికల్ పండిట్స్ నారిక్కడ్డు కుని వేసుకుంటున్న ప్రశ్న. [9-1-80]

7 వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు

మొత్తం ప్రకటించిన ఫలితాలు: 516

కాంగ్రెస్ (ఐ)	–	348
కాంగ్రెస్ (యు)	–	13
జనతా	–	32
లోక్‌దళ్	–	41
సి పి ఐ	–	9
సి. పి. ఎమ్	–	33
డి. ఎం. కె	–	16
అన్నా డి. ఎం. కె	–	2
ఇండిపెండెంట్లు	–	5
ఇతరులు	–	17

(గత సంచిక తరువాయి)


యుద్ధమున సుశర్మ ఓడిపోయి పట్టుబడ్డాడు
స్వామీ! కంకు భట్టారకా! నాకోసము మీరు కూడ ఆయుధములు పట్టి వీరులతో వచ్చి నన్ను రక్షించినారు. కృతజ్ఞుడను.
మహాత్మా! మీరు చేసిన మేలుకు నేనేమి చేసియు ఋణము తీర్చుకొనలేను... అయినా మనకు జయము లభించిన ఈ శుభ సమయమున మీకు కావలసినది కోరుకొనుడు. సంతోషముగ సమర్పించుకొనియెద.
మహారాజా! మీ సుఖసంతోషములే మేమెల్లప్పుడు కోరేది వేరేదియు మాకేయనక్కర లేదు.. అయినా... తమ సంతోషము కోసము ఒక చిన్నకోరిక ...సుశర్మ మనకు ఓడినాడు ఆపరాభవము అతనికి చాలు వానిని మందలించి ససైన్యముగ విడుదల చేయుడని ప్రార్థన.......
సుశర్మా! మా రాజ్యముపై దండెత్తుట నీకిది రెండవ సారి. ఇకనైన మనస్సు మార్చుకొని బుద్ధిగ సంచరించు. సైన్యాలతో వెంటనే మా వీటినుండి పొమ్ము.
సుశర్మ సైన్యములు అవమానముతో తిరుగుముఖము పట్టినవి. విరాటుని సైన్యములు ఆ రాత్రికి అక్కడనే విశ్రమింప నిశ్చయించినవి
జనమేజయ రాజా! ఇటు ఈ రంగమున రణమిట్లు ముగిసెనది... అటు ఉత్తరపు వైపుగ దుర్యోధనుడు, భీష్మ ద్రోణ, కర్ణ, కృపాచార్య, అశ్వత్థామాది కౌరవ వీరులతో వచ్చి విరాటుని గోవులను బంధించెను
దుర్యోధన మహారాజా! సుశర్మ చేతిలో విరాటుని సైన్యములు ఈ సరికి చిత్తుగా ఓడి ఉంటాయి. మనల నెదుర్కొనేందుకు పాండవులు బయల్పడక తప్పదు.
కర్ణా! వారు బయల్పడినారో అజ్ఞాతవాసము భంగమైనట్లే.. హా! వారికే మరల పండ్రెండేండ్ల అరణ్యవాసము ఆపై అజ్ఞాతవాసము తప్పదు.
విరాటుని ఉత్తరదిశ గోగణముల అధికారి అశ్వారూఢుడై కౌరవుల దాడివార్తతో ఉపప్లావ్యమునకు వెడలినాడు..
ఇంకా ఉంది

చాలామంది స్నేహాలు చిరుప్రాయంలో బలంగా తయారయి, లతలా అల్లుకుపోయి, ఆ తరవాత పరిస్థితుల ఒత్తిడికి విరిగి నీళ్ళపైన పడ్డ రూపాల్లా చెదిరిపోతుంటాయి. ఆనాటి స్నేహం ఒకనాటి కలలోని సంఘటనలా మారి, గత స్మృతిగా మిగిలిపోతుందేగాని, స్నేహపు నందనవనం మరల పల్లవించదు. చిట్టచివరకు స్నేహితులందరూ చెరొక దీవికీ ఎగిరిపోయే పక్షుల్లా తయారయి ఒకరి ముఖాన్నొకరు చూసుకొనే భాగ్యానికి నోచుకోరు. మా స్నేహం అలాంటిది కాదు. రామారావు, తిరుపతి, శాస్త్రి, నేనూ ఒకే స్కూలులో ఒకే తరగతిలో చదువుకొని, అటుపిమ్మట కాలేజీలో చేరాం. ఆ సమయాన రామారావుకీ, తిరుపతికీ ఒకే కాలేజీలో సీట్లు దొరక్క పదిమైళ్ళ దూరాన ఉన్న మరో కాలేజీ వెతుక్కుంటూ వెళ్ళారు. అయినా మా నలుగురి మధ్యా ఉన్న స్నేహం స్కూలు రోజుల్లో ఉండేటట్లే ఉండేది. మా మధ్య రాకపోకలు మునుపులాగే ఉండేవి. కాలేజీ చదువులతో మా స్నేహం ఆగనూ లేదు. తగ్గనూలేదు. ఉద్యోగాల రీత్యా మా మధ్య రాకపోకలు అప్పటిలా అధికంగా ఉండకపోయినా, ఉత్తరాల ప్రయాణం మాత్రం ఆగలేదు. అవకాశం చిక్కినప్పుడల్లా ఒకరినొకరు చూసుకోవడం మానలేదు. ఒకరి కష్టాల గురించి ఒకరొకరు తెలుసుకోవడం మానలేదు.

ఒక రోజు తిరుపతి దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. "నా మొదటి కూతురికి తగిన వరుణ్ణి వెతికే ప్రయత్నంలో ఉన్నాను. నలుగురైదుగురు అబ్బాయిలను చూశాను. వాళ్ళ ఫొటోలతోబాటు వంశ వృత్తాంతం కూడా సేకరించి ఉన్నాను. మా గృహమున కేతెంచి ఉపయుక్తమైన సలహాలు ఇవ్వవలసింది" అని వ్రాశాడు. అప్పుడు ఒక కార్డుముక్క వ్రాసి పడేశాను. "ఇటువంటి సందర్భాలలో రాముతో సంప్రదించడం మరచిపోవలదు. అలాగని నేను రాననికాదు. నిదానపరుడైన రాము ఇటువంటి విషయాలలో ఉపయోగకరంగా ఉంటాడన్నది మరవకూడదు." అని గట్టిగా చెప్పాను. రామారావంటే నాకుమాత్రమే కాదు. మా మిత్రులందరికీ అతడిపైన అభిమానం అధికం. ముఖ్యంగా అతడి మాటపైన మాకందరకూ గురి ఉంది. దీనికి బలమైన కారణం లేకపోలేదు. ఇంకా చెప్పాలంటే — మా గురి వెనుక ఓ చరిత్రే దాగి ఉంది. పందొమ్మిదొందల యాభైఆరు యాభైఏడు ప్రాంతాన నలుగురు మిత్రులమూ కాలేజీ విడిచిపెట్టి ఉద్యోగాన్వేషణ ప్రారంభించాం. ఆ సమయాన ప్రావిడంటు ఆఫీసు కొత్తగా తెరిచారు. ఆ ఆఫీసులో నలుగురమూ చేరి, ఎల్. డి. సీలుగా పదవీస్వీకారం చేశాం. స్కూలు రోజుల్లో చేరి చదివినట్లే అందరమూ సరదాగా ఓ ఏడాదిపాటు పి. ఎఫ్. ఆఫీసులో పనిచేసాం.



మా చూపుకి, ఊహకి ఆఫీసు ఒక కాలేజీగానే కనిపించేది. కాఫీలకు వెళ్ళడం, సాయంత్రంపూట డ్రామాలకు, సినిమాలకు కలిసివెళ్ళడం — అంతా సరదాగా గడచిపోయేది. అప్పుడు ఓ ముఖ్యమైన సంఘటన జరిగింది. మౌంటురోడ్డులో కొత్తగా వెలసిన ఓ ప్రైవేటు కంపెనీ, కనీసం ఓ ఏడాది పాటు అనుభవం ఉన్న క్లర్కులు కావాలని పత్రికల్లో ప్రకటన చేసింది. అందులో పేర్కొన్న 'పే' స్కేల్సు చూసి ఉక్కిరిబిక్కిరి అయాం. రెట్టింపు బేసిక్ పే! ప్రతి ఏడాదీ బోనస్! సగటు మనిషికి ఇంతకంటే ఏంకావాలి. వెంటనే నాలుగు అప్లికేషన్ ఫారమ్‌లు తీసుకువచ్చి, ముగ్గురమూ పిలప్‌చేసి, చిట్టచివరన రామారావుకి ఒకటి అందిచ్చాం. అతడు 'అప్లికేషన్' వేపూ, మావేపూ ఎగాదిగా చూసి "తరవాత చెప్తాను" అని జేబులో పెట్టుకున్నాడు. మాకు నిజంగానే చిర్రెత్తుకొచ్చింది

"తరవాత చూడటం ఏమిట్రా? యమగండం, రాహుకాలం చూసి పిలప్ చేస్తావేమిటి? అదైనా చెప్పు" ముక్తకంఠంతో అరిచాం. రామారావు కాసేపు మౌనం వహించి, "నేను ఆ కంపెనీలో చేరను" అని తేల్చాడు.

"అదెందుకో చెప్పు?" శాస్త్రి అడిగాడు.

"నా మనసుకి ఇదే బాగున్నట్లుంది. పని చేస్తున్నప్పుడు తృప్తి కలుగుతూంది."

"మనం పనిచేసేది తృప్తికోసం మాత్రమే కాదురా భాయ్! ఇంతకూ పే స్కేల్సు చూశావా?" వాడిలో ఆశల అలల్ని రేపడానికి ప్రయత్నించాను.

"బోనస్ అంటే ఏమిటో తెలుసా? బోనస్ అంటే అడ్వాన్సు పుచ్చుకోవడం కాదు." తిరుపతి సహనాన్ని కోల్పోతూ అన్నాడు. రామారావు కదలలేదు. మా దారిన పడలేదు.

"మనిషికి మనోనిగ్రహం అవసరం. ఇది ఉన్నవాడు సముద్రమంతటి వాడవుతాడు."

"ఎలా?" ఒక్కసారిగా అరిచాం.

"పలు తావులనుండి నదీజలాలు ఎడతెరపి లేకుండా సముద్రంలో పడుతుంటాయి. సముద్రం ఒక్కనాడయినా పొంగిపొరలిందా? తన తీరాన్ని

సముద్రం

*

పాండ్రంకి సుబ్రమణి



నాటివచ్చిందా ?'' మావేపు ప్రశ్నను విసిరి, ఓసారి ఆగి, చిన్నగా నవ్వాడు.

''ఇంతకూ నువ్వేమంటావు ?'' ఈసారి నేనె ముందుకు వచ్చి ఖచ్చితంగా తేల్చాలన్న కంఠస్వరంతో అడిగాను. రామారావు మాతోబాటు కలసిరావడం లేదన్న బాధ గుండెనిండుగా పేరుకుంది. రామారావు తన ధోరణి మార్చు కోడు.

''సముద్రాన్ని మనసంటాను. నదీజలాలను ఆశలంటాను. అజాగ్రత్తగా ఉంటే కొట్టుకు పోతాం అంటాను.''

మేం ఇక మాట్లాడకుండా అప్లికేషన్లు సమర్పించి వచ్చాం. కొన్నాళ్ళకు అపాయ్‌మెంటు ఆర్డర్లు చేతికందిన తరవాత ప్రభుత్వోద్యోగాలకు రాజీనామాచేసి కంపెనీలో చేరిపోయాం. రామారావు ఒక్కడూ అలా తక్కువ జీతంతో పి ఎఫ్ ఆఫీసులో వుండిపోవడం మమ్మల్ని అమితంగా బాధపెట్టింది. రెండేళ్ళు వరసగా బోనస్‌లు అందుకున్నాం. మూడేళ్ళు హయ్యర్ పే స్కేల్సు అందుకున్నాం. ఆ తరవాత అంతా మూన్నాళ్ళ ముచ్చటయినట్టు అన్నట్లు -- మమ్మల్ని అగాధంలోకి తోసేస్తూ, ఆకాంక్షలను నిరాశల నిప్పుల్లో పడేస్తూ కంపెనీ మూతబడింది. మూతబడటానికి కారణాలు వేయి వుండవచ్చు. కాని ఫలితం ? శూన్యం. అప్పటికి మాకు పెళ్ళిళ్ళు అయి బిడ్డాపాపలు కూడా తయారయారు. నామటుకు నాకు మరో ఏడాదిగాని దాటితే గవర్నమెంటు సర్వీసుకి పనికిరాకుండా పోయే ప్రమాదం ఎదురయింది. ఈసారి మరింత సీరియస్‌గా, మరింత సిన్సియారిటీతో ఉద్యోగ ప్రయత్నాలకు దిగాం. అప్పుడప్పుడే యు డి. సి. గా ప్రమోషన్ పొందిన రామారావు మాతోబాటు ఎండల్లోపడి, మాకు తోడుగా తిరిగాడు. ఎవరకు నానాతిప్పలూ పడి స్టేట్ గవర్నమెంటు సర్వీసులో చెరొక పక్షిగా వివిధ డిపార్టుమెంటులలో చేరాం.

రామారావు మాత్రం ప్రకృతి పరిష్వంగంలో ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఎదిగే మొగ్గలా -- అంచెలవారీగా ప్రమోషన్లు అందుకుంటూ గజిటడ్ ఆఫీసరు అయేంత ఎత్తుగ ఎదిగిపోయాడు.

* * *

అనుకున్నప్రకారం మిత్రులందరమూ ఓ ఆదివారంపూట తిరుపతి ఇంట్లో గుమిగూడాం. మాకోసం చేగోడీలు, అరిసెలుచేసి పెట్టాడు తిరుపతి. చేసిపెట్టడం అంటే భార్యచేత తయారుచేసిపెట్టడం కాదు. పాకశాస్త్రంలో ఆరితేరిన చేయి కాబట్టి తిరుపతే స్వయంగా చేసి మా ముందుంచాడు. ఆ రోజుల్లోనే వాడి పాకశాస్త్రాన్ని గుర్తించి, ''నీకు కాబోయే పెళ్ళాం అదృష్టవంతురాలురా!'' అని ఎగతాళి పట్టించేవాళ్ళం. కాని ఇప్పుడు వాడికి నిజంగానే పెళ్ళాం వుంది కాబట్టి, ఆనాటి మాట జ్ఞప్తికి వచ్చినా ఏమీ ఎరగనట్లు విట్సు కొడుతూ, పకపకల మధ్య రోజు ఇట్టే గడిపేసాం. ఆ తరవాత అరిసెలు ఆరగించి, చేగోడీల గిన్నె ఖాళీచేసి రౌండుగా కుర్చీలు వేసుక్కూర్చున్నాం. అప్పుడు తిరుపతి మా ముందు మూడు ఫొటో లుంచాడు. వాటి వెనుకనే స్టేట్‌మెంట్ ఆఫ్ ఫాక్ట్సు కూడా జతపరిచాడు. ఒకతను ఎం. ఏ. చదివి ఎల్. ఐ. సీ లో పని చేస్తున్నాడు మరో కుర్రాడు బి. ఏ. చదివి కెనరా బ్యాంకులో అసిస్టెంటుగా వుంటున్నాడు. మూడవ అబ్బాయి సేల్సు రిప్రజంటేటివ్‌గా వుంటున్నాడు. మాకందరకూ పని తేలికనిపించింది. పెద్దగా తర్జనలు భర్జనలు లేకుండానే బ్యాంకులో పని చేస్తున్న కుర్రాణ్ణి సెలక్టు చేశాం. కాబోయే అల్లుడి ముఖాన్ని విప్పారిన ముఖంతో మరోమారు చూచి, గది గుమ్మం వద్ద నిలుచున్న భార్యకు అందిచ్చి, అందరకూ కాఫీలు అందిచ్చాడు. కాఫీ రుచిని చివరికంటూ ఆస్వాదిస్తూ కూర్చున్న సమయాన, నిశ్శబ్దంగా వున్న నూతిలోకి రాతిబెడ్డను విసిరినట్లు, తిరుపతి ఇలా అన్నాడు. ''మరో అబ్బాయి ఫొటో కూడా వుందిరా! కాని అబ్బాయి పైకివచ్చేలాలేడు. అన్నీ ప్రాతకాలపు అలవాట్లు.''

''ఆ ఫొటో కూడా చూపించరా! కుర్రాణ్ణి గురించి తెలుసుకోవడంలో నష్టమేముంది ?'' అని రామారావు అడిగాడు.

''ఇది చాల అన్యాయంరా తిరుపతీ! మిత్రుల ముందు అంతా పెడ్తానని కబురుపంపి, నువ్వే ముందుగా నిర్ణయంచేసి ఆ కుర్రాడి ఫొటోను దూరంగా వుంచడం అక్రమంరా!'' విపరీతమైన అలుకను ప్రదర్శించాడు శాస్త్రి.

''ఇదిగో! అతగాడి గురించి వివరంగా చెప్పి వినిపిస్తే, నేనెందుకు చూపించలేదో మీకే అర్థమవుతుంది'' అని నాలగవ ఫొటోను మా ముందుంచాడు తిరుపతి. నేను ఆసక్తిగా ఆ ఫొటోవేపు పరీక్షగా చూశాను. ముఖం కళగానే వుంది. చూపులు కాస్తంత తీక్షణంగా వున్నాయి. ముక్కు మరీ సూటిగా వుండటంవల్ల మనిషి కోపిష్టిలా కనిపిస్తున్నాడు.

''ఇతడెక్కడ పని చేస్తున్నాడు ?'' రామారావు అడిగాడు.

''అంతా చెపుతాను వినండి. రిజిష్టరర్ ఆఫీసులో పని చేస్తున్నాడు.'' తిరుపతి చెప్పడం ముగించకముందే శాస్త్రి అడ్డం వచ్చి, ''ఇంకేం?

రెండుచేతులా సంపాదిస్తున్నాడు కుర్రాడు." అన్నాడు.

"నువ్వూనూ, నీ బోడి ఉత్సాహమున్నూ! పూర్తిగా వినరా!" తిరుపతి తిట్టాడు.

"సారీ, చెప్పడం ఆరంభించు" అని శాస్త్రి క్షమాపణ కోరుకొని మిగిలిన చేగోడీలను నోట్లో పోసుకున్నాడు.

"కుర్రాడు ప్రాతకాలపు మనిషి. తండ్రిగారి అడుగుజాడల్లో నడుస్తానని ప్రతిజ్ఞ పూనాడట. జీతం రాళ్ళను తప్ప మరేదీ ముట్టుకోడట. తండ్రి రిటైర్ అయిన తరవాత విడిచిపెట్టిన డొక్కు సైకిల్‌ని వారసత్వంగా అందిపుచ్చుకొని, దానిని రిపేర్లు చేస్తూ పై మెరుగులు చేసుకుంటూ ఉపయోగిస్తాడట. ఆ సైకిల్‌షాపు వాడు మనసులో కష్టపెట్టుకొని, 'ఇంత డబ్బుపోసి రిపేరు చేస్తున్నారే – ఆ డబ్బుపెట్టి కొత్త సైకిల్ కొనవచ్చుగా' అని సలహా ఇచ్చాడట. అప్పుడీ బుద్ధావతారం ఏమన్నాడో తెలుసా? 'ఇది నీ కళ్ళకు సాధారణంగా కనిపించవచ్చు గురూ! ఇది మా తండ్రిగారి ముప్ఫై యేళ్ళ నిష్కళంకమైన ప్రభుత్వ సేవకు సాక్షీభూతం' అని గర్వంగా చెప్పుకున్నాడట. ఈ భోగట్టా అంతా ఆ సైకిల్‌షాపు వాడి దగ్గరే సేకరించాను."

"బ్రతకనేర్వనివాడు పాపం!" శాస్త్రి వ్యాఖ్యానం చేశాడు.

"ఇటువంటి వెర్రిబాగులవాణ్ణి చేసుకుంటే

సముద్రం

ఏ ఆడకూతురు బాగుంటుందని?" తిరుపతి ఫొటోను ముక్కలుచేస్తూ అన్నాడు.

"పుచ్చుకోవడం అనేది అందరూ చేసే పనేగా! దీనిని ఇంగ్లీషులో క్విక్ మనీ అంటారు. పలానిది పుచ్చుకోకుండా ఆఫీసరు పత్రాలపైని సంతకం వేయడు. ఏమీ చేయని ప్యూను కూడా ఏవీ పుచ్చుకోకుండా పత్రాలపైని సీలు వేయడు. ఇంతమంది మధ్య నీతి నియమాలకోసం కొట్టుమిట్టాడుతూ తిరుగుతూన్న అతడు ఈ కాలానికి చెందినవాడు కాదు. సమాజ చక్రంలో ఇటువంటివాళ్ళు నిర్దాక్షిణ్యంగా నలిగిపోక తప్పదు." నేను ఆ అబ్బాయి చేతగానితనానికి నొచ్చుకుంటూ అన్నాను.

"ఇంతకూ అతడెందుకు పుచ్చుకునే పద్ధతిని తిరస్కరిస్తున్నాడో తెలుసా?" శాస్త్రి అడిగాడు.

"హాఁ! అంతా ఆ కుర్రాడి మిత్రుడైన సైకిల్ దుకాణం వాడే చెప్పాడు. ఎవరైనా వచ్చిచెప్పే ధోరణిలో – 'మీతో చేరినవారు, కొత్త సైకిల్ కేం కర్మ! కొత్త స్కూటరు కొనుక్కుంటున్నారు. మరో మూడేళ్ళలో ఇల్లు కట్టుకుంటారు. మీరు మాత్రం ఇలా వెనకబడిపోతే ఎలా?' అని అడిగితే, అతడు తలబిరుసుతో ఇలా అంటాడట. "నేనెప్పుడూ వెనుకబడను. ఎందుకంటే – ఐ యామ్ నైదర్ ఎ థీఫ్ నార్ ఎ బెగ్గర్ తెలిసిందా?" ఇది విని అందరమూ గట్టిగా నవ్వాం. తిరుపతి సతీమణి మరోమారు తీసుకువచ్చి అందిచ్చిన కాఫీలు సేవిస్తూ వుండిపోయాం.

"నేను తిరుపతికి ఒక విషయం చెప్పాలి. మీరందరూ అలాగే కూర్చోండి" రామారావు గొంతు విని అందరమూ ఆశ్చర్యంగా తలలెత్తి చూశాం. రామారావుని ఆశ్చర్యంగా చూస్తూ తిరుపతి చతికిలబడ్డాడు.

"తిరుపతీ! ఒకటి చెప్తాను వింటావా?"

"చెప్పరా!"

"నీ కూతురిని నువ్వు చింపిపారేసిన ఫొటోలో ఉన్నాడే – ఆ కుర్రాడికి ఇవ్వు."

ఉక్కిరిబిక్కిరి అయ్యాం. ఒకరి ముఖాలొకరు చూసుకున్నాం.

"అదేమిట్రా రామూ! అందరమూ ఆలోచించి నిర్ణయం చేసిన తరవాత ఈ కొత్త సూచనయేమిట్రా?" తిరుపతి గొంతులో తత్తరపాటు కనిపించింది.

"అది నా పొరపాటు కాదు. నువ్వు ఆ ఫొటో ఇంతకుముందు చూపించలేదు." రామారావు నిదానంగా అన్నాడు. బరువైన నిశ్శబ్దం అక్కడి వాళ్ళను దట్టమైన దుప్పటిలా కప్పివేసింది. చిట్టచివరకు కథ ఏదోలా తిరగడం చూసి తిరుపతి ముఖం వెలవెలబోతూంది.

"మెజారిటీ చర్చించినపిదపనే కదూ ఈ

నిర్ణయానికి వచ్చాం?'' నేను రామారావుని సూటిగా చూస్తూ అడిగాను.

''మై డియర్ ఫ్రెండ్ చలపతి! ఆడపిల్ల జీవితాన్ని మెజారిటీలు తీర్చిదిద్దలేవు. ఆదర్శాలకు ఆవేశాలకు అవినాభావసంబంధం ఉందనే విషయాన్ని నేను విస్మరించడంలేదు. కాని ఆ అబ్బాయి ప్రదర్శించేది ఆదర్శం మాత్రమేకాదు. క్యారక్టర్! మరొకటి మంచిపోకు. ఆడపిల్ల బ్రతుకును సదవితో — పుష్కలమైన జీతంతో ముడిపెట్టకూడదు.'' చెంప ఛెళ్ళుమన్నట్లయింది. రామారావు తన నిర్ణయాన్ని గట్టిగా చెప్పడం మాత్రమే కాదు. మా ముగ్గుర్నీ ఎత్తిపొడుస్తున్నాడు. అనాటి మా పొరపాటుకి రూపులు దిద్ది మా ముందు ఉంచుతున్నాడు.

''మొండితనం పనికిరాదు రామూ! అందరమూ కలసి తీసుకున్న నిర్ణయాన్ని నువ్వొక్కడివీ ఇప్పుడు కాదనడం బాగాలేదు.'' నేను గట్టిగా అన్నాను. అప్పుడు రామారావు తిరుపతి వేపు తిరిగి, ''నువ్వేమంటావు?'' అన్నట్లు చూశాడు. తిరుపతికి కోపం వచ్చినట్లుంది. ముఖం ఎరుపెక్కింది. ఆవేశంతో ఏదో చెప్పబోయి, విఫలుడయాడు. రామారావు పెదవుల పైని సన్నటి హాసరేఖ మెరిసి మాయమయింది.

''ఐయామ్ సారీ! మిమ్మల్నందరినీ చాలా ఇబ్బందిలో పెట్టేసాను. అయినా నేను చెప్పాల్సింది చెప్పాలికదా! ఆనందానికి స్థిరత్వం ఉండాలి. ఎటువంటి స్థిరత్వమో తెలుసా? తల్లి ప్రేమలో ఉన్నంతటి స్థిరత్వం ఉండాలి. ఇది మంచి హృదయుడైన ఆ అబ్బాయిలో వుందని నమ్ముతున్నాను. ఇది నా అభిప్రాయం. అంతే! మరి నేను వెళ్ళొస్తాను.'' రామారావు కదిలాడు. అప్పుడు ''బాబాయ్, ఆగండి!'' అన్న గొంతు విని అతడు ఆగాడు. తిరుపతి కూతురు గుమ్మం వద్ద నిలుచుంది.

''మీ నిర్ణయంతో అంగీకరిస్తాను బాబాయ్.'' ఈ మాటలంటూ ఆమె లోపలకు వెళ్ళిపోయింది. రామారావు అందరికీ చేతులూపి వెళ్ళిపోయాడు.

* * *

మరో నెలరోజుల తరవాత తిరుపతి దగ్గర నుండి ఉత్తరం వచ్చింది. ఆతృతగా కవరు చించాను.

మిత్రుడు చలపతికి —

మీరందరూ వెళ్ళిపోయిన తరవాత ఆ రాత్రి చాలాసేపు ఆలోచిస్తూ గడిపాను. మా ఆవిడ పక్కకు వచ్చి, ''ఎందుకండీ అంత కలవరపడి పోతారు? మీ కూతురు. మీ అల్లుణ్ణి వెతికే అధికారం మీకు లేకుండా మరెవ్వరికండీ వుంది? రామారావుగారు అభిప్రాయం తెలిపారు. ఆయన అభిప్రాయాన్ని శిరసావహించాలని ఎక్కడా లేదుకదా?'' అని పలుసార్లు ధైర్యం చెప్పింది. కాని నాకు ధైర్యంచిక్కలేదు. రామారావు అభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయం చేయటమా? కంపరమెత్తిందంటే నమ్ము. చివరకు వాడి అభిప్రాయం ప్రకారం పెళ్ళిచూపులు ఏర్పాటు చేశాం. జరిగిందంతా వివరంగా వ్రాస్తున్నాను. చదువు.

అబ్బాయి తన తండ్రిగారితోబాటు వచ్చాడు. అమ్మాయిని అలంకరించి వాళ్ళ ముందుకు తీసుకువచ్చి కూర్చోబెట్టారు. నేను ఎవ్వరినీ గమనించలేదు దేనినీ గమనించలేదు. ఆ కుర్రాణ్ణి మాత్రమే చూస్తూ కూర్చున్నాను. తండ్రి ఒక్క పలుకులేకుండా అక్కడి తతంగాన్ని ప్రేక్షకుడిలా చూస్తూ కూర్చున్నాడు. అమ్మాయిని చూసిన వెంటనే అతను చిన్నగా నవ్వి, ''గుడ్ ఈవ్నింగ్'' అన్నాడు. ఆ కొత్త పద్ధతి చూసి అందరూ తెల్లబోయి చూశారు. అమ్మాయి ఓసారి అతడివేపు తలెత్తి చూసింది. అతడు వేసిన మొదటి ప్రశ్న గమనించు.

''నేను నిజం చెపుతున్నానండి. నాకు వంట చేయడం చేతకాదు. మీకు వంట చేయడం వచ్చా?'' మా అమ్మాయి మాలా ఆశ్చర్యపోలేదు సరికదా—అతడివేపు చూసి నవ్వింది. అమ్మాయితో బాటు అక్కడివాళ్ళందరూ నవ్వారు. అప్పుడు మా ఆవిడ కలుగజేసుకొని, ''వంట నేర్పించకుండా వుంటామా నాయనా?'' అని అంది.

''మరోలా అనుకోకండి. వంట బాగా వుండాలన్నది షరతు కాదు. హోటల్లో తినడం అంటే నాకు మొదట్నించీ అయిష్టం. మరో ముఖ్యమైన విషయాన్ని విన్నవించాలి. మా అమ్మ వయసు మళ్ళిపోయింది.'' కాసేపు మౌనంగా గడచిపోయింది. గోత్రం గురించి, చదువు గురించి ఏదైనా ప్రశ్నలు వేస్తారేమోనని ఎదురుచూశాను. వాళ్ళు అటువంటివేమీ అడగలేదు. టిఫిన్ ఆరగించి, కాఫీలు సేవించి, తండ్రీ కొడుకులిద్దరూ లేచారు.

''కట్నం కానుకల గురించి మాట్లాడకుండానే వెళ్ళిపోతున్నారు?'' అబ్బాయి తండ్రిని చూస్తూ అడిగాను. ఆయన మహా గంభీరంగా,

''కుర్రాణ్ణే అడగండి'' అన్నాడు.

''నాకు మీరేమీ కొనివ్వనవసరంలేదు. వాచీ నేనే కొనుక్కుంటాను. కొత్త దుస్తులు నేనే కొనుక్కుంటాను. అమ్మాయిగారికి కొత్త చీర కొనిపెడ్తాను. మీరు మాత్రం ఒక సహాయం చేయాలి.'' ఏమిటన్నట్లు ఆతృతగా చూశాను.

''మీ ఖర్చులతో పెళ్ళి జరిపించండి. మొన్ననే మా అమ్మ జబ్బుపడింది. ఖర్చులు అధికంగా అయాయి.'' అని లేచి నమస్కారం పెట్టి, తండ్రితోబాటు వెళ్ళిపోయాడు.

పెళ్ళికి తేదీ నిర్ణయంచేసి వాళ్ళ ఒప్పుదల కోసం ఉత్తరం వ్రాసాను. దానికి బదులుగా అబ్బాయి దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. ఉత్తరం ఎవరి పేర వచ్చిందనుకున్నావు? మా అమ్మాయి పేర వచ్చింది.

కుమారి పుష్పలతగారికి —

నమస్కారం.


మీ తండ్రిగారు మా తండ్రిగారికి వ్రాసిన ఉత్తరం చదివాను. మీ నాన్న పెళ్ళి తేదీని ఖాయం చేయమని వ్రాశారు. మీవంటి అందమైన అమ్మాయి నాకు భార్యగా లభించడం నా అదృష్టం. మీ చూపుల్లో కానవచ్చే ధైర్యం, చురుకుతనం నాకు నచ్చాయి. వాటివల్లనే తెల్సుకున్నాను — మీరు బాగా చదువుకున్నవారని. కాని నేను ఇంత త్వరగా పెళ్ళిపీటలపైన కూర్చోగల స్థితిలో లేను. మా అమ్మగారు ఇంకా తేరుకోలేదు. ఆ! మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే — మూడవసారి పోరాటంచేసి ఐ. ఏ. ఎస్. అనే అగ్నిపరీక్షలో నెగ్గాను. ఢిల్లీలో ఇంటర్వ్యూకి కూడా హాజరయి వచ్చాను. నిన్ననే నన్ను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా పోస్టింగ్ ఆర్డర్సు వచ్చాయి. డ్యూటీలో జాయినయి కనీసం మూడు నెలలయినా ఉద్యోగ నిర్వహణ చేస్తేగాని బాగుండదు. అందువల్ల పెళ్ళిని మూడునెల్లకు వాయిదా వేయమని కోరుతున్నానని మీ నాన్నగారికి తెలియజేయండి.

శ్రమ అనుకోకుండా వెయిట్ చేస్తారు కదూ! అన్నట్టు చెప్పడం మరిచాను. మీరు మా నాన్నగారికి బాగా నచ్చారు.

జమదగ్ని.

మళ్ళీ రామారావే నెగ్గాడురా!

తిరుపతి.





'శంకరాభరణం'లో రాజ్యలక్ష్మి, చంద్రమోహన్

"అబ్బో! ఎన్ని పిక్చర్‌లో....!"

రాజమండ్రిలో "మూడుముళ్ళ బంధం" ఔట్‌డోర్ షూటింగ్ చూడ్డానికి కొంతమంది కాలేజీ విద్యార్థినులు వచ్చారు. నాయికా నాయకులు మాధవి, శరత్‌బాబులను చుట్టుముట్టి, ప్రశ్నలవర్షం కురిపిస్తూండగా "మీరు తరచు నెలకు ఎన్ని సినిమాలు చూస్తూంటారు?" అని అడిగాను ఓ విద్యార్థినిని.

"ఎన్నో ఏమిటండీ? నెలకు ఏడెనిమిది సినిమాలు రిలీజ్ అవుతుంటే అన్నీ చూడగలమా? నిన్నొక కొత్త పిక్చర్ రిలీజైంది. ఈవేళ తిప్పి పంపేస్తున్నాం," అంది నవ్వుతూ.

నా మనసు చివుక్కుమంది. "అదేం టమ్మాయ్! ఒక పిక్చర్ తీయడానికి ప్రొడ్యూసర్లు ఎంత కష్టపడతారు! ఎన్ని లక్షలు ఖర్చుపెడ్తారు! మీరింత తేలిగ్గా మాట్లాడేస్తే ఎలా? నిర్మాతల పరిస్థితులను మీరు అర్థం చేసుకోకపోతే ఎలా?" అన్నాను.

"వాళ్ళు మా పరిస్థితులను అర్థంచేసుకుంటే, ఇన్ని పిక్చర్‌లను మా మీదికి దాడి చేయిస్తారా? ఇక్కడ మేమేదో సినిమాలకోసం మొహంవాచి వున్నట్లు నెలకెన్నో పిక్చర్లు మా మీదికి తోలితే ఎలా? ఎన్నని చూడగలం! అందుకే ఏ పిక్చరైనా విడుదలైన రెండు మూడు రోజుల్లోనే దాని సంగతి ఇటో అటో తేలిపోతే, మా గుండె కాస్త తేలిక పడ్డట్టవుతుంది. లేకపోతే విడుదలయ్యే ప్రతి చిత్రాన్నీ చూసే టైము, ఓపిక మాకుండొద్దూ? మా పెద్దల దగ్గర డబ్బుండొద్దూ?" అంది మరో యువతి.

ఇంకో అమ్మాయి "మా అభిమాన తారలు, డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు రూపొందించిన చిత్రాన్ని చూడాలని ఎంతగా తహతహలాడుతూ అడ్వాన్స్ టిక్కెట్లు కొని మరీ థియేటర్‌లోకి వెళ్తాం. మేం చెల్లించే రూపాయికి తగ్గ సరుకు లేకపోతే ఎలా? మాకు దగా జరిగినట్లు ఫీలవుతాం. కొన్ని చిత్రాలున్నాయి చూశారూ — మరీ ఘోరం — ఒకే మూసలో పోసి తయారు చేసినట్లుంటాయి. మాకు విసుగెత్తుతుందని ఆ డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు తలపొయ్యరా?" అంది

* సినిమా విశేషాలు *

—జి.వి.జి.

పక్కనేవున్న 'అప్సర థియేటర్' యజమాని అత్యం సోమేశ్వరరావుగారు "ఐతే, ఒకటిమాత్రం నిజమండీ. కాస్త కొత్తదనం వున్న ఇతివృత్తాన్ని ఎన్నుకొని, సిన్సియర్‌గా తీసిన చిత్రాలు తప్పకుండా పే చేస్తాయి. మా థియేటర్‌లో నిన్నట్నుంచీ 'చిల్లరకొట్టు చిట్టెమ్మ' చిత్రం వేస్తున్నాం. ఈ వేళ కూడా హౌస్‌ఫుల్. మా ఊళ్ళో ఈ పిక్చర్ ఆడడం ఇది మూడవసారో, నాల్గవసారో! జనం బాగా వస్తున్నారు. అంచేత, కాస్త కథాబలం వున్న పిక్చర్‌లకు ఏమాత్రం ఢోకా వుండదు. మా ఊళ్ళో 'గోరింటాకు' ఇంకా బాగా ఆడుతోంది," అన్నారు.

ఆరని మంటలు లో తియ్యని మాటలు

కె. వాసు దర్శకత్వంలో కె. మహేంద్ర, టి. వెంకటేశ్వర్లు నిర్మించే టి. వి. ఫిల్మ్స్ "ఆరని మంటలు" వన్నెల చిత్రం సెట్‌లో మధుగా ప్రసాద్‌బాబు, శారదగా సుభాషిణి అభినయించసాగారు.

"ఏమిటే, శారదా! ఆ రోజు నీతో స్టేషన్ కొచ్చిన ఆవిడకీ, రవికీ పెళ్ళా? రవి ఒప్పుకున్నాడా మరి?"

"లత ఒప్పిస్తానని నాతో ఛాలెంజ్ చేసి వెళ్ళిందండీ. దేవుడి దయవల్ల అదే జరిగితే, నాకో బాధ్యత తీరిపోతుంది. చంటిబిడ్డలాంటి అన్నయ్యను పెళ్ళికి ఎలా ఒప్పించాలని ఇన్నాళ్ళూ తికమకపడ్డాను."

"అన్నయ్య పెళ్ళి గురించి తొందరెందుకో నాకు తెలుసులే! ఆ పెళ్ళితోపాటు నీ పెళ్ళీ జరిగిపోతుందని."

"నా పెళ్ళి అంత త్వరగా ఎలా జరుగుతుంది లెండి. నాకు నచ్చినవాడు దొరకాలిగా? దేశం నలుమూలలా గాలించాలి. దేశదేశాల నుంచి పెళ్ళికొడుకులు రావాలి. అందులో నచ్చినవాడ్ని నేను ఎన్నుకోవాలి."

"అబ్బో — చాలా పెద్ద కార్యక్రమం ఉందే! ఈ లెక్కలో నీకు తొంభయ్యో ఏటగానీ పెళ్ళి కాదు. ఈలోపున నేను గంతకు తగ్గ బొంతను చూసుకుంటాను."

"అలా చూసుకుంటే ఆ బొంతకు కంత పెట్టి చింపేస్తాలే!"

ఇద్దరూ నవ్వుకున్నారు.

"ఇంతకీ, శారద అన్న పాత్ర ధరిస్తోంది ఎవరు?" అని నేనడిగాను. "చిరంజీవి... అతను గిటార్ పుచ్చుకుంటే పులిలా రెచ్చిపోతాడు. ఆడపిల్ల మెచ్చుకుంటే పిల్లిలా ముడుచుకుపోతాడు. ఆడది కనిపిస్తే చాలు — అతని కళ్ళు బైర్లు కమ్మేస్తాయి. కాళ్ళు వణికిపోతాయి," అని వివరించారు డైరెక్టర్ కె. వాసు.

నా మొగుడు బ్రహ్మచారి లో పేర్లు పెట్టే పెద్దమనిషి

"ఈ పిక్చర్‌లో వెంకటస్వామి పాత్రధారి అల్లు రామలింగయ్యగారు ప్రతివారికీ ఒక తమాషా పేరెడుతూంటారు. పక్కింటి అమ్మాయి పూర్ణమ్మ — అనడానికి 'పక్కింటి కరివేపాకు కాంతమ్మ కూతురు పూర్ణమ్మ' అని అంటారు. ఇంకా తమాషా చూడండి," అన్నారు డైరెక్టర్ ఎం. ఎస్. కోటారెడ్డి.

పెళ్ళివందిరి... అంతా హడావిడిగా ఉంది... ఒక పెద్దమనిషి వచ్చి, "వియ్యంకుడెవరు బాబూ?" అని అడిగితే, "ఇదిగో — ఈ కోటాయన," అన్నాడు వెంకటస్వామి, సీతాపతి పాత్ర ధరిస్తున్న రావు గోపాలరావును చూపిస్తూ.

దాంతో సీతాపతికి కోపం ఆగింది కాదు. "నా పేరు సీతాపతి అని చెప్పొచ్చుగా? ఇలా... కోట్లాయన, పంచెలాయన, తుండుగుడ్డలాయన, గోచీలాయన — అని చెప్పడం ఏమిటి? ఏం, మంచీ మర్యాదా లేదూ?"

"మా ఊళ్ళో అంతేనయ్యా! కళ్ళజోడు పెట్టుకున్నోడ్ని కళ్ళజోడోడని, కోటేసుకున్నోడ్ని కోటేసుకునేవోడంటాం. టోపీ పెట్టుకునేవోడ్ని టోపీలోడంటాం" అన్నాడు వెంకటస్వామి.

సీతాపతికి మరింత చిర్రెత్తింది. "ఇలా గోక్కునేవోడ్నేమంటారు?" అన్నాడు వీపు గోక్కుంటూ.

"గోకులోడంటాం," టపీమని సమాధాన మిచ్చాడు వెంకటస్వామి.

"ఛీ ఛీ! యూస్‌లెస్ ఫెలోస్!"

"ఇదిగో! బాసలో తిట్టక. ధైర్యం ఉంటే అర్థం చెప్పి మరీ తిట్టు. నేనూ ఇవ్వగలను పంచాంగం. మరాగదు... ఇక నీ ఇష్టం," అన్నాడు వెంకటస్వామి. మరో సందర్భంలో "ఎవరే ఈ పూల్?" అని లక్ష్మి (విజయవాణి) అడిగితే, "ఏయ్, పిల్లోయ్! తెలీని బాసలో మాట్లాడితే ఊరుకోడీ వెంకటస్వామి," అన్నాడు తీక్షణంగా చూస్తూ. పక్కనే ఉన్న గీత (జయచిత్ర) "అది కాదు, మామయ్యా! పూలంటే — ఇంగ్లీషులో మంచివాడని..." అంటూ సర్దేసింది. దాంతో వెంకటస్వామి మురిసిపోతూ, "అలాగా! ఈ గుంట నా మంచితనం కనిపెట్టిందంటే — ఈ పిల్ల కూడా మంచి పూలే!" అన్నాడు అమాయకంగా.

అంతే... అమాంతంగా అవాక్కయిపోయింది లక్ష్మి!

లీలావతి చిత్రవారి "నా మొగుడు బ్రహ్మచారి" చిత్రానికి కె. గురవారెడ్డి నిర్మాత.



అల్లు రామలింగయ్య

1979 లో విడుదలైన తెలుగు చిత్రాలు

చిత్రం	సంగీతం	దర్శకత్వం
మూడు పువ్వులు — ఆరు కాయలు	సత్యం	విజయనిర్మల
సొమ్మొకడిది — సోకొకడిది	రాజన్ — నాగేంద్ర	సింగీతం శ్రీనివాసరావు
తాయారమ్మ — బంగారయ్య	చక్రవర్తి	కొమ్మినేని
కోరికలే గుర్రాలయితే	సత్యం	దాసరి నారాయణరావు
ఆడదంటే అలుసా	జె. వి. రాఘవులు	ఎం. మల్లికార్జునరావు
ఇద్దరూ అసాధ్యులే	సత్యం	కె. ఎస్. ఆర్. దాస్
డ్రైవర్ రాముడు	చక్రవర్తి	కె. రాఘవేంద్రరావు
ఏది పాపం ఏది పుణ్యం	సత్యం	కె. వాసు
రావణుడే రాముడైతే	జి. కె. వెంకటేశ్	దాసరి నారాయణరావు
కలియుగ మహాభారతం	సత్యం	హనుమాన్‌ప్రసాద్
అంతులేని వింతకథ	రమేష్‌నాయుడు	మోహన్‌దాస్
వియ్యాలవారి కయ్యాలు	సత్యం	కట్టా సుబ్బారావు
కమలమ్మ కమతం	టి. చలపతిరావు	కె. ప్రత్యగాత్మ
కుక్క కాటుకి చెప్పుదెబ్బ	ఎం. ఎస్. విశ్వనాథం	ఈరంకి శర్మ
రామబాణం	సత్యం	వై. ఈశ్వరరెడ్డి
మావారి మంచితనం	మాస్టర్ వేణు	బి. ఎ. సుబ్బారావు
లక్ష్మీపూజ	సత్యం	కొమ్మినేని
అల్లరి పిల్లలు	సత్యం	సి. ఎస్. రావ్
హేమాహేమీలు	రమేష్‌నాయుడు	విజయనిర్మల
బంగారు చెల్లెలు	కె. వి. మహదేవన్	బోయిన సుబ్బారావు
అందడు — ఆగడు	సత్యం	ఎస్. డి. లాల్
నామాల తాతయ్య	ఎస్. రాజేశ్వరరావు	కె. హేమాంబరధరరావు
ఏడంగుల అనుబంధం	చక్రవర్తి	దీపక్
లవ్ మేరేజ్	తాతినేని చలపతిరావు	లెనిన్‌బాబు
ప్రెసిడెంట్ పేరమ్మ	చక్రవర్తి	కె. విశ్వనాథ్
అందమైన అనుభవం	ఎం. ఎస్. విశ్వనాథం	కె. బాలచందర్
మరో సీత కథ	చక్రవర్తి	ఎన్. గోపాలకృష్ణ
శివకేశవులు	చక్రవర్తి	జి. సి. శేఖర్
నగ్నసత్యం	చక్రవర్తి	యు. విశ్వేశ్వరరావు
కంచికి చేరని కథ	కృష్ణప్రసాద్	పి. సుబ్రహ్మణ్యం
విజయ	చక్రవర్తి	దుర్గా నాగేశ్వరరావు
ముద్దులకొడుకు	కె. వి. మహదేవన్	వి. బి. రాజేంద్రప్రసాద్
కార్తీకదీపం	సత్యం	దీపక్
పెద్దిల్లు — చిన్నిల్లు	సత్యం	దాసరి నారాయణరావు
దొంగలకు సవాల్	సత్యం	కె. ఎస్. ఆర్. దాస్
ఒక చల్లని రాత్రి	మహదేవన్	కె. వాసు
పంచభూతాలు	ఇళయరాజా	పి. చంద్రశేఖరరెడ్డి
శ్రీమద్విరాటపర్వము	ఎస్. దక్షిణామూర్తి	ఎన్. టి. రామారావు
కొత్త అల్లుడు	కె. వి. మహదేవన్	పి. సాంబశివరావు
ఛాయ	సత్యం	కె. హనుమాన్‌ప్రసాద్
అండమాన్ అమ్మాయి	కె. వి. మహదేవన్	వి. మధుసూదనరావు
పునాదిరాళ్ళు	ప్రేమ్‌జీ	గూడపాటి రాజకుమార్
ఇంటింటి రామాయణం	రాజన్ — నాగేంద్ర	పి. సాంబశివరావు
ఇది కథ కాదు	ఎం. ఎస్ విశ్వనాథం	కె. బాలచందర్
ఐ లవ్ యు	సత్యం	వాయునందనరావు
వేటగాడు	చక్రవర్తి	కె. రాఘవేంద్రరావు
ఎవడబ్బ సొమ్ము	జె. వి. రాఘవులు	కె. ఎస్. ఆర్. దాస్
బొమ్మా బొరుసే జీవితం	జె. వి. రాఘవులు	కొమ్మినేని
స్వామిద్రోహులు	హనుమంతరావు	గిడుతూరి సూర్యం
మా ఊళ్ళో మహాశివుడు	సత్యం	రాజాచంద్ర
మంచికి స్థానంలేదు	వసంత	నరసింహారావు
శ్రీరామబంటు	సత్యం	ఐ. ఎన్. మూర్తి

[42 పేజీ చూడండి]



'కొత్తపేట రౌడీ'లో జయప్రద


సినిమా

విజయబాపినీడు నేతృత్వంలో కొత్త చిత్రం

బాగా వెరైటీగా వుంది గనుకే శ్యాం ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ "బొట్టు కాటుక" చిత్రం విశేషంగా ప్రేక్షకులను ఆకర్షిస్తోన్నట్టు వార్తలు వినవస్తున్నాయి. ఈ ఉత్సాహంతో మాగంటి రవీంద్రనాథ్ చౌదరి కొత్త చిత్రానికి మరో చక్కని ఇతివృత్తాన్ని ఎన్నుకున్నారు. "మా అన్ని చిత్రాలలాగే ఈ చిత్రం కూడా చాటపర్రులో ఫిబ్రవరి 10 న ప్రారంభవౌతుంది," అన్నారు విజయబాపినీడు. గ్రామంలో అందరి మీదా పెద్దలాగా అధికారం చలాయించే ఓ మోతుబరి తన ఇంట్లో కూడా నిరంకుశంగా ప్రవర్తిస్తే ఏవౌతుంది — అనే అంశం ప్రాతిపదకగా ఎన్నో వినూత్న సన్నివేశాలతో విశిష్టంగా మలచబడ్డ కథను క్లుప్తంగా చెప్పారు విజయబాపినీడు. ఈ చిత్రంలో మురళీమోహన్, సరిత, రావుగోపాలరావు, నూతన్‌ప్రసాద్ ప్రధాన పాత్రధారులు.

తల్లిదండ్రులూ జాగర్త!

ప్రగతి మూవీస్‌వారి పై చిత్రం కడపలో అక్టోబర్ 30 నుంచి నవంబర్ 30వరకు జరిగిన షూటింగ్‌తో చిత్రీకరణ పూర్తయినట్లే. నూతన్ ప్రసాద్, ఈశ్వరరావు, ప్రసాద్‌బాబు, హరిబాబు, లక్ష్మీకాంత్, సత్యచిత్ర, ప్రవీణ, సునీత పాల్గొన్నారు. సి. మోహన్‌దాస్ కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వంలో వి. వి. ఎల్. ప్రభాకరరావు నిర్మించిన ఈ వన్నెల చిత్రానికి సంగీతం, ఛాయ, శిల్పం, కూర్పులను గరిమెళ్ళ గోపాలరావు, ఎ.ఎన్. మూర్తి, కె. ఎల్. ధర్, అంకిరెడ్డి నిర్వహించారు.


కోటగిరి గోపాలరావు సమర్పించు విజయా క్రియేషన్స్
భలే కృష్ణుడు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: కె. రాఘవేంద్రరావు బి.ఎ.
నిర్మాత: కె. కృష్ణమోహనరావు
మాటలు:
జంధ్యాల
సంగీతం:
చక్రవర్తి
ఫొటోగ్రఫీ:
కె.యస్. ప్రకాష్
లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర
SREE PUBS



'బొమ్మల కొలువు'లో ఒక దృశ్యం

ఓడిపోయినా దబాయించే బడాయి బసవయ్య

ఆ పల్లెటూళ్ళో బరువు బాధ్యతలులేని ఓ మీసాలున్న మోతుబరి బసవయ్య (నూతన్ ప్రసాద్). తెల్లటి పంచె, లాల్చీ వేసుకొని, పెద్దమనిషిలా తయారై, ప్రతివాని దగ్గర లేని బడాయి ప్రదర్శించడం అతని స్వభావం. ఒకసారి మీసంమీద నిమ్మకాయ నిలబెట్టే పందెం కాశాడు పెదపద్దయ్య (పి. ఎల్. నారాయణ). తెరడు నిమ్మకాయలను నేతితో బాగా శుద్ధిచేసి, మీసం మీద నిలబెట్టడానికి ప్రయత్నించి, ఓడిపోయాడు.

"పందెం ఓడిపోయావ్, అబ్బాయ్! ఇవ్వేయ్ తయిదు రూపాయలు," అన్నాడు పెదపద్దయ్య.

"ఆగరా! ఇత్తాను. ఈ నిమ్మకాయ ఎక్కడ తెచ్చావో చెప్పావుందు? ఏ జిల్లా నిమ్మకాయిది?"

"తూర్పుగోదావరిజిల్లా..."

"అదీ — అట్టా చెప్పు. అందుకే నా మీసం మీద నిలబడలేదిది. అప్పుడా. కృష్ణాజిల్లా ఉప్పు తిని, కృష్ణాజిల్లా కారం తిని, కృష్ణాజిల్లా నీళ్ళు తాగి పెంచాని మీసాన్ని. దీనిమీద తూర్పుగోదావరి జిల్లా నిమ్మకాయ ఎట్టా నిలబడుద్ది?" అని సమర్థించి తప్పించుకోబోయినా ప్రయోజనం లేకపోయింది. "ఇవ్వాల్సిందే!" అని పట్టుబట్టాడు పెదపద్దయ్య. "సరే—మా బాబునడిగి ఇత్తాలే!" అని బసవయ్య చివరికి ఒప్పుకోక తప్పిందికాదు.

"ఇలా దప్పాలకుపోయి ఎన్నోసార్లు ప్రాణం మీదికి తెచ్చుకుంటాడు. ఇలాగే చిత్ర నిర్మాణం

సినిమా

సాగించాలని తండ్రితో పోట్లాడి, డబ్బు తీసుకొని అంతా తగలేస్తాడు," అని బసవయ్య పాత్రను వివరించి తెలియజేశారు డైరెక్టర్ బోయిన సుబ్బారావు.

బొప్పన సోమేష్, వి. యస్. ప్రకాశరావు నిర్మించిన శ్రీ శక్తి చిత్ర వారి "బడాయి బసవయ్య"లో చంద్రమోహన్, కవిత, సంగీత ఇతర ముఖ్య భూమికలు నిర్వహించారు. పరుచూరి రచయిత. చక్రవర్తి సంగీత దర్శకుడు. కె. యస్. మణి ఛాయాగ్రాహకుడు.

కె. రాఘవ చిత్రానికి దాసరి శిష్యుని దర్శకత్వం

"మా కొత్త చిత్రం 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య'. స్క్రిప్టు, డైరెక్షను కోడి రామకృష్ణయ్య చూస్తారు," అన్నారు ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత కె. రాఘవ. కోడి రామకృష్ణ కొన్ని చిత్రాలకు దాసరి నారాయణరావు అసోసియేట్‌గా శిష్యరికం చేశారు.

"పసుపు పారాణి"

"జనవరి మూడవ వారంలో పాటలన్నీ రికార్డ్ చేసి, మార్చి 23న మన రాష్ట్రంలో షూటింగ్ ప్రారంభిస్తాం. ఒకే షెడ్యూల్‌లో ఏప్రిల్ 20వ తేదీకల్లా షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు జి. బి. ఆర్ట్ పిక్చర్స్‌వారి వన్నెల చిత్రానికి దర్శకత్వం నెఱపే దుర్గా నాగేశ్వరరావు. మురళీమోహన్, సుజాత, రావు గోపాలరావు, నిర్మల, సత్యనారాయణ, సావిత్రి, అల్లు రామలింగయ్య, రమాప్రభ, నూతన్ ప్రసాద్ ప్రధాన తారాగణం. దాసం గోపాలకృష్ణ కథ, పాటలు రాశారు. రమేష్‌నాయుడు, జి. కె. రాము, భాస్కరరాజు, అంకిరెడ్డి సాంకేతికనిపుణులు. నిర్వహణ కొటికలపూడి కాశీ. ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : బిరదా వెంకటేశ్వరరావు నిర్మాతలు కొటికలపూడి గోవిందరావు, ఆకుల బుల్లిఅబ్బాయి.

సుధా చిత్ర

పై బ్యానర్‌లో కె. శంకరరెడ్డి, వి. ఎన్ నాయుడు నిర్మించే వన్నెల చిత్రానికి డిసెంబర్ 21న ప్రారంభోత్సవం జరిగింది. ఎం. ఎస్ కోటారెడ్డి దర్శకుడు. శ్రీధర్, మురళీమోహన్, చంద్రమోహన్, జయలక్ష్మి, దీప, నాగభూషణం, జయభాస్కర్, సి. హెచ్ కృష్ణమూర్తి, చిట్టిబాబు, అంజలీదేవి, సుంకర లక్ష్మి పాల్గొంటున్నారు. సత్యానంద్ సంభాషణలకర్త. జె. వి. రాఘవులు స్వరకల్పనలో ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, వేటూరి గీతాలు రాశారు భాస్కరరావు ఛాయ, కృష్ణకూర్పు, భాస్కరరాజా శిల్పం వగైరా సాంకేతిక వర్గం

'నాదే గెలుపు'లో కుమార రాజా, సువర్ణ



కృష్ణంరాజు ప్రప్రథమముగా ద్విపాత్రాభినయం చేసిన చిత్రం.

కృష్ణంరాజు సమర్పించు రాధాకృష్ణా మూవీస్

శివమెత్తిన సత్యం

ఈస్ట్‌మన్ కలర్



దర్శకత్వం: వి. మధుసూదనరావు   నిర్మాత: జి. సత్యనారాయణరాజు



బైస్కోపు బాతాఖానీ

రంగుహంగు…
భారీ తెనుగ…

1979 లో 121 తెలుగు సినిమాలు విడుదలైనాయి.

ఇది ఒక కొత్త రికార్డు! నేరుగా తీసిన సినిమాలే 95 వున్నాయి. రంగుల్లో పెద్ద హంగుల్తో విడుదలైన చిత్రాలు 74, సినిమాస్కోపు చిత్రాలు 9 వున్నాయి. ఈ అంకెలు చూస్తే తెనుగు సినిమా పరిశ్రమ బాగా "బలిసింద"నిపిస్తుంది! ఏడాది కేడాదికి చిత్రాల సంఖ్య పెరిగిపోతున్నది. కేవలం మద్రాసు, హైద్రాబాద్ స్టూడియోలలోనే ప్రాకులాడకుండా, గ్రామాల మీదికి దండయాత్ర చేసి, సినిమాల నిర్మాణం కొనసాగింది –

తెనుగులో ప్రేక్షకుల సంఖ్య కూడా బాగా పెరిగిపోయింది … సినిమా చూడటం కూడా సిగరెట్‌లు, చుట్టలు అవీ కాల్చి; సారాకొట్లు, బార్‌లు మొదలైనవాటికి వెళ్లి 'మజా' తీసుకున్నట్లు మజా కోసం వెళ్లిరావాల్సిన వ్యవహారంగా భావించే ప్రేక్షకుల సంఖ్య పెరిగింది.

అగ్రనటులు, నటీమణులు లాంటి మాటలకి యిప్పుడు మునుపటి అర్థం లేదు – జైమాలిని 48 సినిమాల్లో నృత్యాలు చేసిందంటే, ఆ అమ్మాయికే యెక్కువ మాస్ అప్పీలు వుందనుకోవాలికదా? మోహన్‌బాబు, నూతన్ ప్రసాద్, అల్లురామలింగయ్య, ఏడాది మొదటి భాగంలో రావు గోపాలరావుల్లాంటివాళ్లు తమాషా వేషాల్లో, విచిత్ర పాత్రధారణలు చేసి చిత్రానికి చిత్రానికి – ఏదో కొత్త తమాషా చేసుకుంటూ ప్రేక్షక మనోరంజన చేస్తూ పోయారు–సినిమాల సంఖ్య పెరగటంతో కొత్త నటులు కుప్పలు కుప్పలుగా వచ్చినాకూడా అందరూ "బిజీ" నటులే అయ్యారు.

సినిమా తీసేవాడి అభిరుచివిబట్టి ప్రేక్షకులు సర్దుకుపోడమే తప్ప – ప్రేక్షకులకు పత్రికలకీ కూడా సినిమాని మార్చగల 'ఛాన్సు' 1979 లో దొరకలేదు … కొత్త నటీనటులతో, నాటకాలు వేసేవారికి ప్రోత్సాహం యిస్తూ వచ్చిన చిన్న బడ్జెట్ చిత్రాలు, భారీ ఏక్షన్ చిత్రాలతో పోటీపడి, థియేటర్‌ల "రెంట్లు" భరించలేక వలిగి పోయాయి.

థియేటర్‌ల సంఖ్య కూడా గడిచిన పది సంవత్సరాలలో రెట్టింపు ఐనాయి. 872 నుంచి 1700 కి పెరిగాయని ఒక అంచనా! ఐతేనేం థియేటర్‌ల విషయంలో కూడా 'ప్రేక్షకుడు' అడిగిన

పోయినేడాది చాలా 'బిజీ'గా వున్న తార జయసుధ ..టనలోను ఎదిగింది చిత్రాల సంఖ్యలో 'టాప్'

ఎక్కువైన చిత్రావళి!

సౌకర్యం ఆతగాడు చెల్లించే పైకానికి తగినట్లు లభించడంలేదు ... ఎయిర్‌కండిషన్డ్ సినిమాలు అవసరమైనకాలంలో పని చెయ్యకపోయినా, ముక్కుపిండి రేట్లు మాత్రం వసూలు చేస్తున్నాయి!

నటులు – వారి గ్లామర్

కృష్ణ (13), రామారావు (8) సినిమాలు నటించారు. వాళ్ళ చిత్రాలు అన్నీ "భారీ" చిత్రాలే! హిందీ నుంచి తెలుగులోకి తీసుకున్న చిత్రాలెన్ని వున్నాయో, అన్ని చిత్రాలు యిట్నుంచి అటూ యివ్వడం విశేషం! అయితే మురళీ మోహన్ 19, చంద్రమోహన్ 19 సినిమాలు నటించి వారి చిత్రాల ద్వారా "అట్టహాసం" తక్కువైనా వ్యాపారం మాత్రం బాగా చేసుకున్నారు! ఈ యిద్దరికీ 'వెరైటీ' పాత్రలు పుష్కలంగా దొరికాయి.

నటీమణులలో జయసుధ (15) చిత్రాలు నటించినా, అంతో అంతకన్నా కాస్త యెక్కువో హడావుడి చేసిన శ్రీదేవి 6 చిత్రాలే చేసి "స్టార్ వాల్యూ" పెంచుకుంది. జయప్రద హిందీ రంగంలో అడుగు పెట్టింది–

దేశం మొత్తంమీద ద్వితీయ స్థానంలో వున్న తెలుగు సినిమాలకు రంగులు, హంగులు, సాంకేతిక విలువలు పెరిగాయి కాని ఒకదశలో మళయాళం సినిమాకి పట్టిన "భ్రష్ట" దశ ఆవరించుతున్నదన్న భయం ఎక్కువైనా; క్రమేపీ "మద్రాసులోని లోగడ 'సెక్సు' ఫిల్మోత్సవ్" ప్రభావం, మళయాళీ ప్రభావం తగ్గింది!

కాకపోతే పబ్లిసిటీ విషయంలో, ఎంతసేపూ ఒకేమాదిరి "పాడిందే పాట" ధోరణి కనపడ్డది. అన్ని సినిమాలు 'రికార్డులు' బ్రేక్ చెయ్యడం, అన్ని బైస్కోపులు ఆడవాళ్లని విపరీతంగా ఆకర్షించడం – ప్రతి సినిమా అది తీసిన రోజు నుంచి లెక్క వేసుకుని 100 వ రోజు, 120 వ రోజు అంటూ ప్రకటనలు వేసుకోడం – ధోరణిమారి – కొత్త పంథా అనుసరించవలసిన అవసరం పబ్లిసిటీ రంగంలో వున్నది. మన సినిమా ఇంకా ఏడాది యిూ సాంకేతిక స్థాయితోపాటు కళాత్మక విలువలను పెంచుకుని "దేశం మొత్తంలో తల ఎత్తుకుంటుం"దని నూతన దశాబ్దారంభంలో "సినిసిజం" వదిలిపెట్టి మనమంతా ఆశిద్దాం!


/ వీరాజీ /



గడిచిన దశాబ్దంలో 'బేబీ తార'నుంచి 'సెక్సీ స్టార్'గా ఎదిగిన శ్రీదేవి


తాతినేని ప్రకాశరావు సమర్పించు
అనిల్ ప్రొడక్షన్స్.....
చూడండి!
ఛాలెంజ్
రాముడు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
ఈస్ట్‌మన్ కలర్
టి.యల్.వి.ప్రసాద్ B.A
సంగీతం: చక్రవర్తి కెమెరా: దేవరాజ్
తారకరామ
శ్రీతారకరామ నవభారత్
Bachi

స్వయంవరం



సీరియల్

చివుకుల పురుషోత్తం

(గత సంచిక తరువాయి)

ఆ తరువాత ఒక గంటపాటు సంధ్య డే బుక్, లెడ్జర్ బుక్స్ తీసుకుని ఆ నెలలో ఒకటవ తారీఖు నుండి జరిగిన ట్రాన్‌సాక్షన్సను, పరిశీలించి పెన్సిలుతో వేయబడిన కూడిన మొత్తాల నన్నింటిని చెక్ చేసింది. అన్నీ సక్రమంగా వున్నాయి.

జవాను రాగా అతనికి డబ్బిచ్చి పంపింది. అతను అప్లికేషన్ ఫారాలు సెట్ తెచ్చి ఇచ్చాడు. భోంచేసి అప్లికేషన్ ఫారాన్ని నింపింది సంధ్య తన హేండ్ బేగ్‌లో రెడీగావున్న ఫోటోను, సర్టిఫికేట్ల ట్రూ కాపీలను జతపరిచింది. అప్లికేషన్ ఫారాలను కవర్‌లో పెట్టి కవర్ అంటించి టేబుల్‌మీద పెట్టింది.

సమయం రెండున్నర గంటలు అయింది. ఇక తను చేయవలసిన పని ఏమీలేదు. ఆఫీసు పనిమీద రామయ్యగారు రెండింటికే వెళ్లిపోయాడు. అన్నపూర్ణమ్మ మేడమీద నిద్రపోతున్నదని జవాను ద్వారా తెలుసుకుంది.

ఈరోజు హరికృష్ణగారింటికి వెళ్ళాలా వద్దా అని తర్జనభర్జనలు చేసుకుంది సంధ్య తీరా వెళ్తే అక్కడ పుండరీకాక్షయ్యగానీ, సరోజనీ ఆమె భర్త గాని తగిలితే ప్రమాదం! వాళ్ళకు లేనిపోని ఆలోచనలు కలుగుతాయి అదీగాక వెంటవెంట హరికృష్ణగారి ఇంటికి వెళ్లినా అతని చెల్లికి, తల్లికి గూడా ఏమైనా అనుమానాలు రావచ్చు. కనుక రెండురోజులు ఆగిపోవడం శ్రేయస్కరం అని నిర్ణయించుకుంది.

మ్యాట్నీకి దేనికన్నా వెళ్దామా అన్న ఆలోచన కలిగింది సంధ్యకు. ఇంతలో తన హేండ్‌బేగ్‌లోని గిరిజ కథ సంగతి జ్ఞాపకం వచ్చింది. ఏంటో గిరిజను అంత షాక్ తినిపించిన సంఘటన? తెలుసుకోవాలన్న ఆతృత పుట్టింది.

సంధ్య కవర్‌ను హేండ్‌బాగ్‌లోనుండి తీసి చదవడం మొదలెట్టింది.

చిరునవ్వుతో హేళనగా ప్రారంభించింది సంధ్య, కథ. రెండు పేజీలు చదవడం అయ్యాక, ఉత్కంఠ కలిగింది. నాలుగు పేజీలు చదివాక సీరియస్ అయిపోయింది. కథ పూర్తిగా చదివాక, సంధ్య కండ్లల్లోనుండి టపటపమని కన్నీళ్ళు రాలి, కథ కాగితాలమీద పడ్డాయి.

సంధ్య కన్నీటిబొట్లను రుమాలుతో మెల్లిగా అద్దింది.

మళ్లీ మళ్లీ కథను చదివింది. తీవ్రంగా ఆలోచించింది.

ఆ కథ ఇలా ఉంది —

సాంబశివరావు ప్రభుత్వంలో ఒక చిన్న ఆఫీసర్. అతడికి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు. సాంబశివరావు ఇద్దరు కొడుకులు పెద్దవారు. పెండ్లిండ్లు చేసుకొని, పెద్ద ఉద్యోగాలలోనే ఉన్నారు.

సాంబశివరావుకు స్వంత ఇల్లు, ఉద్యోగం తప్ప మరేమీలేదు. ఆయన పెద్దకూతురి పేరు సురేఖ. నల్లగా ఉంటుంది. కొద్దిగా పండ్లు ఎత్తుగా ఉంటాయి. దానికితోడు స్త్రీ సహజమైన అందచందాలూ తక్కువ. అయినా విజ్ఞానంలోనూ, చదువులోనూ బాగా ఎక్కువచ్చింది.

సాంబశివరావుకు సురేఖ పెండ్లి ఒక పెద్ద సమస్య అయింది. సురేఖ ఇంటర్ పాస్ అయినప్పటి నుండీ, ఆమెకు పెండ్లి చేయాలని, ఎన్నో సంబంధాలు చూశాడు సాంబశివరావు. కానీ, ఎవ్వరూ సురేఖను నచ్చలేదు. ఇల్లూ వాకిలి అమ్మి అయినా అప్పుచేసి అయినా ఎంత కట్నం ఇచ్చైనా సురేఖ పెండ్లి చేయాలని, ఆయన చాలా ఆరాటపడ్డాడు. కాని ఎవ్వరూ సురేఖను నచ్చలేదు. ఇలా పెండ్లిచూపులు చూసుకుంటూ అందరిచేతా బాగాలేదని అనిపించుకుంటూ, సురేఖ ఎం. ఏ. పాస్ అవుతుంది. కాలేజీలో లెక్చరర్‌గాగూడా చేరుతుంది. రెండేళ్లపాటు ఉద్యోగం కూడా చేస్తుంది.

అప్పుడు సురేఖకు ఒక రెండో పెండ్లి సంబంధం వస్తుంది. ఆ పెండ్లికుమారునికి ముగ్గురు పిల్లలుంటారు. తల్లి, తండ్రి, అన్నలు, చెల్లెలు, స్నేహితులూ వద్దు అని చెప్పినా, ఆ రెండో పెండ్లి సంబంధం చేసుకోవడానికి తన సంసిద్ధతను తెలియజేస్తుంది సురేఖ.

కానీ భగవంతుడు సురేఖ ఎడల కాఠిన్యం వహించాడు. ఆ పెండ్లికుమారుని గోత్రం, సురేఖావాళ్ల గోత్రం ఒకటేనని తెలిసి, సాంబశివరావు, ఈ సంబంధమూ పోయినట్లే అని చెబుతాడు. తల్లీ, సురేఖ చాలా బాధపడుతారు ఆ వార్తతో కలతచెందిన సురేఖ ఒక రోజంతా తన గదిలో వెక్కి వెక్కి ఏడ్చి, సాయంకాలానికి తేరుకుని స్నానం చేసి, సినిమాకు వెళ్తుంది - కాస్త ఆహ్లాదంకొరకు. అక్కడా పెండ్లిడ్లూ అన్యాయతా చూసి, సురేఖకు తలనొప్పి పుట్టి, సగంలో సినిమాహాల్లోనుండి వెలుపలకొస్తుంది.

జరిగిన కథ-4 : సంధ్య, స్వరూపరాణి స్నేహితురాండ్రు. సంధ్య గుంటూరులో టైపిస్టుగా పనిచేస్తోంది. ఆరోజు స్వరూపరాణి పెండ్లిచూపులు అవటానవలసి రోజుకాకంటే ముందుగా విజయవాడకు వస్తున్న సంధ్య ట్రెయిన్‌లో పెండ్లికొడుకు హరికృష్ణను చూసి, అతను స్వరూపరాణికి తగడను కొంటుంది. అతన్ని తన ప్రక్కన ఊహించుకొని ఆనందిస్తుంది. హరికృష్ణ విషయంలో ఎటూ తేల్చి చెప్పలేకపోతుంది స్వరూపరాణి. సంధ్య హరికృష్ణ ఇంటికి వెళ్ళి అతని తల్లి భ్రమరాంబను, చెల్లి మల్లికనీ తన వాక్చాతుర్యంతో ఆకట్టుకొంటుంది. గిరిజ తన జీవితంలో జరిగిన మరుపురాని సంఘటనను ఒక కథగా వ్రాసి చదవమని సంధ్యకిస్తుంది.

సురేఖ ఇంట్లోకి కాలు పెట్టబోతుంటే, తన తల్లిదండ్రి మాట్లాడుకోవడం వినిపిస్తుంది. సురేఖవాళ్ల మాటలు వింటుంటుంది.

''ఏమండీ! ఆ పెండ్లికుమారుని గోత్రం, మన గోత్రం ఒకటి కాదుటండీ!''

''ఎవరు చెప్పారు నీకు?''

''సుబ్బమ్మ చెప్పింది!''

''దాని బొంద!''

''కాదటండీ! నాకు రూఢిగా తెలిసింది!''

సాంబశివరావు కొంచంసేపు మౌనం వహించాడు!

''అయితే ఏమంటావు?''

''రేపు వెళ్లి సంబంధం సెటిల్ చేసుకుని రండి!''

''ప్చ్! అసలు సురేఖ పెండ్లి చేయడం నాకు ఇష్టంలేదు! ఇన్నాళ్లు బ్రతికి ఇంటి వెనుక నచ్చినట్లు ఇప్పుడు, రెండో సంబంధం ఎందుకు చెయ్యాలి?!''

''అయ్యో! అయ్యో! అదేంటండీ! ఆడపిల్లను, ఎవడో చేసుకుంటానన్నవాడికి ముడివేయక, ఇంట్లో ఉంచుకుంటారా? ఇదేం విడ్డూరం అండీ?''

''ఇదిగో! నా వయస్సు ఎంత?''

''యాభైఐదు వచ్చి ఆర్నెల్లైంది!''

''అంటే ఇంకో ఆర్నెల్లకి రిటైర్ అవుతాం, అన్నమాట!''

''అయితే?''

''రిటైరయ్యాక ఎలా బ్రతకాలి?''

''అదేంటండీ? ప్రావిడెంటు ఫండుంది. పెన్షన్ వస్తుంది!''

''ఏడ్చావు! అప్పు ఎంతుందో తెలుసా?''

''పదివేలు!''

''మరి ప్రావిడెంటుఫండులో అప్పుబోతే మనకేం మిగుల్తుంది? రిటైరైనా పెన్షన్ డబ్బులు ఎన్నాళ్లకొస్తాయో, తెలుసునా? రెండేళ్లుబట్టొచ్చు, మూడేండ్లు పట్టవచ్చు! అంతదాకా ఎలా బ్రతకాలి? పైగా రెండోది బి. ఏ. కొచ్చింది!''


''మరేం చేస్తానంటారు?''

''చూడవే! పరిస్థితులు గమనించు. మగపిల్లలిద్దరూ, వాళ్ల సంసారాలు వాళ్లు చూసుకుంటున్నారు మనకు నయాపైస ఇవ్వరు. రిటైరయ్యాక ఎవడూ తన ఇంట్లో ఉంచుకోడు. మరి నెలకు ఆరువందల రూపాయలు సంపాదిస్తూ మనల్నే అంటిపెట్టుకున్నదాన్ని పోగొట్టుకుంటే ఎలా బ్రతకాలి?''


ఉచితం!!

మీ అభిమాన మాస పత్రిక రేపు అందిస్తున్న ఈ సుందరమైన నూతన సంవత్సర కానుకను ఉచితంగా స్వీకరించండి!

- మీరు చందాదారులుగా చేర దలిస్తే ఈ క్రింది కూపనును పూర్తి చేసి పంపించండి. లేదా కార్డుపై మీ చిరునామాను వ్రాసి మాకు పోస్టు చేయండి.
- పోస్టు, ప్యాకింగు ఖర్చులు మేమే భరించి మీకు దాదాపు రూ. 10/- విలువగల ఈ డైరీని ఉచితంగా వి. పి. పి. ద్వారా పంపిస్తాము.
- వి. పి. పి. తెచ్చిన పోస్టుమాన్‌కు 'రేపు' చందా నిమిత్తం రూ. 25/ చెల్లించండి. ఆ తరువాత 'రేపు' మాసపత్రికను మీకు సంవత్సరం పాటు పంపిస్తాము.



మీరు ఈ క్రింది కూపనును పూర్తిచేసి పంపితే చాలు



ఇక్కడ కత్తిరించండి

నేను రేపు మాసపత్రికకు చందాదారునిగా చేర గోరుతున్నాను. ఈ సుందరమైన డైరీని ఉచితంగా వి పి పి. ద్వారా పంపించండి. వి. పి. పి తెచ్చిన పోస్టుమాన్‌కు రు. 25 చెల్లించుతాను. రేపు మాసపత్రికను సంవత్సరంపాటు క్రింది చిరునామాకు పంపండి.

పేరు ______________________

చిరునామా ______________________

____

____

సంతకం ______________________

ఇక్కడ కత్తిరించండి

అద్భుతమైన మాస పత్రిక 'రేపు' ఇప్పటికే లక్షలాదిమంది జీవితాల్ని ఉన్నతంగా తీర్చి దిద్దింది. ఒక్క సంవత్సరంలో మీకు నూతన జీవితాన్ని వాగ్దానం చేస్తోంది.

రేపు
విజయవాడ-520 002



"అయ్యో! అయ్యో! అదేం మాటండీ! మన బ్రతుకుకోసం దాన్నన్యాయం చేస్తామా ?"

"అన్యాయం ఏం చేస్తున్నాము ? ఆ రెండో పెళ్లి సంబంధం తప్పిస్తున్నాము. అక్కడమట్టుకు అది ఏం బావుకుంటుంది ?"

"అదేమన్నమాట అండీ! అదే వస్తేకుంది. రెండో పెండ్లి సంబంధం అయినా, సరేనంది !"

"దాని ముఖం! అది అలాగే అనుకుంటుంది !"

"ఇంతకీ ఏంటండీ మీరు అనేది ?"

"ఏముంది ? గోత్రాలు సరిపోలేదంటే పోతుంది, ఈ సంబంధంగూడా. అసలు సురేఖకు, ఈ మొగుడకీ మొద్దులూ, అనేదాంట్లో ఇంట్రెస్టు లేదు. ఈ కాలపు పిల్లల్లా, అది వెధవ వేషాలు వేయదు. హాయిగా ఇంటిపట్టున ఉంటుంది. అదీగాక ఆరొందలు సంపాదిస్తున్నది. ఇక ఆర్నెల్లలో నేను రిటైరవుతున్నాను. రెండోది పెళ్లికి సిద్ధంగా ఉంది. పెండ్లి చేయకపోతే, అది ఇంటిపట్టున ఉండే రకంగా కన్పించడంలేదు. అందుకని రిటైరవగానే ఇల్లమ్మి రెండోదానికి పెండ్లిచేసి పంపి, మనిద్దరమూ, సురేఖా ఉందాము !"

సురేఖ తల్లి దీర్ఘంగా నిట్టూర్చి "ఇక దాని గతి అంతేనంటారా ?!"

"ఆఁ! అంతే! అయినా దానికేం తక్కువ? హాయిగా ఉద్యోగం చేసుకుంటున్నది."

తలిదండ్రుల ఈ సంభాషను విని, సురేఖ గిరుక్కున వెనుదిరిగిపోయింది. బజారంతా

స్వయంవరం

దిక్కుతోచని పిచ్చిదానిలా తిరిగింది. ఆఖరుకు ఒక మెడికల్ షాపులో నిద్రమాత్రలు కొనుక్కుని ఇంటికి వచ్చింది.

రాత్రి పది గంటలకు నిద్రమాత్రలన్నీ మింగి, మంచంమీద పడుకుని పరమేశ్వరునకు నమస్కరిస్తూ, "ప్రభూ! నా తలిదండ్రుల మహాపాపాన్ని క్షమించు!" అని శాశ్వతంగా నిద్రపోయింది సురేఖ...

గిరిజ కథను ఎన్నిసార్లు చదివినా, ఆఖరుకు వచ్చేప్పటికి, మొదటిసారి చదివినదానికంటె ఇంకా ఎక్కువగా సంధ్యకు దుఃఖం వస్తున్నది.

కన్నులనుండి నీరు కారుతూవుండగా, సంధ్య ఆవేదనను చెందింది.

గిరిజా! ఎంత షాక్ తిన్నావే? ఎంత అన్యాయపు సంఘటనను ఎదుర్కున్నావే? గిరిజా! నీకు రెండో పెండ్లి సంబంధం వచ్చిందా? దానిని నీ తల్లిదండ్రీ చెడకొట్టారా?

గిరిజా! నేను రాత్రి హాయిగా నిద్రపోతుంటే, నీవు ఆత్మహత్య చేసుకుందామని సీరియస్‌గా ఆలోచించావా? ఎంత ప్రమాదం తప్పిందే? అయితే నీవా రెండో పెండ్లి సంబంధం చేసుకుందాం అనుకున్నావా? ఈ సంగతులే నాకు చెప్పలేదేమే?

అయితే నీవు రాసింది కథ కాదు! ఆత్మకథ! నిజజీవితం! భగవంతునిచేతా, మానవునిచేతా చిన్నచూపు చూడబడిన అభాగ్యురాలి కథ! ఇది మహత్తరమైన ఇతివృత్తం. ఇది పుట్టింది కేవలం కథలు వ్రాసి, డబ్బులు సంపాదించుకుందాం అన్న, చదువుకున్న అమ్మాయి మస్తిష్కంలో గాదు! అయినవాళ్ల ద్రోహానికే బలియైన ఒక అనాధ హృదయంలో పుట్టిన కథ ఈ కథ. మహత్తరంగా ఉన్నా, ఏదో లోపం కొట్టవచ్చినట్లు కనబడుతున్నది.

ఒక అనాధ, అయినవాళ్ల ద్రోహానికి బలియై, అలా నశించిపోవలసిందేనా? పల్లగా ఉన్న అందచందాలు లేని అమాయిక స్త్రీ దుఃఖంతో అలమటించి, అంతరించిపోవలసిందేనా? ఇక మానవత్వం ఎక్కడ? దుఃఖ భూయిష్టమైన ఈ ప్రపంచంలో దుఃఖితులకు ఆశాకిరణం లేదా? వారిని ఆదరించి, కన్నీళ్ళు తుడిచే మహామనీషులు లేరా? లేకున్నా, ఆ అనాధ ఏంచేయాలి? బ్రతుకన్నది నిరంతర పోరాటం! ఆ పోరాటంలో ఆమె ఓడిపోక తప్పదా?

ఊహు! పోరాడాలి! పరిస్థితులకు బానిసలు కారాదు. మానవుడిలో దానవత్వమే కాదు. మానవత్వం, దైవత్వంకూడా ఉన్నాయి! ఒకనాటికీ పరిస్థితులకు బానిస కారాదు. ఆ సందేశాన్నే కథ ద్వారా ఇస్తే, అది, ఒక ఉన్నత కళాఖండం అవుతుంది.

అవును. గిరిజ కథలో అద్భుతమైన ఇతివృత్తం వుంది మరి అది మంచి కథ కావాలంటే ఏం చేయాలి? ప్రపంచంలోని దుఃఖాన్ని వున్నదున్నట్లు చిత్రిస్తే అది ఒక

ఫోటోగ్రాఫ్ అవుతుంది. కానీ, మంచి చిత్రం అవుతుందా ?

ఇలా ఆలోచిస్తూవుంటే సంధ్యకు మెరుపులా ఒక ఆలోచన వచ్చింది. పెన్ తీసుకుని ఆఖరు పేరాని కొట్టివేసింది. దానిబదులు ఇలా వ్రాసింది.

''రాత్రి పదిగంటల దాకా సురేఖ పిచ్చిగా బజార్లన్నీ తిరిగింది. ఎట్టకేలకూ యింటికి తిరిగివచ్చింది. ఆమెకు తల్లి తండ్రి ముఖాలను చూడాలంటే భయంవేసింది. నిశ్శబ్దంగా వెళ్ళి తన గదిలో పడుకుని తెల్లవార్లూ ఆలోచించింది. ఆఖరుకు ఒక నిర్ణయానికి వచ్చింది.

సురేఖ తెల్లవారగనే లేచి ఒక్కగా టాయ్‌లెట్ అయి, సామాన్యపు దుస్తులను ధరించి రెండో పెండ్లికుమారుని ఇంటికి వెళ్ళింది అతని పేరు విజ్ఞానకుమార్.

విజ్ఞానకుమార్ సురేఖను సంభ్రమంగా ఆహ్వానించి ఆశీనురాల్ని చేసి ''ఎవరు మీరు ?'' అన్నట్లు చూశాడు. అక్కడే వున్న విజ్ఞానకుమార్ ఇద్దరు మొగపిల్లలను, ఒక ఆడపిల్లను తన దగ్గరగా తీసుకుని వారిని ముద్దుచేస్తూ ''నేను సాంబశివరావు కుమార్తెను. సురేఖను !'' అన్నది.

విజ్ఞానకుమార్ ఆనందంగా ఆమె వంక చూసి, ''మీ రాకవల్ల మా ఇల్లు పావనం అయింది. మీరు నా సంబంధాన్ని అంగీకరించలేదని విని బాధపడ్డాను. మీరు చాలా మంచివారనీ, మీ హృదయం అమృతతుల్యం అనీ విని తల్లిలేని బిడ్డలను తల్లి హోదాలో ఆదరిస్తారనుకున్నాను. మీరు మా ఇంటికి రావడంతో నా ఆశలు మళ్ళీ చిగురుస్తున్నాయి.''

''విజ్ఞానకుమార్‌గారూ ! నేను కష్టాలు ఎవిచూసినదానిని. కష్టాలు మానవుని హృదయానికి పదును పెడుతాయి. సుఖాలు దాన్ని నిద్రపుచ్చుతాయి. అందచందాలులేని నన్ను వివాహం చేసుకోవడానికి సిద్ధమైన మీకు నా జోహారులు. అయితే చిన్నమనవి. నేను ఆరువందలు సంపాదిస్తున్నాను. మీకు ముగ్గురి పిల్లల బాధ్యతవలె నాకు తలిదండ్రుల బాధ్యతలు వున్నాయి. నేను వారికి నెలకు మూడువందలు ఇస్తే మీకు అభ్యంతరం వుంటుందా ?''

''మీ బాధ్యతలే నా బాధ్యతలు'' అన్నాడు విజ్ఞానకుమార్.

ఒక గంటదాకా వారు వారి భవిష్యత్కార్యక్రమాన్ని చర్చించుకున్నారు. ఆ తరువాత రిజిస్ట్రారు ఆఫీసు కెళ్ళి భార్యాభర్తలు అయ్యారు.

సాయంకాలం నాల్గుగంటలకు సురేఖ, విజ్ఞానకుమార్‌లు సాంబశివరావు దంపతుల ఆశీర్వచనానికొచ్చారు.

వాళ్ళిద్దర్నీ చూడగానే సాంబశివరావు పండ్లు పటపట కొరుకుతూ సురేఖను తిట్టాడు. సాంబశివరావును ఓపిక వున్నంతవరకూ తిట్టనిచ్చి సురేఖ అన్నది ''నాన్నా ! మీ అల్లుడుగారు చాలా విశాలహృదయులు. నా జీతంలో ప్రతినెలా మీకు మూడువందల రూపాయలు ఇమ్మని అన్నారు. సరేనన్నాను.''

స్వయంవరం

ఆ మాటలతో సాంబశివరావు ముఖం వెలవెల పోయింది. అయినా వెంటనే తేరుకుని ''రా నాయనా ! రా అమ్మా !'' అంటూ వారిని సాదరంగా లోపలికి తీసుకువెళ్తూ ''ఏమే ! ఏంటలా చూస్తావు ? ముందు గది సర్దించి పట్టెమంచంవేసి అలంకరించు. ఈనాడే శోభనం !'' అన్నాడు.

సురేఖ సిగ్గుతో తల దించుకోగా విజ్ఞానకుమార్ క్రీగంట సురేఖను చూశాడు.''

సవరించిన కథను ఒకటికి రెండుసార్లు చదువుకుంది సంధ్య. ఆమెకు నచ్చింది. గిరిజ అభ్యర్థన ప్రకారం కథను చింపివేయాలని అనుకున్నా చింపడానికి బుద్ధికాలేదు.

సంధ్య ఆఫీసు అంతా వెతికి ఒక పాత వార పత్రికను చిక్కించుకుంది. ఒక కవర్‌ను తీసుకొని అందులో కథను పెట్టి ఎడ్రెస్ వ్రాసి, స్టాంపులు అతికించి తన అప్లికేషన్ కవర్‌ను జతచేసి జవానుకి ఇచ్చింది పోస్ట్‌చేయమని.

కథ పడితే గిరిజ రచయిత్రి అవుతుంది. కాకుంటే గిరిజ అనుకుంటుంది — తన కథ అగ్నిహోత్రానికి ఆహుతి అయిందని — అని అనుకుంది సంధ్య.

సంధ్య గడియారం చూసుకున్నది. ఖచ్చితంగా ఐదుగంటలు అయ్యింది. సంధ్య చివాలునలేచి ఆఫీసు దొడ్డి వాకిట్లోకి వచ్చి రిక్షా చేసుకుని బయలుదేరింది. జూట్ మిల్లు దగ్గర రిక్షా దిగి, డబ్బులు ఇచ్చి రిక్షాను పంపివేసింది.

అక్కడినుండి స్టేషన్‌కు నడవడం మొదలెట్టింది సంధ్య. లెవల్ క్రాసింగ్ దాటుతుంటే హరికృష్ణ కనిపించలేదు. లెవల్ క్రాసింగ్ దాటి యాభై గజాలు నడిచాక దూరంగా ఎదురెండలో గాలికి ఎగురుతున్న క్రాపుతో, సైకిల్ త్రొక్కుకుంటూ వస్తున్నాడు హరికృష్ణ. సంధ్య హృదయం గంతులువేసింది. హరికృష్ణ వైపే సంధ్య చూస్తుంటే చటుక్కున సంధ్యను చూశాడు హరికృష్ణ. బాలన్సు తప్పినట్లు హరికృష్ణ సైకిల్ హేండిల్ వణికింది. హరికృష్ణ సైకిల్ దాటిపోయింది. పదిగజాలు నడిచి సంధ్య వెనక్కుతిరిగి చూసింది. హరికృష్ణ హేండిల్ వణుకుతునే వుంది. అయినా సైకిల్ మీద నుండి వెనక్కుతిరిగి చూశాడు. వెనక్కుతిరిగి చూడ్డంతో ఇంకా బాలన్స్ తప్పింది. సైకిల్ క్రిందపడ్డది. హరికృష్ణ సైకిల్ మీద నుండి దూరంగా దూకాడు.

సంధ్య కిసుక్కున నవ్వుకుని తల త్రిప్పకొని నడిచిపోతూవున్నది. సంధ్య ఎదురుగా చూస్తూ వున్నా ఆమె ఆరవ ఇంద్రియము తల వెనుక నుండి చూస్తూ క్రిందపడ్డ సైకిలును పైకి ఎత్తుకొని, దాన్ని పట్టుకొని తనవంకే చూస్తూన్న హరికృష్ణను గమనిస్తున్నది.

థాంక్‌గాడ్ ! ఎట్ లాస్ట్ హరికృష్ణ సైకిల్ హేజ్ లాస్ట్ ఇట్స్ బాలెన్స్ అనుకుంది సంధ్య.

6

హరికృష్ణ సైకిలును లేవదీసి పట్టుకున్నాడు హేండిల్ వంకరపోయింది. ఆ సంగతిని అట్టే పట్టించుకోకుండా అలా రోడ్డున వెళ్ళిపోయే 'బ్యూటీ' వంక చూస్తూ వున్నాడు — మళ్ళీ ఇంకోసారి వెనక్కుతిరిగి చూస్తుందేమోనని. కానీ అలాంటిదేం జరుగలేదు. రెండు నిముషాల తరువాత 'బ్యూటీ' ట్రాఫిక్‌లో కలిసిపోయింది.

హరికృష్ణ దీర్ఘంగా నిట్టూరుస్తూ సైకిలును మెల్లగా నడిపించుకొని రోడ్డు ప్రక్కన వున్న కరెంటు స్తంభానికి ముందు చక్రాన్ని ఆనించి హేండిల్ వంపును తీశాడు. సైకిలును నడిపించుకొనిపోతూ ఆలోచనల్లో పడ్డాడు.

ఏమిటీ కో ఇన్సిడెన్సు ? అని తనలో తాను ప్రశ్నించుకున్నాడు.

ఇప్పటికి ఈ బ్యూటీ మూడుసార్లు తగిలింది. ఈ మూడుసార్లలోనే తనలో సంచలాన్ని కలిగిస్తున్నది. ఎవరీమె, వివాహితయా ? అవివాహితయా ? చూడబోతే ఇరవై ఏండ్ల వయస్సున్నది. విద్యావంతురాలులాగే కనిపిస్తున్నది.

మొదటిసారి ఈమె పెండ్లిచూపులకు విజయవాడ పోయేనాడు తగిలింది. బండికి గంట కొట్టగనే తను పరుగున వచ్చి చివరి కంపార్ట్‌మెంటులో ఎక్కాడు. ఎక్కి ఖాళీగావున్న సీట్‌లో కూర్చున్నాడు. అప్పడే కళ్ళు జిగేల్మని అన్నాయి. ఈ బ్యూటీ ఆ కంపార్ట్‌మెంటులో వుంది. తల వంచుకొని ఏదో మేగజైన్ చదువు కుంటున్నది. అప్పటికే ఇద్దరు రోమియోలు ఆమెను కళ్ళతో తినేస్తున్నారు. ఆమె మేగజైన్ చదువుకుంటున్నా కోపం ముఖంలో స్పష్టంగా కనిపించింది. ఇంతలో మరో సూట్‌వాలా వచ్చి ఆమెకు ఎదురుగా నిలబడి పోజులిస్తున్నాడు. వాళ్ళమీద తనకు కోపం వచ్చింది. ఆమె అందం మరోసారి చూడాలని ప్రోద్బలం చేసినా ఆ వెధవలవలె తనూ ఆమెను మిడిగ్రుడ్లుపెట్టి చూడడానికి అసహ్యం కలిగింది. పైగా తను పెళ్ళిచూపులకు వెళ్తున్నాడు. తను చూడబోయే పిల్ల ఇంతకన్నా అందంగానే వుంటుందేమోనని పించింది. ఏమైనా పెండ్లిచూపులకు వెళ్తూ దోవలో కనబడ్డ ఆడవాళ్ళను చూడడం బాడ్ మానర్సు అనిపించింది.

ఏమైనా ఈ ప్రాంతంలో ఆడపిల్లలు నాజూకుగా చలాకీగా కనిపించారు. తను చూడబోయే పిల్ల ఎంత అందంగా వుంటుందో



కో-ఆప్టెక్స్ మీ శైలికి భావప్రకాశన

కో-ఆప్టెక్సు

హాండ్‌లూమ్

తప్పుకుంటూ ఈ బ్యూటీని ఇక చూడగూడదని నిర్ణయించుకున్నాడు.

అయితే ఈ బ్యూటీ తన కళ్ళలో పడ్డాక పెండ్లిచూపుల పిల్ల అందం తేలిపోయింది. పెండ్లిచూపుల పిల్ల ముఖంలో కరుకుదనం, మొగరాయుడి లక్షణాలు గోచరించాయి. ఆ పిల్ల తనను చూసిన చూపులో ఏదో అసంతృప్తి, అయిష్టతా వున్నాయన్నట్లు తోచింది. ఏదో కాస్త అందగాడని తనను అంతా అనుకుంటారు గదా? అటువంటిది ఆ పిల్ల — రేపు కాబోయే మొగుడ్ని ఒక్కసారి చూసి తల వంచుకుంది. ఎందువల్ల? తన అందం ఆమెకు నచ్చలేదా? లేక కొంపతీసి ఇంకెవర్నైనా ప్రేమించిందా? ఇప్పుడు ఈ పెండ్లిచూపులతో ఇదే గొడవలు! తిరునాళ్ళలో రెండు తలకాయల మనుష్యుల ప్రదర్శన అనే మాజిక్ వుంటుంది. పావలో ముప్ఫైపైసలో టికెట్ వుంటుంది. టికెట్ తీసుకుని లోపలకు వెళ్తాం. తెర అడ్డం వుంటుంది. పది నిముషాలయ్యాక ఆ మెజిషియన్ వచ్చి 'చూడండి బాబూ! రెండు తలకాయల మనిషి!' అని తెర తీసి రెండు క్షణాలు చూడనిచ్చి మళ్ళీ తెర వేసి వెళ్ళిపోతాడు. తెర లోపల రెండు తలకాయల మనిషి వున్నట్లే వుంటుంది. కానీ, రెండు తలకాయల మనిషి వుంటం అసంభవం అని మనకు తెలుసు. అయినా రెండు తలకాయల మనిషిని చూసినట్లే భ్రమ కలుగుతుంది.

ఈ పెండ్లిచూపుల తంతు **గూడా** ఇంతే! ఎటువంటి ఆడపిల్లకూ **ఫుల్**గా మేకప్‌గొట్టి సినిమా స్టారులాగా అలంకరించి, రెండు తలకాయల మనిషి మేజిక్‌లాగే ఇలా రెండు క్షణాలు చూపించి అలా తీసుకెళ్తారు. ఇక తేల్చి చెప్పమంటారు. ఏం చెప్పాలి?

నచ్చలేదు! అన్నాం అనుకో! వెంటనే ముడివేస్తారు. ఇక ఆ అమ్మాయి గండాగొండియైనా మెంటల్ కేస్ అయినా, భగ్నప్రేమికురాలై బిడ్డ తల్లి ఐనా (బిడ్డ ఏ అనాధాశ్రమంలోనో వుండొచ్చు) **ఆఖరుకు** నక్సలైట్ అయినా **వేషధారణబట్టి**, బలవంతపు సిగ్గునుబట్టి **ఆమెను** భారతనారి అనుకోవాల్సిందే! ఆ తరువాత జీవితాంతం ఏడ్వాల్సిందే!

మరేం చేయాలి? ఒక పిల్లను ప్రేమిస్తే? ప్చ్! 'ఇది ఇండియారా నాయనా! అమెరికా కాదు' అంటారు. బొత్తిగా **ఈ** దేశపు ఆడపిల్లలు అన్‌సివిలైజ్డ్! నిన్ను అర్థంచేసుకునేదాకా నాతో తిరుగు **అమ్మాయ్** అంటే ఆ తర్వాత నా గతేంటి? నేను నీకు అర్థంకాకపోతే అంటుంది. అదీ నిజమే! మరేం చేయాలి! వచ్చినట్లు వచ్చిన సంబంధాలలోనే పెండ్లిచూపులు చూసుకోవాలి. అందుకనే పెండ్లిచూపులలో తను వెయ్యి కళ్ళతో పిల్లను చూడాలని నిర్ణయించుకున్నాడు. అందుకనే వెయ్యి కళ్ళతో చూశాడు. చూశాడు గనుకనే ఆ పిల్ల రహస్యం బయటపడిపోయింది. ఆ పిల్ల **పూల** జడ ప్రక్కన మెడమీద చెమటపట్టి ధారలుగా **పూసుకున్న** మాక్స్‌ఫాక్టర్ క్రీం కరిగిపోయింది. తెల్లగా చెమట, ధారగా కారిపోయిన ప్రదేశం నల్లగా, చుట్టుప్రక్కల తెల్లగా కనిపించింది.

గుడ్‌నెస్! నల్లపిల్లకు రంగుకొట్టి తన ముందు కూర్చోబెట్టారన్నమాట! అందుకే గాబోలు తన ప్రాణంతీసి 'నాలుగుగంటల బండికి రండి, ఆరుగంటలకు పెండ్లిచూపులు' అని చెప్పించారు. 'మర్నాడు సెలవుపెట్టి వస్తానయ్యా బాబూ' అంటే మర్నాడు బాగాలేదన్నారు. పుండరీకాక్షయ్య తంత్రం అంతా అర్థంఅయింది. పెండ్లిచూపులకు తనొక్కడే రావడంలోని డేంజర్ అర్థంఅయింది.

వెంటనే తిరిగి వచ్చేశాడు. పిల్ల నచ్చలేదని అమ్మతో చెప్పేశాడు. పాపం! అమ్మకు **ఆశాభంగం** అయింది. తన మీద వచ్చే కట్నం**తో** మల్లికకు పెండ్లి చేయాలని ఆమె సంకల్పం. కట్నం తీసుకోవడం తనకు ఇష్టంలేకున్నా అమ్మ మాట వినక తనకు తప్పదు. అమ్మ తనకోసం చేసిన త్యాగం, పడిన బాధ చూశాక అమ్మను సంతోషపెట్టడం మినహాగా ఇతర ఆశయాలు పెట్టుకోవడం భావ్యం గాదనిపించింది. అమ్మ ఒకటి రెండుసార్లు తనకు నచ్చజెప్పబోయింది, పుండరీకాక్షయ్య కూతురు సంబంధం నచ్చిందని చెప్పమని. కానీ, తను ససేమిరా అన్నాడు. —

ఆనాడే తను నిర్ణయించుకున్నాడు — కొన్నాళ్ళు ఆలస్యం అయినా ఆనాడు రైలులో కనబడిన బ్యూటీలాటి పిల్ల తగిలితేనే చేసుకోవాలి. పిల్లను చూడ్డానికి రా అన్నవాడి వెంటల్లా పోగూడదు. పిల్ల ఫోటో చూడాలి. రంగూ ఎత్తు వగైరాల మీద అమ్మ ద్వారా సరియైన సమాచారం రాబట్టాలి. బ్యూటీకి దగ్గరలో వున్నట్లు అనిపిస్తే అప్పుడు పెండ్లిచూపులకు పోవాలి. కానీయ్! కొన్నాళ్ళు ఆలశ్యం అవుతుంది అని తను నిర్ణయించుకున్నాడు.

నిన్న ఇదే సమయానికి బ్యూటీ యిక్కడే హఠాత్తుగా ఎదురైంది. రైలులో తను ఆమెను— కూర్చుని తల వంచుకునివుండగా చూశాడు. తను ఎలాగూ కాబోయే భార్య ఈ బ్యూటీలాగా వుండాలనుకున్నాడు గనుక, ఈమెను చూడాలనిపించి చూశాడు. ఆమె గూడా తన వంక చూడడం**తో** చప్పున చూపులు తిప్పుకోక తప్పలేదు. బ్యూటీ నిజంగా బ్యూటిఫుల్‌గా వుంది అనుకున్నాడు. ఎత్తు, లావు, నడక, జడ, డ్రస్, ఎండ్ మేకప్ ఫైన్‌గా వున్నాయి.

బ్యూటీకి ఎంత ధైర్యం! **ఈరోజు** తన వంక చూసింది. చాలాసేపు చూసింది. తనూ చూశాడు. చూపులు తిప్పుకుంటుందేమో అనుకుంటే తిప్పుకోలేదు. ఆమెకులేని భయం తన కెందుకని తనూ స్టెడీగా చూశాడు.

ఇంతలో తను దాటిపోయాడు. అయినా వెనకకు తిరిగి చూశాడు. గుడ్‌గాడ్! ఆమె తిరిగి చూసింది. అంతే, తను ఆశ్చర్యంగా వుంటే సైకిల్ పడిపోయింది.

ఆమె మొట్టమొదటిసారిగా నిన్న చూసింది. ఈరోజు చూసింది. అంతసేపు తనవంక చూడడంతో ఆమె అయిడియా ఏమై ఉంటుంది? తను ఆమెను అప్రీషియేట్ చేసినట్లుగా ఆమె తననూ అప్రీషియేట్ చేసిందా? అంతే అయి ఉండాలి!

ఇంతకీ ఆమెకు పెండ్లి అయిందా కాలేదా? మెడలో ఒక గొలుసు వుంది. కాని, గొలుసు పూర్తిగా కనబడలేదు. గొలుసు అడుగుభాగం రవికెలోకిపోయింది. ఆ అడుగుభాగంలో మంగళ సూత్రాలున్నాయా? లేక లాకెట్టా? ఎలా తేలుతుంది? తేలితీరాలి! తేలకుంటే, ఆ బ్యూటీ యందు, తన యాటిట్యూడ్, ఏంటో ఎలా నిర్ణయించుకోవాలి?...

ఓయస్! **టాస్** వేయాలి! టాస్ వేస్తే తెలుస్తుందా? చూదాం!

అనుకుని హరికృష్ణ జేబులో చేయిపెట్టి ఒక నాణేన్ని తీశాడు. అది ఒక అర్ధరూపాయి. హరికృష్ణ తనలో అనుకున్నాడు. మూడు సింహాలు వస్తే, మంగళ**సూత్రాలు**! లేకుంటే, **లాకెట్** — అని **అర్ధరూపాయి** బిళ్లను గాలిలో ఎగురవేశాడు. చటుక్కున పట్టుకున్నాడు. చేయి తెరిచి చూశాడు. మూడు సింహాలు వచ్చాయి — వెక్కిరిస్తున్నట్లుగా.

హరికృష్ణ నీరుగారిపోయాడు.

ఛీ! ఛీ! బజార్లో చూసిన పిల్లను గురించి ఆలోచించడం, బుద్ధితక్కువ అని అనుకున్నాడు. అర్ధరూపాయి జేబులో వేసుకుని సైకిల్ ఎక్కి ఇంటికి బయలుదేరాడు.

హరికృష్ణ ఇంట్లోకి రాగానే, మల్లిక చెంబుతో నీళ్ళు తెచ్చి గడపదగ్గర పెట్టి, తలుపు పైన తుండుగుడ్డను వేసింది. హరికృష్ణ సైకిలును లోపలపెట్టి కాళ్ళూ, చేతులూ ముఖమూ కడుక్కుని, తుండుగుడ్డ**తో** **ముఖం** తుడుచుకుంటూ వచ్చి కుర్చీ**లో** కూర్చున్నాడు.

"అన్నయ్యా! అప్లికేషన్ ఫారంలో కొన్ని ప్రశ్నలు తెలీలేదు!"

"తొందరేం మల్లికా? ఇంకా చాలా టైం ఉందిగదా?"

"**ఉందనుకో! మొన్నటిదాకా,** నేను ఉద్యోగం చేయనంటే, చెయ్యి చెయ్యి అని పోరుపెట్టావు. తీరా అప్లికేషన్‌ఫాం చిక్కి, నేను ఉద్యోగం చేస్తానంటే నీకు ఇంట్రెస్టు పోయింది!"

"ఇంట్రెస్టు పోలేదు! నీ ఇంట్రెస్టు ఎంత ఉందా, అని చూస్తున్నాను!"

"నేను నిజంగా ఉద్యోగం చేస్తానన్నయ్యా!"

"ఇన్నాళ్ళూ నేను చెబితే వినలేదుగాని, నిన్నెవరో ఓ అమ్మాయి వచ్చి చెప్పిందని, ఉద్యోగం చేస్తానంటున్నావు. రేపో మాపో అమ్మగారొచ్చి, అయ్యో నా తల్లీ! ఉద్యోగం చేస్తావటే అంటే, మానుకోవన్న గ్యారంటీ ఏమిటి? అనవసరంగా ఎగ్జామినేషన్ ఫీజు వేస్టు!"

ఇంతలో భ్రమరాంబ ప్లేటులో దిబ్బట్టు, గ్లాసులో నీళ్ళు పట్టుకొచ్చి టేబుల్‌మీద పెట్టింది

"హా! హా! దిబ్బట్టు! ఎన్నాళ్ళకు చేశావమ్మా దిబ్బట్టు!"

"ఎంత భాగ్యంరా! కావాలంటే వరుసగా కొన్నాళ్ళు చేస్తాను. మళ్ళీ బోర్ కొట్టిం

స్వయంవరం

దంటావు!". మల్లిక గునుస్తూ అన్నది "చూడమ్మా! అన్నయ్య అప్లికేషన్ పూర్తిచేసి పెట్టమంటే ?"

"ఏరా? ఇన్నాళ్ళ ఉద్యోగం చెయ్యమవి, దాన్ని వేపుకుని తింటివి. తీరా అది అప్లికేషన్ సంపాదించుకునివస్తే, సాయం చెయ్యనంటా వేమిట్రా ?"

"అప్లికేషన్ పూర్తిచెయ్యలేని ఈ ముఖానికి ఉద్యోగం ఏం వస్తుంది ?" అన్నాడు హరికృష్ణ రొట్టెముక్కను చట్నీలో ముంచి నోట్లో పెట్టుకుంటూ.

మల్లికకు ఉక్రోషం వచ్చింది. "అప్లికేషన్ పెట్టుకోవడం చేతగాకకాదు. అదేం బ్రహ్మ విద్యా ?"

"అయితే పూర్తిచెయ్!"

"తప్పులు బోతాయేమో ? ఫారాలు చెడిపోతా యనిగాని !"

"చెడిపోతే ఇంకో సెట్ తెస్తాను మల్లికా! కాస్త బుర్ర ఉపయోగించు. అందులోని ప్రశ్నలను చదువు. సమాధానాలు రాయి. దట్సాల్! చదువులేని ఆడపిల్ల నా మొగుడికి ఉత్తరం రాసిపెట్టు బాబూ అన్నదట వెనకటి కొకతె. రేపు పెళ్లి చేసినా మీ యాయనకు లౌ లెటర్ డిక్టేట్ చేయమంటావా ఏంటి కొంపతీసి ?"

"అమ్మా! చూడమ్మా! ఫారం రాసిపెట్ట మంటే ఏమంటున్నాడో ?"

"ఒరే హరీ! ఇంత పెంకితనమైతే ఎలారా? కాస్త ఆ అప్లికేషన్ ఏంటో పూర్తిచేసి పెట్టరాదట్రా ?" అంటూ భ్రమరాంబ లోపలి కెళ్లింది.

"ఇదిగో, ఇల్లా సపోర్టు చేసే దాన్ని నెత్తిమీదకు తెచ్చారు. ఈ ఊళ్ళల్లో చూడు, ఆడపిల్లలు మొగాళ్ళకంటె ఎంటరిగా సినిమాల కెళ్తున్నారు. ఉద్యోగాలు చేస్తున్నారు. మగాడితో సమానంగా అన్నింటిలోనూ వుంటున్నారు. మల్లికా! అప్లికేషన్ తీసుకో. అన్ని ప్రశ్నలకూ సమాధానం రాయి. తెలినివి అడుగు. అంతేగాని, రాణిగారిలాగా కూచుని మొత్తం నేనే పూర్తిచేసిపెడ్తే పోస్టులో పారేయడంకాదు. ఆс! అయినా నీవేం ఉద్యోగం చెయ్యగలవులే. అప్లికేషన్ పూర్తిచెయ్యలేనిదానవు ఉద్యోగం ఏం చేయగలవు? రేపు ఆఫీసులలో పెద్ద పెద్ద ఫారాలుంటాయి. పెద్ద పెద్ద చిట్టాలుంటాయి. ఆనాడు నీకెవడు చేసిపెడ్తాడు ? ఏదో సందేహాలు తీర్చడం అయితే ఎవరివల్లనైనా అవుతుందిగాని, నేను షోగ్గా చీరలు ధరించి ఆఫీసు కెళ్తాను కానీ నాకు పనేం తెలీదంటే నవ్వుతారు" అన్నాడు హరికృష్ణ రొట్టెముక్కలను నడుమ నడుమ నములుతూ.

మల్లికకు కోపం వచ్చింది. సర్రున డ్రాయర్ లాగి అప్లికేషన్ ఫాం తీసి, పాడ్ పైన పెట్టుకొని పెన్ తీసి అప్లికేషన్ ఫాంను పూర్తిచేయాలని కూర్చుంది. అయినా ఏంటో చేతులు వణికాయి.

హరికృష్ణ విలాసంగా రొట్టె తింటూ నవ్వుతూ చూస్తున్నాడు మల్లిక వంక.

మల్లిక అప్లికేషన్ ఫాం వంక చూసింది. మళ్లీ ఏదో ఆలోచనలో పడింది. ఏదో వ్రాయబోయింది. తప్పు అవుతుందేమోనని సందేహించింది. మళ్లీ ఆలోచించింది.

''మొట్టమొదట 'సేక్స్' అని వుంది!'' అన్నది మల్లిక పెద్దగా అడిగినట్లు కాకుండా.

''సేక్స్? బి. ఏ. దాకా చదివావు. అలాంటి మాట ఎక్కడా తగల్లేదా అమ్మా?'' అన్నాడు హరికృష్ణ చాలా సానుభూతి చూపుతున్నట్లుగా.

''సేక్స్ అంటే పేరు! మాకు మూడో క్లాసులోనే ఆ మాట తగిలింది. నీకు తగల్లేదా అన్నయ్యా?'' అన్నది మల్లిక కొంటెగా.

''నాకూ తగిలింది. మరి తెలిస్తే ఎందుకడిగావు?''

''ఊర్కే సేక్స్ అని రాస్తే ఎట్లా? ఎవరి పేరు కావాలి వాళ్ళకు?''

''మీ యాయన పేరు కావాలి, రాయి.''

''అమ్మా!''

''ఏంటే?'' అంటూ భ్రమరాంబ ముందు గదిలో కొచ్చింది.

''చూడమ్మా అన్నయ్య! అప్లికేషన్



1979 లో విడుదలైన తెలుగు చిత్రాలు

చిత్రం	సంగీతం	దర్శకత్వం
వెయ్యేత్తి జైకొట్టు	జె. వి. రాఘవులు	కొమ్మినేని
ఊర్వశీ నీవే నా ప్రేయసి	ఇళయరాజా	శ్రీధర్
ఇల్లాలి ముచ్చట్లు	చక్రవర్తి	ఎం. ఎస్. కోటారెడ్డి
జూదగాడు	చక్రవర్తి	వి. మధుసూదనరావు
కల్యాణి	రమేష్‌నాయుడు	దాసరి నారాయణరావు
గంధర్వకన్య	విజయా కృష్ణమూర్తి	బి. విఠలాచార్య
కుడి ఎడమైతే	రమేష్‌నాయుడు	టి. ఎల్. వి. ప్రసాద్
తూర్పు వెళ్లే రైలు	ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం	బాపు
టైగర్	సత్యం	నందమూరి రమేష్
నా ఇల్లు — నా వాళ్ళు	జె. వి. రాఘవులు	రాజాచంద్ర
కొత్త కోడలు	సత్యం	కె. హేమాంబరధరరావు
కోతలరాయుడు	చక్రవర్తి	కె. వాసు
భువనేశ్వరి	సత్యం	ఎం. మల్లికార్జునరావు
రంగూన్ రౌడీ	జె. వి. రాఘవులు	దాసరి నారాయణరావు
శ్రీ తిరుపతి వెంకటేశ్వర కళ్యాణం	పెండ్యాల	ఎన్. టి. రామారావు
మండే గుండెలు	కె. వి. మహదేవన్	బాపయ్య
రా రా కృష్ణయ్య	ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం	యోగి
ముద్దు ముచ్చట	చక్రవర్తి	కె. వాసు
ముత్తయిదువ	కె. వి. మహదేవన్	ఎ. సి. త్రిలోక్‌చందర్
శంఖుతీర్థం	చక్రవర్తి	విజయనిర్మల
గోరింటాకు	కె. వి. మహదేవన్	దాసరి నారాయణరావు
పవిత్ర ప్రేమ	ఎస్. రాజేశ్వరరావు	డి. ఎస్. ప్రకాశరావు
మా ఊరి దేవత	చక్రవర్తి	గిరిధర్
గుప్పెడు మనసు	ఎం. ఎస్. విశ్వనాథం	కె. బాలచందర్
అమ్మ ఎవరికైనా అమ్మ	ఇళయరాజా	ఆర్. త్యాగరాజన్
రతీ మన్మధ	సత్యం	పోలవరపు బ్రహ్మానందరావు
బుర్రిపాలెం బుల్లోడు	చక్రవర్తి	బీరం మస్తాన్‌రావు
నిండు నూరేళ్ళు	చక్రవర్తి	కె. రాఘవేంద్రరావు
శృంగార రాముడు	కె. వి. మహదేవన్	కె. శంకర్
అల్లరి వయసు	జె. వి. రాఘవులు	జగపతి రాజశేఖర్
నీడ	రమేష్‌నాయుడు	దాసరి నారాయణరావు
యుగంధర్	ఇళయరాజా	కె. ఎస్. ఆర్. దాస్
కెప్టెన్ కృష్ణ	ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం	కె. ఎస్. ఆర్. దాస్
గాలివాన	పెండ్యాల	ఆదిరాజు ఆనందమోహన్
షోకిల్లారాయుడు	చక్రవర్తి	ఎస్. డి. లాల్
దశ తిరిగింది	సత్యం	కట్టా సుబ్బారావు
సీతే రాముడైతే	సత్యం	బోయిన సుబ్బారావు
ప్రియబాంధవి	పెండ్యాల	దొరై
బొట్టు — కాటుక	చక్రవర్తి	దుర్గా నాగేశ్వరరావు
శ్రీ వినాయక విజయం	ఎస్. రాజేశ్వరరావు	కమలాకర కామేశ్వరరావు
సమాజానికి సవాల్	మహదేవన్	ఎస్. పి. రాజారాం
మా ఊరి మారుతి	సత్యం	పి. శేఖర్
మంగళ తోరణాలు	రమేష్‌నాయుడు	సింగీతం శ్రీనివాసరావు

[సేకరణ : జి. వి. జి]

ప్రేమలత

"సృష్టి రహస్యాలు" చిత్రం డైరెక్టర్ ప్రతాప్ స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో రామాక్షితాయ్ పిక్చర్స్ పై పేరున ఒక చిత్రాన్ని డిసెంబర్ 5 న నెల్లూరులో మొదలెట్టింది. కృష్ణమోహన్, లక్ష్మీకళ అనే కొత్త జోడీతో పాటు జగ్గయ్య, నూతన్ ప్రసాద్, ప్రసాద్‌బాబు, శ్రీరేఖ, శ్రీలక్ష్మి, లక్ష్మీచిత్ర, సుసుంగి, గరగ, ప్రభాకర్, గిరిజారాణి, పొట్టి వీరయ్య, జానకి, కె. రామిరెడ్డి పాల్గొంటున్నారు. కె. బి. కె. మోహన్ కథ రాశారు. ఆయనతో కలిసి పి. కె. రామిరెడ్డి, బ్రహ్మయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విజయ్ ఛాయాగ్రహణం, సత్యం సంగీతం, రంగారావు శిల్పం, జి. టి. ప్రసాద్ సహకార దర్శకత్వం నిర్వహిస్తున్నారు. ★

స్వయంవరం

పూర్తిచేయడానికి సాయం చేయడంలేదు సరిగదా వెక్కిరిస్తున్నాడు."

"ఒరేయ్, హరీ! ఇంకా పిల్లచేష్టలు వదలకుంటే ఎలారా? అదేదో కాస్త సాయం చేయరాదుట్రా?"

"చెయ్యొచ్చమ్మా! సాయం చెయ్యడం అంటే ఏమిటి? మొత్తం మొత్తం నెత్తినేసుకుని రాయడమా? అలా చేస్తే దీనికేం తెలుస్తుంది? రేపు ఎన్నో పుస్తకాలు చదవాలి, అర్థంచేసుకోవాలి. పరీక్షలు రాయాలి. వెధవ అప్లికేషన్ ఫారం పూర్తిచేసుకోలేకుంటే ఎలాగా? అందులో మొదట పేరు అని వుంది. అప్పుడే ఈమెగారికి సందేహం! ఎవరి పేరు? అని అడుగుతుంది. అప్లికేషన్ ఫాంలో ఎవరి పేరు రాయాలి? ఎవరికి ఉద్యోగం కావాలో వాళ్ళ పేరు రాయాలి. అంతేగాని, అమ్మ పేరు రాయాలా? అన్నయ్య పేరు రాయాలా? పనిమనిషి పేరు రాయాలా? అన్న సందేహాలు రావడం ఏమిటి?"

"ఇంతసేపు ఉపన్యాసం ఇవ్వకుంటె అదేంటో రాసిపెట్టగూడదట్రా?"

"కూడదు! రాయించాలి"

"ఫో! అసలు నేను ఉద్యోగానికి పోను" అంటూ మల్లిక విసురుగా పేడ్‌నూ, ఫారంను దూరంగా టేబుల్‌పైన పడేసింది.

"చాలా సంతోషం తల్లీ! నీ దయవలన ఒక మగివాడికి ఉద్యోగం చిక్కుతుంది. మరీ ఆడవాళ్ళు ఉద్యోగాలకు ఎగబడుతుంటే పాపం మగాళ్లకు ఉద్యోగాలు చిక్కడంలేదు. హాయిగా ఇంట్లో కూర్చుని, బి. ఎ. డిగ్రీ మెడకు తగిలించుకుని అంట్లు తోముకో!"

మల్లిక పేడ్‌నూ, అప్లికేషన్ ఫారాలను విసురుగా వళ్లోకి లాక్కుని, "నేనే పూర్తిచేస్తాను! తెలీనివి మా ఫ్రెండ్ నడుగుతాను. నువ్వేం చెప్పక్కర్లేదులే!" అన్నది కోపంగా

"బ్రతికించావు! బంగారుతల్లీ! మీ ఫ్రెండ్! ఆమెగూడా బి. ఎ. అన్నావు. నీకూ తోడుబోయిందేనా? నేమ్ అన్నదాని తరువాత 'ఫాదర్స్ నేమ్' అని ఉంటుంది. బహుశః మీ ఇద్దరికీ అనుమానం వస్తుందనుకుంటాను. 'ఫాదర్సునేమ్' అంటే, ఎవరి ఫాదర్స్‌నేమ్? ఉద్యోగం ఇచ్చేవాడి ఫాదర్స్‌నేమా? తీసుకునేవాడి ఫాదర్స్‌నేమా? అని"


ఆ మాటలతో మల్లిక పేడ్, అప్లికేషన్ ఫారమ్స్, పెన్‌నూ చేతబట్టుకొని లేచి కోపంతో ముందు గది దాటి లోపలికిపోయి ఒక మూలన కూర్చుని, అప్లికేషన్‌ఫాంను పరిశీలిస్తున్నది.

భ్రమరాంబ కాఫీ గ్లాసును తీసుకునివచ్చి, టేబిల్‌మీద పెడుతూ, "హరీ! అదేదో దానికి రాసిపెట్టగూడదట్రా? ఏడిపించకపోతే?" అన్నది.

[ఇంకా వుంది]


స్ట్రీమ్‌లైన్
అందంగాముస్తాబైన ఈమె
దుస్తుల చక్కదనానికి కీలకం
విలువగా డార్నింగ్ ఎంబ్రాయిడరీ, అప్లికోలకుగాను పేచ్-ఒ-మేటిక్,
డ్రాప్-ఫీడ్ మెకానిజంలు గల మిషను.
లాక్ చేసుకునేందుకు ఏర్పాటుతో, నగిషీ కలిగి, క్రోమ్ ప్లేట్‌తో
తయారైన ప్రత్యేకమైన డయల్-టైప్ స్టిచ్ రెగ్యులేటరు.
కుట్టు కునే భాగంపైన దీపపు కాంతి పడేట్టు మిషనులోనే ఏర్పాటు.
తేలికగా, త్వరితంగా ఉపయోగించుకొననిదాకి
వీలుగా ఓపెన్ టైపిషటల్ రేస్
బాబిన్‌ని తేలికగా బయటకు తీసేందుకు వీలుగాహింజ్
రకం స్లైడ్ ప్లేట్.
అయిదేళ్ళ గ్యారంటీ.
ఆసియాలోని అతి పెద్దవాటిలో ఒకటైన సమగ్ర కర్మాగారంలో
ఉత్పత్తి అయినది.
భారత దేశమంతటా వున్న డీలర్ల ద్వారా సర్వీసింగ్.
తేలిక వాయిదాల పద్ధతి పైన కూడా లభిస్తుంది,
ఉషా
అద్భుతమైన నాణ్యతకు ప్రతీక

కొత్తరకం పెళ్లి



రమాదేవి

పెళ్లిచూపుల తంతు ప్రారంభమయింది. 'ఈ సంబంధం చాల మంచిది మా గిరిజకు తప్పకుండా కుదిరేట్టు చూడు స్వామి' అని శాంతమ్మ దేవుడికి మొక్కుకుంది. కూతుర్ని కూడ దణ్ణం పెట్టుకోమంది.

హాలులో పెళ్లికొడుకు సురేష్, అతడి తల్లి, తండ్రి స్నేహితుడు ఆసీనులై వున్నారు. గిరిజ వచ్చి వాళ్ళ ముందు కూర్చుంది. పెళ్లికొడుకు తండ్రి, గిరిజ తండ్రి రఘురామయ్యతో, అతడి స్నేహితుడితో గిరిజ తమ్ముడు మాటాడుతున్నారు.

అయిదు నిముషాలు గడిచింది.

"అమ్మాయికి ఇన్‌కన్వీనియన్ట్‌గా వుంటే లోపలికి వెళ్లమనండి" అన్నాడు పెళ్లికొడుకు తండ్రి.

ఆయనకు మనస్సులోనే 'థాంక్స్' చెప్పుకుని, అక్కడినుంచి మెల్లిగా లోపలికి వెళ్లిపోయింది గిరిజ.

అసలు పెళ్లిచూపులకు కూర్చోనని తను వింత మొండిచేసి, చివరకు అమ్మ, నాన్న 'ఇదొక్కసారికే'నని బతిమాలితే ఒప్పుకొన్న విషయం తల్చుకుని, భారంగా నిట్టూర్చింది. 'ఈ సంబంధం కుదిర్తే సరే, లేకపోతే ఇంక పెళ్లిచూపులకు కూర్చోడమనేది లేదు.' అని మనస్సులోనే గట్టిగా నిర్ధారణ చేసుకుంది గిరిజ.

"హాయిగా ప్రేమించి పెళ్లి చేసుకుంటే వింతసుఖం. ఈ పెళ్లిచూపులు, ఒక్కొక్కసారి పాతిక రూపాయల ఖర్చు తప్పేవి. పైగా కానీ కట్నం వుండదు. 'తంతే బూరెల బుట్టలో పడ్డట్టు' వుండాలి గాని; మరి యే బుట్టలోనన్నా పడితే జీవితం అవమానాల పాలవుతుంది. హు! అలాటి అవకాశము, ధైర్యం రెండు లేవు. కనుక నీళ్ళు వదులుకోవచ్చు. ప్రతిసారి పెళ్లిచూపులు జరగడము, వాళ్ళు పలురకాల ఫలహారాలు తిని వెళ్లడము, 'పిల్ల మాకు నచ్చలేదనో', 'జాతకాలు కుదరలేదనో,' 'మా అబ్బాయి ఇప్పుడల్లా పెళ్లి చేసుకోడనో' ఏదో కుంటిసాకు చెప్పి, 'నో' అనడం అలవాటేకదా" అనుకుంది విరక్తిగా గిరిజ ఓ అయిదారు పెళ్లిచూపులు జరిగిన అనుభవంతో.

*   *   *

ఆ రోజు ప్రొద్దున్నే లేచి; మొహం కడుక్కుని, తుడుచుకుంటూ హాలులోకి వచ్చింది గిరిజ.

ఫోన్ మ్రోగింది.

రిసీవర్ అందుకుని, అవతలి గొంతు తన పేరు చెప్పగానే వులిక్కిపడి, నాన్నగార్ని పిలవడానికి వెళ్ళింది. రఘురామయ్య గబ

గబా వచ్చి, "హలో! నమస్కారమండీ. ఆ! నేనే మాట్లాడుతున్నా. ఆ, ఆ, నిజంగానా? చాల సంతోషమండీ. ఆ... రండి తప్పక రండి చాల థాంక్స్. నమస్కారమండీ." అని ఫోన్ పెట్టేసి గబగబా వంటింట్లోకి వెళ్ళి, "శాంతా! మొన్న వచ్చి వెళ్ళిన పెళ్ళి వాళ్ళకు మన అమ్మాయి నచ్చిందట. మిగతా విషయాలు అన్నీ మాట్లాడడానికి రేపు సాయంకాలం నాలుగు గంటలకు వస్తారట" అని గుక్క తిప్పుకోకుండా చెప్పేశారు.

ఇద్దరూ ఎంతో సంబరపడ్డారు. నిజం చెప్పాలంటే ఆ వార్త విన్న గిరిజ కూడ చాల సంతోషపడింది, ఇక పెళ్ళిచూపు లుండవు కదా అని. పాపం! పెళ్ళిచూపులకు కూర్చుని, కూర్చుని ఆమె ప్రాణం విసిగి పోయింది కాబోలు.

శాంతమ్మ కూతుర్ని పెళ్ళి కూతుర్ని చేసింది. తలంటుపోసి, క్రొత్త చీర కట్టబెట్టింది. పప్పు, పాయసం వండి, పండగ చేసింది. ఆమె ఆనందానికి హద్దు లేకపోయింది. ఇక తమ్ముడు, చెల్లెలు పరిహాస మాడుతుంటే, గిరిజకు నిజంగా సిగ్గు ముంచుకొచ్చింది. పెళ్ళంటే నిజంగా ఇంత ఆనందంగా ఉంటుందని ఆమె వూహించుకోలేదు. పైగా సంబంధాలు చూసి, చూసి విసిగిపోయారేమో, ఈ సంబంధం కుదిరిందనేటప్పటికి ఇల్లు పెళ్ళిల్లులాగ మారిపోయింది.

చెల్లెలు అప్పుడే ఫ్రెండ్స్‌కి ఫోన్‌చేసి "అక్క మ్యారేజ్ ఫిక్స్ అయింద"ని చెప్పడంలోను, తమ్ముడు ఇన్విటేషన్స్‌కి ఏ డిజైను బాగుంటుందా అని — ఆలోచించడంలోను నిమగ్నులైపోయారు

ఆ రోజు తను చూసిన 'సురేష్‌రూపాన్ని' మననం చేసుకుని, 'ఫర్వాలేదు. అందగాడు కాకపోయినా, ఆ హేర్ స్టైల్ అతడికి అందాన్నిచ్చింది. మంచి పొడుగరి. పొడుక్కి తగ్గ లావు' అని మనస్సు కుదుట పరుచుకుంది గిరిజ.

* * *

కాఫీ, ఫలహారాలు, పెళ్ళి మాటలు అయ్యాక, గిరిజ తల్లిదండ్రుల నుద్దేశించి సురేష్.

"మీ అమ్మాయితో పర్సనల్‌గా ఓ పదినిముషాలు మాట్లాడాలి. పెళ్ళి ఫిక్స్ అయింది గనుక అడుగుతున్నాను. మీకేమన్నా అభ్యంతరమా?" అన్నాడు.

శాంతమ్మ, రఘురామయ్య మొహంకేసి చూసింది. "అబ్బే! ఏం లేదండి" అన్నాడు ఆయన అర్ధమనస్సుతోనే.

లోపలికెళ్ళి గిరిజను పిల్చుకు వచ్చారు. హాలు ప్రక్కనుండే గదిలోకి దారితీశాడు సురేష్. తల్లిదండ్రులు చెపితే అతడ్ని అనుసరించింది గిరిజ.

కొంచెం సేపు ఇద్దరూ మౌనంగా గడిపారు తర్వాత సురేష్ మొదలెట్టాడు.

"మిస్ గిరిజా! పెళ్ళి ఫిక్స్ చేసుకుంటున్నారు కదా మీ అమూల్యమైన అభిప్రాయం కూడా చెబితే బావుంటుంది. అంటే నేను నచ్చానా అని..." అని సాగదీశాడు.

"ఊ" పొడిగా అంది గిరిజ.

"మన పెళ్ళి గురించి నా అభిప్రాయమేమిటో చెప్పడానికే ఈ పర్సనల్ ఇంటర్వ్యూ అడిగాను. మీ కిష్టమయితే సరే. లేకపోతే..." ఆపాడు.


"చెప్పండి" అంది.

"కట్నం క్రింద మీ వాళ్ళు నాకు పది వేలు ఇస్తామన్నారు. పెళ్ళి ఖర్చు, మీకు చీరలు, నగలు కలిసి ఇంకో పదిహేను వేలవుతుంది. నాకిచ్చే పదివేలలో నాలుగైదు వేలు ఖర్చవుతుంది. ఈ పాతిక వేలలో పెళ్ళయ్యాక మనకు మిగిలేది సగం కన్నా తక్కువ. ఈ డబ్బు వృధాగా ఎందుకు ఖర్చు పెట్టడం చెప్పండి. కల్యాణమండపం, వంటవాళ్ళు, భోజనాలకే బోలెడు ఖర్చవుతుంది. భోజనాల్లో ఒక్కొక్క విస్తట్లో ఎంత వేస్టవుతుందో మీకు నేను వేరే చెప్పనక్కరలేదనుకుంటాను. మనం పిలిచి భోజనం పెట్టేవాళ్ళందరు సగం వదిలేసి వెళ్ళేవాళ్ళే. పది మంది బీదవాళ్ళను పిలిచి భోజనం పెట్టినా పుణ్యం వస్తుంది.

అందుకని నా అభిప్రాయమేమిటంటే రిజిస్టరు మారేజ్ చేసుకుందాం అని. దీని వలన మనకు డబ్బు మిగులుతుంది. దాన్ని మనం మన సంసారానికి కావలసిన వస్తువులను కొనుక్కోవడానికో, మరి యే మంచి పనికో వినియోగించుకోవచ్చు. అంతేగాని ఇలా తగలేస్తే ఏమొస్తుంది చెప్పండి" అంటూ జవాబుకోసం ఆమె కళ్ళల్లోకి సూటిగా చూశాడు సురేష్.

"నేను చాలా రోజులనుంచి అలాగే అనుకుంటున్నానండి" అని వెంటనే అనేసి ఆగిపోయింది గిరిజ.

"చెప్పండి మీ అభిప్రాయమేమిటో" అన్నాడు కుతూహలంగా.



కార్టూన్లు
పంపేవారికి మనవి

కార్టూన్లతో పాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరు పెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3. అన్న చిరునామాకి టపాలో పంపాలి. వీటి పరిశీలనకు కనీసం 6నుంచి 8 వారాలు పట్ట వచ్చును. ఈలోగా, నేరుగా కాని, టపాలోగాని వీటిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు ఉండదు. కార్టూన్లు 'టపా'లో పోయినా, దారితప్పిపోయినా సంపాదకుని బాధ్యత వుండదు. ప్రత్యేక సంచికలకు కార్టూన్లు పంపేవారు కవరు మీద ఆ సంచికపేరు ఉదహరించాలి. ఈ కార్టూన్లకికూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

సం.

కొత్తరకం పెళ్ళి

"అదే రిజిస్ట్రరు మారేజ్ అయితే బాగానే ఉంటుంది గని, పెద్ద వాళ్ళు అంగీకరించాలి కదండీ..." అంటూ ఆపేసింది.

"మా అమ్మ, నాన్నగారిని నేను ఒప్పించగలను. నాకా ధైర్యం వుంది. ఇక మీవాళ్ళ విషయం మీరు చూసుకోవాలి. మొదట మీరు ఇష్టపడతారో లేదో కనుక్కుని, తర్వాత మా వాళ్ళను అడుగుదామని మీతో మాట్లాడవల్సి వచ్చింది మీకు. నాకు సమ్మతమే. ఇక మీ పెద వాళ్ళ అంగీకారమే తెలియాలి. అంతగా కావలిస్తే, పెళ్ళవగానే ఒక చిన్న 'టీ పార్టీ' ఇద్దాం మన ఫ్రెండ్స్‌కి" అన్నాడు.

"వాళ్ళను ఒప్పించగలనని గట్టిగా చెప్ప లేను గాని, గట్టిగా ప్రయత్నం మాత్రం చెయ్యగలను" అంది గిరిజ మెల్లగా.

"ప్రయత్నం చేస్తే చాలండి. అప్పటికీ వారు ఇష్టపడకపోతే, మామూలు తతంగం వుండనే వుంది కదా" అంటూ నవ్వేశాడు సురేష్. అతడి నవ్వులో శృతికల్పింది గిరిజ.

*　*　*

"పెద్దకూతురు, మనింట్లో - మొదటి కార్యం. నేను ఒప్పుకోను ఆ సంతకాల పెళ్ళికి" అంది శాంతమ్మ పట్టుదలగా.

"అమ్మా! కల్యాణమండపం దొరకడం అంత తేలికకాదు. వంట వాళ్ళను కూడా అపాయింట్‌మెంట్ మీదగాని మాట్లాడానికి కుదరదు మేళగాళ్ళు అంతే. ఇక రిసెప్షన్ అంటే ఏదో ఒక మ్యూజికల్ కన్సర్టు వుండాలి. వీళ్ళందరికోసం తిరిగేటప్పటికి అబ్బబ్బ! తలప్రాణం తోకకు వస్తుంది. నీకేం తెలుస్తాయిగాని ఆ కష్టాలన్నీ! హాయిగా రిజిస్టరు మేరేజ్ చేసేసి, ఏ హోటల్లో నన్నా ఓ పార్టీ ఇచ్చేద్దాం" అన్నాడు గిరిజ తమ్ముడు.

"ఏమో బాబు, నా మనస్సు దీనికి ఏ మాత్రం అంగీకరించటం లేదు" అంది శాంతమ్మ

ఆమెకు ఎలా నచ్చచెప్పాలో తెలియక, అందరు సతమత మవుతున్నారు.

"అమ్మా! నువ్వు అప్పడాల దగ్గర నుంచి మడి, మడి అని మొదలెట్టి, ఉపవాసం చేసుకుని, మళ్ళీ నీ ఆరోగ్యం పాడు చేసుకుంటావు" అంది గిరిజ కనీసం ఆరోగ్యం మీది శ్రద్ధతోనన్నా ఆమె మనస్సు మారుతుందేమోనన్న ఆశతో.

"బావుంది. 'పెళ్ళి' అన్నాక ఆ మాత్రం హడావిడి అయినా లేకపోతే ఎలాగే?" అంటూ సాగదీసింది శాంతమ్మ.

"నువ్వు అసలే బి.పి. పేషంట్‌వి. అవన్నీ మొదలెట్టి, ఆరోగ్యం పాడు చేసుకునేటట్టయితే, అమ్మాయిని, అబ్బాయిని ఇప్పుడే వెళ్ళి చేసుకుని రమ్మంటాను. నీకు వాళ్ళకు అక్షింతలిచ్చి దీవించమంటాను. అంతేగాని, మళ్ళీ నువ్వు మంచాన పడ్డావంటే గిరిజ కూడా వుండదు. వినుత కాలేజికి వెడుతుంది. నీకు సేవలు చేసే వాళ్ళు, మాకు వుద్ది పెట్టేవాళ్ళు కూడా వుండరు. ఈ పెళ్ళికి ఒప్పేసుకో." అన్నారు ఆయన ఆమె ఒంట్లో బాగులేక చేసిన గొడవను తలుచుకుని భయపడుతూ.

మనస్ఫూర్తిగా ఇష్టం లేకపోయినా, ఆరోగ్యరీత్యా ఒప్పుకోక తప్పింది కాదు శాంతమ్మకి.

*　*　*

"మా పెళ్ళికి పాతికవేలు ఖర్చుపెట్టినా, అందులో సగం కన్నా తక్కువ కూడా మా చేతికి రాదు. రిజిస్టరు మేరేజ్ చేసుకుంటే ఆ మొత్తం మాకు బాగా వుపయోగపడుతుందని మేమిద్దరం కలిసి, ఈ నిర్ణయానికొచ్చాం." అన్నాడు సురేష్ పెళ్ళయ్యాక మిత్రుల కిస్తున్న పార్టీలో.

"మీరు ఇంత ముందాలోచనతో వివాహం చేసుకుంటున్నారని తెలిసి, మేము కూడా మాకు తోచినట్టుగా అందరం కూడబలుక్కుని 'ఇది' తెచ్చాం" అంటున్న మిత్రుల వైపు ఆశ్చర్యంగా చూశాడు సురేష్

వాళ్ళందరు తమ శక్తి కొలది ఇవ్వాలనుకున్న డబ్బును మొత్తం కలిపి, క్రొత్త కాపురానికి కావలసిన ముఖ్యమైన వస్తువులను 'ప్రెజెంట్'గా ఇస్తుంటే, సురేష్ తన కృతజ్ఞతను మాటల్లో వెల్లడించలేక పోయాడు.

అతడి దూరాలోచనను మనస్సులోనే హర్షించింది గిరిజ.



వారఫలం

25-1-1980 శుక్రవారం మొదలు 31-1-1980 గురువారం వరకు

మేషం:- మీ గోచార గ్రహాల్లో కొన్నిమార్పులు రావటంతో, చికాకులు తీరిపోయి, వ్యాపారవిస్తరణకు, వృత్తిలో మార్పులకు, ఉద్యోగంలో అనుకూలతకు, అనుకూలమైనవారం. ప్రతి విషయంలో మీ ప్రతిభ రాణించ గలవారం. గౌరవం అతిశయింపగలదు. అధికారం పెంపొందగలదు. స్త్రీలకు: ఆరోగ్య భాగ్యం, భాగ్యం సమకూడుతుంది.

వృషభం: ఆరోగ్యంబాగుండదు. ధనవిషయంలో మీరు గావించినకృషి, పడినశ్రమ బూడిదలో పోసిన పన్నీరు లాంటిది. ఎందుకు తాపత్రయం? గ్రహానుకూలత తక్కువ. రాతగినంత రాకపోదు. ఆశించిన పనులు నిదానంగా నెరవేరగలవు. వ్యాపార విషయంగా బాగా శ్రమింపదగిన వారం. ఏదో విధంగా ద్రవ్యార్జన ఉండక మానదు. ఉద్యోగంలో వారికి శ్రమ కరం. రాజకీయంగా చిక్కులుంటాయి. స్త్రీలకు: అంత బాగుండని వారం.

మిధునం:- వెనుక ముందు ఆలోచించి, కార్యరంగానికిదిగితే, రాశికి మూడింట గల గ్రహాలు, అనుకూలఫలాలు ప్రసాదింపనున్నవి. మీఆలోచనలుఫలింపనున్నవి. మీ అధికారం పెరగనున్నది. మీ మాట చెలామణిగా నున్నది. ఉద్యోగంలో ప్రకాశమున్నది. ప్రమోషన్ ఆశింపదగినవారం. ధనాదాయం గలవారం. కుటుంబానందంతో వారం గడుస్తుంది. స్త్రీలకు: గృహ కార్యభారం, అధికవ్యయం, ఆదాయం అధికమనే చెప్పాలి.

కర్కాటకం:- బాగా శ్రమించారంటే,మనస్ఫూర్తిగా శ్రమ చేశారంటే, మీకు సాహిత్య రంగాన, రచనా వ్యాసంగాన, కళారంగ వ్యాసంగంలో, క్రీడారంగానుభవంలో, ఈవారం సర్వోత్తమంగా ఉండగలదు.కొత్తగా అగ్రిమెంట్లు చిత్రరంగానుభవం గల వారు చేయగలిగిన అవకాశములున్నవి. ఆశించిన ద్రవ్యం అందుతుంది. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులలో ప్రగతిగలదు. గౌరవం పెంపొందేవారం.

సింహం:- మాటకు విలువ, మన్నన సంభవించే వారం. మీ గౌరవం పెరిగేఅవకాశమున్నది. మీఆశలు ఫలించే అవకాశం గల వారం. మీ విరోధులు తలలు వంచేవారం. అభివృద్ధి అన్ని రంగాలలో చెప్పదగిన వారం. విలాసవస్తు, వస్త్రసేకరణకు అనుకూలమైన వారం. వారఫలం ఉత్తమం. స్త్రీలకు: రచనావ్యాసంగంలో,ఉద్యోగంలోఅనుకూలమైనమార్పులుంటాయి.

కన్య: మీ రాశిలో స్థితుడైన శనిగ్రహం వలన కొన్ని చిక్కులుండగలవు. శనిదశ జరిగే వారికి మరీ చిక్కులుండగలవు. ముఖ్యంగా ఆరోగ్యంలో చెప్పదగినవారం. దైవచింతన, గ్రహశాంతి అవసరమయ్యే వారం. వృత్తిలోగాని, మీరు నిర్వహించేబాధ్యతలలోగాని, మీ యుద్యోగంలోగాని,పొరపాట్లు దొర్లకుండా చూచుకోండి. అపనిందలు రాకుండా చూచుకోండి. స్త్రీలకు: గృహ కార్యనిర్వహణ యందు భారం, అనవసరంగా శ్రమకలుగుతుంది.

తుల:- సత్ఫలదాయకమైన వారం కాన, పెద్దగా మీరు శ్రమించ నవసరంలేదు. ఈవారంలో మీకు అప్రయత్నలాభం సమకూడుతుంది. అసూయాపరులు, మీ వ్యాపార వృత్తులకు ఆటంకాలు గలిగించేవారు దాసోహం, కావటం గమనించగలరు. ఇంకేంకావాలి?ఆదాయవ్యయాలు సమంగాఉంటాయి. క్రొత్త విషయాలు తెలిసికోగలరు. స్త్రీలకు: ఉద్యోగంలో నూతనావకాశాలుంటాయి.

వృశ్చికం:- సంతానానందం, గృహానందం, ద్రవ్యానుకూలత, ఉద్యోగంలో హాయి, ఆరోగ్యం పెంపొందటం, ఈ వారం గమనించగలరు. నూతనంగా వ్యాపారం సాగించే ప్రయత్నం చేయతలపెడుతారు. కొంచం ఆగండి. త్వరపడరాదుగదా! ఒకరిద్దరి వలన రావలసిన ద్రవ్యం చేతికందినా, యింకా రావలసిన ద్రవ్యం అందేసూచనలున్నాయి. స్త్రీలకు: కళారంగ ఖ్యాతి, వ్యాపారచొరవ, సుఖశాంతులుండే వారం.

ధనుస్సు: అంతా నావలననే జరుగుచున్నదనుకోకండి. జాయింటు వ్యాపారమైతే, తోడివారలను గౌరవించండి. శ్రమకరమైన మంచి లాభం. సత్ఫలితాలను ఆశింపదగిన వారం. సమయానికి ధనం అందుతుంది. ఆనందం కల్గుతుంది. పలువిధములైన అవకాశాలుంటాయి. వారం రెండవభాగం, మరీ ఆదాయాభివృద్ధికిఅనుకూలమైనది. స్త్రీలకు: ఇరుగు పొరుగు గొడవలు,చికాకులుండగలవు. స్వల్పాదాయము లేకపోలేదు.

మకరం:- చాలా అనుకూలమైన వారం. సర్వరంగాలలో శోభాయమానంగా మూడుపూలారుకాయలుగా విస్తరించేవారం. మీరు తలపెట్టిన ప్రణాళిక నిరాటంకంగా సాగిపోతుంది. కోర్టు దావాలలో గెలుపుమీదే. మధ్యస్థ వ్యవహారాలలో తలదూర్చటం జరుగుతుంది. పరోపకార విషయంలో, మీ గౌరవం పెరుగుతుంది. స్త్రీలకు: అనారోగ్యం, త్రిప్పట సంభవం.

కుంభం: ఉద్యోగరీత్యా మీకు అనేకావకాశాలుంటాయి. చాల మందికి ప్రమోషన్ చెప్పదగినవారం. వ్యాపారంలో, మీ సహచరులవలన నష్టం రావచ్చు. ఆరోగ్యం కూడా బాగుండక పోవచ్చు. బిడ్డల ఆరోగ్యం కూడా బాగుండదు. వృత్తి వ్యాపారాలలో,ఎంత ఆలోచించి మెలిగితే అంత మంచిది. క్రీడారంగానుభవం యువకులకు రాణిస్తుంది. స్త్రీలకు: లాభం, కార్యసాధన గల వారం.

మీనం:- ఏ కార్యమైనా సాధించుకొన గలనని అనుకోవద్దు. గ్రహానుకూలత, అనుకున్నంతగాలేదు. సుఖశాంతులు లోపించవుగాని, అధికంగా వ్యయం చేయవలసి వస్తుంది. ఇచ్చి పుచ్చుకొనే వ్యవహారాలలో మొగమాటం తగదు. మానసికంగా బాగుంటుందని చెప్పవీలులేని వారం. స్త్రీలకు: ఉద్యోగంలో, రచనా వ్యాసంగంలో, రాజకీయ రంగంలో అనుకూలతగలదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

"నువ్వాదేవుడి పాటలెంత సేపయినా పాడతావు గాని, అవతల మీ దేవుడు మంగళారతులు పాడతన్నాడిక రావమ్మా." అంటూ వచ్చింది పార్వతమ్మ తోడికోడలు రత్తమ్మ.

"అయిపోయిందమ్మా వత్తన్నా. నువ్వు కూడా కూచ్చో పలారం తీసుకునెళ్దాం."

తాంబూలం తీసుకుని ఇంటకొచ్చేసరికి నాగయ్య నరసింహావతారమే ఎత్తాడు.

"ఎప్పుడనగ ఎల్లావు. ఎక్కడికెల్తే అక్కడ, ఊసులూ, కతలూ, చెప్పుకుంటూ కూకుంటే కడుపు నిండుద్దా. అందరూ అన్నాలు తిని పడుకునే యాళ కిప్పొచ్చావ్. ఇంక నువ్వొండే దెపుడు, నే తినే దెపుడు? ఛా! ఏదవ బతుకు యాలకింత ముద్ద ఉడకేసి పడేయకపోతే ఎందుకే నువ్వు?"

"ఎంతసేపయ్యా. ఇదిగో ఈ అరటి పళ్ళు రెండూ తిను. నేనేం ఊసులు చెపుతున్నా! నోము కత చెప్తే వత్తున్నా."

"ఎంకతో! ఏమో!... పగలంతా కట్టపడొచ్చావు కాత్త నడుమెత్తినా వాల్చకో కుండా ఇక్కొచ్చేసరికి ఏసరెట్టిన నీళ్లు వెత్తిన దిమ్మరించుకుని ఎగాడి పోయావు. ఉప్పుడొచ్చావు. నా కళ్ళు కనబడతయ్యా సత్తయ్యా. ఎట్టాగో! కాపిని బియ్యం కడిగి పొయ్యిమీద పడేశా. ఎంత ఊదినా అపొయ్యి మండదు. ఆ అన్నం ఉడికిందో... మిడికిందో...దించి పారేశా...దీపం బుడ్డెలిగిస్తే కాసేపెలిగి ఆరిపోయింది. దాంట్లో సమురు లేదు."

"సరె సరె... ఆ... లచ్చిమివో- గంగవో- పిలిత్తే కిరసనాలు పోసి బుడ్డెలిగించరా- అన్నం వార్చరా- రోజా ఎల్లి చేత్తన్నారా? ఆ వూరునింకీవూరు బేపనాయన్ని పిల్చుకొచ్చి- సంతోషపెట్టే తాగతు లేక- పోట్లో నాలుగక్షరం ముక్కలున్నదాన్ని కనక పిలుత్తారు. అళ్ళనవా ?- నావనా? దేవుడి పని. కూలీ నాలీ చేసుకున్న దాంట్లోంచి- దాసుకుని- అళ్ళు పొద్దుటి నుంచీ పచ్చి గంగ ముట్టకుండా నీమంగా

సంకెళ్ళు



డి. సుజాతా దేవి

వోము వోముకుంటుంటే— నేను తలకి పిళ్ళవ్వా పోసుకోకుండా విల్తే విట్టా? ఏదీ - అగి పెట్టెక్కడెట్టా?''

''పొయ్యికాడే వుంది.''

''అయ్యో— అన్నం ముద్దయింది. నాలుగు పచ్చిమిరపగాయలన్నా కాల్చావుకాదు పచ్చిపులుసన్నా చేసేదాన్ని—''

''కాల్చకపోతే రోగవా? చేసెయ్.''

''మామ్మో... పార్వతమ్మో— తాతోయ్.''

''విన్రడాడూ— వత్తన్నానుండసె.'' అనుక్కుంటూ వెళ్ళి తలుపుతీశాడు నాగయ్య.

అముదంలో— నానబెట్టి వుంచిన గుడ్డవత్తులు రెండు తీసి ప్రమిదలో వేసి వెలిగించి తెచ్చింది పార్వతమ్మ.

నర్సింలు వచ్చాడు. మనవడితో.

''ఏంట్రా నర్సింలు, ఇయ్యాలప్పుడొచ్చా వేంట్రా?''

''పిల్లకు సూడిదలు తీసికెళ్ళాల్రా విప్పుడు మంచిదో! అడిగిరమ్మని ఆడోళ్ళు గోల. వదినేది?'' అన్నాడు.

''వత్తదిలే... పొద్దున రాలేదా. అద్దవర్తిరి కాడ రాపోతే?''

''పొద్దున్నెక్కడరా—సిన్న సుబ్బయ్యగారి పల్లపు సేను కోత. తెల్లారిగట్ల లేచి పోవాల. ఇక ఆడోళ్ళ అడావిడేనాయె. బొక్కు సూసి సెప్పాలి బె మాపటేలే వదినక్కుదురన్నావా.''

''ఏంటి గౌరిని తీసుకొస్తారా?'' చెయ్యి తుడుచుకుంటూ వచ్చింది పార్వతమ్మ

''మరే వదినా... ఇంక పదిరోజుల్లో— సూడిదలిచ్చి తీసుక రావాలంట. ఈ కోత లైనాకైనా బాగుండేసోను. పని పాట లొదులుకుని ఎవరొత్తారో! ఏంటో! వీటు చూసినా రెండ్రోజులు కూలి దండగ''

''బలేవోడివే. రేపు కాలీరోజుల్లోను కుని మనవడ్ని ఫట్టుమనెట్టున్నావ్.'' అంటూ నవ్వుతూ వెళ్ళి పెట్టెలోంచి — పంచాంగం తీసుకొచ్చింది.

''ఎల్లుండి బాగుందయ్యా. పొద్దున్నే బయల్దేరితే మంచిది. వర్జ్యం లేదు. మర్నాడు తీసుకు రావచ్చు.''

''అబ్బో! ఎల్లుండెట్టా వదినా. సేతు లూపుకుంటూ విల్లి రావటం గాదయ్యే. విన్ని జాసుకోవాల. పైగా ఎల్లుండి రంగయ్య చేనుకోత. ఆళ్ళకొత్తానంటెగదా ఇంతెల్లపొద్దీ మొన్న నా చేనుకోతకొచ్చారు. నాపని జరిగాక ఎడికెగ్గొడితే బాగోదు. ఇంకో రొజ్జూడు.''

''బలేవోడివేలే. అంతా నీ యిట్టవేనా ఏంటి? ఎల్లుండెళ్ళినె మర్నాడు తీసు కొచ్చేందుకక్కడా బాగుంది. అట్నుంచి కూడా మంచిజ్జూసి తీసుకురావాలి గదా! అయినా మీరంతా వుంటారుగా. నాంతమ్మనూ, కోడల్నీ పంపించు. ఈ పూట బియ్యం నీళ్ళల్లో పొయ్యమను. రేపు పిండి గొట్టి సరివిడి చేత్తారు.'

''సరే ఏదోవకట సత్తార్లే, నేను బోతా.'' నర్సింం వెళ్ళిపోయాక తలుపులేసి వచ్చింది.

''కూడు సరిగా తిన్నావా లేదే? నీ యివ్వాలెక్కువైనై. రేపు నువు సత్తె ఎక్కడికెళ్తారో! గాని ఈళ్ళంతా''

''బాగానే వుందిలే నువు జెప్పేది. మన కోడీ, కుంపటి లేకపోనె తెల్లారదా? ఏదీ ఆగదు. ఏట్టా జరిగే యట్టాగే జరుగుతై ఇంటి బాజీతంలా అత్తయ్యా, మామయ్యా చూసుకుంటుంటే- మీ అన్నయ్య, వదినా... సందడిగా పిల్లలూ, పనోళ్ళూ, పాలేళ్ళూ, గొడ్డూ, గోదాతో ఏట్టా వుండేదియిల్లు ఇప్పుడే వుంది... ఇంత ఇంటికీ కొరిందయ్యాల్లా, నువ్వూ, నేనూ- కూలి కెళ్తే గుక్కెడు గెంజీ లేకుంటే లేదు. అయినా కాలవాగి పోతుందా?''

"ఏం కూలో! ఏదో ఇవాళింట్లున్నాం: ఈ ఓపిక్కూడా లేకపోతే ఏమైపోవాలో! అన్నయ్యోళ్ళు పూర్వోదిలెళ్ళారు. ఒస్తేలో ఏవి చూసుకుని బాగుపడ్డారు. శుభ్రంగా పిల్లల్ని సదివిచ్చుకుంటున్నారు.

మనం ఇల్లో... ఇల్లో... అని యింటిని కావలిచ్చుక్కూకుంటె ఏమైంది?"

"నీ చేతిలో – నా చేతిలో – ఏముందర్రా? మనం కావాలనుకుంటె జరిగిపయ్యా యియన్నీ. అప్పుడే ఏమయింది? ఎవరు ముందో! ఎవరు వెనకో! ఇప్పుడనబడించేది కట్టెం కాదూ దేవుడెవరికి ముందు సెలవిత్తాడో ఎవర మిగుల్తారో! ఆ మిగిలేవోళ్ళదే బాదంతా. మనకేం తక్కువైందర్రా. గరిసెనిండా వడ్లు, పాకనిండా గొడ్లూ. లేకపోయినా బాదలేదు నీ-మనం మాత్రం పిల్లల్ని చదివించలేదా?" పార్వతమ్మ మాట పూర్తి చేయలేక పోయింది.

"సర్లే ఊరుకో, ఏడిసేం లాభం? కళ్ళనీళ్ళెట్టడం తప్ప కలిసొచ్చేదేమీ లేదు."

"ఏడవకేం జేగునయ్యా పగలంతా పని పాటలతో గడిసిపోద్ది. రేత్తిరయ్యేతలికి, తలపు తోసుకొచ్చినట్టే వచ్చి పడతందీ ఏడుపు. ఎవళ్లతో చెప్పుకున్నా ఎల్లి. ఎదురుగుండా నాలుగు మంచిమాటలంటారు. ఎనకాల ఎద్దేవా చేత్తారు. మందే

సంకెళ్లు

మంటకు మరి నాలగు చితుకులు చేస్తే వాళ్ళేని సల్లార్చే వాళ్ళెవళ్ళూ లేరు. అందుకే నాగోడు నాలుగ్గోడల మద్దినే ఎళ్ళబోసుకోవాలి."

"నాగులూ- నాగులూ-" బయటి నుంచి కేకలు.

"మాయప్పొచ్చింది." అని నాగయ్య తలుపు తీసొచ్చాడు. పార్వతమ్మ అట్లాగే కూర్చుంది.

"అట్టా గూకున్నావేంటే? అన్నాలు దిన్నారా?

కనకయ్యొచ్చాడు, రాజమండ్రి నుంచి. మళ్ళీ చీకట్లో ఎలిపోతానంటుంటె ఇటు దీసుకొచ్చా" అంది మంగమ్మ మరదలి పక్కన సతికిలబడుతూ.

అప్పుడే తలెత్తి కనకారావుని చూసింది పార్వతమ్మ.

"రా బాబా! కూసో!" అని మంచం వాల్చింది. మంగమ్మ నాగయ్యకు స్వయానా అక్క. ఆవిడ అల్లుడు కనకారావు. రాజమండ్రి గోదావరి స్టేషను దగ్గర్లోనే చిన్న టీ కొట్టు పెట్టుకుని బాగానే బతుకుతున్నాడు.

"యాపారమెట్టా వుందిరా? పిల్లలు బాగున్నారా?" అనడిగాడు నాగయ్య.

"ఆ...ఏదో! నాల గేళ్ళా హోట్లో కెళ్తున్నావులే. అత్తమ్మకు జొరమొచ్చిందని తెలిసిన కాణ్నించీ వోపాలెల్లి సూసిరమ్మని ఇంటిదొకటే పోరు. నా పేలొదిలి రావాలంటె కుదరదు అది రావాలంటె పిల్లా పీసు. ఏట్లాగో ఈలు చూసుకొచ్చా." అన్నాడు కనకారావు.

కొబ్బరిచిప్పలో– ఇంత కొబ్బరి నూనె, సున్నప్పతేట రంగరించి తెచ్చి అడబడుచు కిచ్చింది, పార్వతమ్మ.

"నవనీతం తెచ్చావా?" అని వరిమోళ్ళు గుచ్చుకుని రక్తం చిమ్మిన కాళ్ళకు నవనీతం రాసుకుంటోంది.

"ఈ బాధలన్నీ మీకెందుకు పిన్నమ్మా! సచ్చిం దగ్గరకొచ్చి ఆయిగా కాలుమీద కాలేసుక్కూకోక." అన్నాడు కనకారావు.

"ఆ రాత మాకు లేదులే బాబూ, ఏదో! ఇట్టాగెళ్ళిపోతన్నై రోజులు. బతికి నన్నాళ్ళు బతుకుతామా? ఇట్టా జరగనీ."

"అదేటండీ, అల్లాగంటారు. కొడుకూ కోడళ్ళు, కలిపి నెలకెయ్యి రూపాయిలు పైనే సంపాయిత్తన్నారు. ఉన్నదొక్క కూతురు. ఏదో! సుఖంగా కాపురం చేసుకుంటంది. ఎనకాల జంజాటేమీ లేదు. ఇంక బాదేటండీ. హాయిగా రాజమండ్రి ఎలిపోదాం రాండి." అన్నాడు కనకారావు.

"సుఖం కాదు నా మొఖమన్నట్టు దాని మొఖాన సుఖపడే గీతలేదు, దాన్ని చూసి సంతోషించే రాత మాకులేదు," నిరాశగా అన్నాడు నాగయ్య.

"ఇప్పుడనుకునేం లాభంరా, ఆయాలెంత జెప్పినా ఇన్నావా? ఈడా జోడా? పెద్ద ఎద్దులాటోడికిచ్చి దాని బతుకు నాశనం చేశావు. ఇంత కుటుంబం అంతకుటుంబం, సంప్రదాయకం పింగినాదం అని తెగ మురిసి పోయావు. ఏం సంప్రదాయకం? గొంతు కోసే సంప్రదాయకం."

"సర్లేవే. అల్లిట్టా కాల్చుకుతింటారని నే కలగన్నానా? ఏదో–నలుగురున్న ఇంట్లో అయితే పిల్ల సుఖపడద్దనుకుంటాం గానీ..."

"అదేగదండీ తమాషా" నాగయ్య మాటల మధ్య కల్పించుకున్నాడు కనకారావు.

"మనమేటో అనుకుంటాం గానండీ

సంకెళ్లు

మారేజీ అంటే అదో! లాటరీలాటిదండీ. కష్టమో, సుఖమో! అదృష్టం మీద ఆధారపడ్డది. మనమేటి సెయగలవండి." అన్నాడు కనకారావు.

"నిజమే బాబూ మా సచ్చం మాకు తలవంపులు తెచ్చిపెట్టినా- అడమట్టుకాడు సుఖంగా వున్నాడు. సదువు కుదర్గా వుజ్జోగ మొచ్చింది. సక్కని పెళ్ళాన్ని సూసు కున్నాడు. కన్నోళ్ళ కడుపుగ్గెంజి లేకపోతేనేం ?" పార్వతమ్మ మాటలకు కస్సుమంది మంగమ్మ.

"ఆ...అదు మీగ్గెంజి పొయ్యనన్నాడా ? ఎన్ని ఉత్తరాలు రాయడంలేదు? వింతమందితో కబురంపటంలేదూ ? నువ్వు వూళ్ళో సింహాసనం దిగనని బిగించుక్కూసుని అణ్ణంటావే ? నీతోనే వుంది."

"నాతో వున్నది నాతోనే పోనీవదినా. నా-అప్పసెల్లెళ్ళందరిలో- నేను పెద్దదాన్న యి"-నన్నెంతో - గౌరవంగా సూత్తారు. ఊళ్ళో ఏ పేరంటమయినా ఏం చూసి మర్చిపోన్నారంటావు ? ఇవాళ కొడుకు ఉజ్జోగస్తుడయాడని కులం చెరుపుకో మంటావా ?"

"ఆ సంగతి సరే. అది నీ ఇట్టంగాని- మరి పిల్ల సంగతేంటే ? దన్నట్టు బలిచ్చే యటమేనా?" దిగులుగా అంది మంగమ్మ.

"ఏటత్తమ్మా-బలీ,గిలీ అంటున్నావ్?" కుతూహలంగా అడిగాడు కనకారావు.

"ఏంటో! సొంత బిడ్డతోపాటు సూశా వాళ్ళని. అళ్ళు సూత్త అట్టా అవస్థలు పడతున్నాడు. ఇది సూత్తే ఇట్టా వుంది. అళమ్మకేం సీమ కుట్టినట్టన్నా లేదు. ఎంతసేపూ- సంపరదాయకమో- సంపర దాయకమో- అని కొట్టుకులాడిపోద్ది. ఉన్నూళ్ళో మెప్పుకోసం కన్నోళ్ళను కాల దన్నుకుంటారా? దాన్నెంత కోత పెడత న్నారో, చిన్నప్పటినుంచీ దాని బుద్ధి తెలిసి నోళ్ళవే అమ్మా నాకు బయ్యంగా వుంది, ఎప్పుడు నా పెణాలు పోతయ్యో తెలీదు, పాణవుండగా తీసుకెళ్ళండి. ఇక్కడుండలేను. అది ఉత్తరం రాసిందంటె-" మంగమ్మకు ఏడుపు లగదన్నుకు రావడంతో మాట్లాడ లేక పోయింది.

"ఒదినా దాని బాధ నాకు తెలవదా?

పేరంటము

సొగసైన వాసనల
వెలుగు చూపగ నింతి
చామంతి వెలుగులతో
కొలువు చేసినదని
పచ్చని ఆకుల పసుపు
పచ్చని రేకుల కన్నెపూబంతి
పేరంటము పిలువ
వెలి మంచు తెరలలో
పరువంపు సొగసుతో
కలికి సంక్రాంతి తను
రాయంచ వలె రాగ
రంగుల కొమ్ముల
మువ్వల క్వణక్వణల
మంగళధ్వనులను
నగి సిరివె బసవగా *

—పాలడుగు వెంకటేశ్వరరావు.

కాని ఏం చెయ్యను? ఇప్పుడెళ్ళి దాన్ని తీసుకురావడమంటె వాళ్ళతో గొడవ పెట్టు కోవాలి. మును పెళ్ళి అడిగితే ఇంట్లో సొగదు పంపించమన్నారు. ఏదో- అల్లుడు గదాని అయ్యా బాబూ అని మరోసారి బతిమి లాడితే వెళ్తే మళ్ళీ రావక్కర్లేదన్నాడు. ఉప్పుడైనా అంతేగా." కళ్ళు తుడుచు కుంటూ అంది పార్వతమ్మ.

"అయితే యాంటే- మనం తాగే గంజే అదీ తాగి బతుకుద్ది. మన బిడ్డ మనకు బరువవుద్దా?"

"బరువు కాదయ్యా పరువుండదనే. పెళ్ళయిన ఆడపిల్ల పుట్టింట్లో-ఎన్నాళ్ళు పడివుంటది. ఇడిసేసిన ఆడదంటారే గానీ దాని తప్పేమిటో! ఇసారించే దెవడు? ఇయ్యన్ని ఆలోసిచ్చి రోజూ కుళ్ళిపోతానే వున్నాను. ఆ వూర్నించి- ఎవ్వరొచ్చినా ఏ కబురు మోసుకొత్తారోనని గుండెలదిరి సత్తన్నాను."

పార్వతమ్మ మాటలకు మంగమ్మ మండి పోయింది.


"సత్తే సచ్చావులే, నీ సన్నాయి నొక్కులు కేమొచ్చెగాని. ఏ నాగులూ నీ పెళ్ళాం మాటే నీ మాటా? తప్పెవరిదో ఆలోసిచ్చకుండా పళ్ళికిలిచ్చే నోళ్ళకోసం

బిడ్డని పెంచుకుంటారా? నీ ఇష్టం. నన్ను తీసికెళ్ళి బతికిస్తావంటావో అని గోలెత్తిపోతుంటె లోకులూ కాకులూ అని కిందెందుకు పైయ్యేంకా సూసి అది కాస్తా గుటుక్కుమంటే— నా కూతురు పేరంటాల్లైందని దండేసి దణ్ణం పెడుదురుగాని. 'మా పతివ్రత' అని పదిమందీ మెచ్చుకుంటె మురిసి ముక్కలైపోదురుగాని. మీ సంప్రదాయకం సల్లారిపోను." మెటికలిరుస్తూ లేచి నిలబడింది మంగమ్మ.

కనకారావు లేచి "సిన్నమ్మా, సదుంకున్న దానివి కూతురిలో సిమ్మ నీ కొడుకు కులం గాని పిల్ల చేసుకున్నాడు. మొగుడూ పెళ్ళాం ఉజ్జోగాని కెళ్ళాలి. పిల్లోణ్ణి చూసే దిక్కు లేదు. అయమ్మ తరుపోళ్ళా రారు. మీరూ ఎల్లరు. మన వడిసి మిధ మణమున్నా సంప్రదాయకం తెంచేసి దిక్కు నాగేత్తంది. నీ కూతురుకి మన వచ్చిన పెళ్ళే చేశావు. అదో సటకారీ కుటుంబం. ఆ అమ్మాయికి ద్రౌపదిలాగ అయిదుగురు మొగుళ్ళున్నారు అత్తా, మామా, ఆడబడుచుల, మరిదీ అందరూ పెత్తనం సేసేవోళ్ళే. కట్నం వొచ్చిందని కడుపునిండా ఏడిసి బిడ్డను కడుపులో పెట్టుకుందుకి లేదు దానికి సంప్రదాయకమే అడ్డొచ్చింది. నను సోకం మెప్పులూ, మేడుపానాలూ, సుసికసివలోర్నీ. ఆ మాయ తెర కూంతొలగించి సూడమ్మా లోకం పోకడ తెలిసిపోతాది. నే సెప్తున్నా జరిగిందంతా నవ్వంతో సెప్పేత్తా. అయినా నువ్వుండం టె మరాగడు. నీకెళ్ళి నాకెళ్ళి సూడకుండా యెప్పుడో నెల పిల్లని తీసుకురాడమే భాగ్యం. మీరిట్టాగే సత్తెసంతులుగ వుండిపోతారో మీ సంప్రదాయకం సంకెళ్ళు వడగొట్టుకుని బిడ్డల దగ్గర కొత్తారో మీ ఇష్టం నే సెప్తున్నా" అనేసి వెనక్కు సూడకుండా వెళ్ళిపోయాడు కనకారావు. అతనితో నే మంగమ్మ వెళ్ళిపోయింది.

ఏమంటావన్నట్టుగా భారతమ్మ ముఖంలోకి చూశాడు నాగయ్య.

శూన్యంలోకి చూపులు గుచ్చి గోడకాను కలాగే కూర్చుండిపోయింది భారతమ్మ.



గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు తిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

కృష్ణయ్యర్ సూచన :

కంపెనీల బాధ్యతలు— సాంఘిక న్యాయం అనే విషయం అడ్మినిస్ట్రేటర్ స్టాఫ్ కాలేజీలో డిసెంబర్ 22న సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ ప్రసంగిస్తూ, సమాజంలోని బలహీన వర్గాలు తమ అస్తిత్వాన్ని నిలుపుకోడానికి తోడ్పడే విధంగా సాంఘికా న్యాయాల నిర్మూలనకై న్యాయ శాసనాలను కచ్చితంగా అమలు పరచాలని సూచించారు. ప్రభుత్వ రంగ సంస్థలుగూడ అవినీతికి ఆలవాలమై తమ సాంఘిక బాధ్యతలను విస్మరిస్తున్నాయని ఆయన విచారం ప్రకటించారు. కంపెనీలు కల్తీ సరకులు తయారు చేయడం, వాతావరణ కాలుష్యం అధిక లాభాలుఆశించి నీతిబాహ్యమైన పనులకు పాల్పడడం పట్ల ఆయన ఆవేదన ప్రకటించారు.

బూర్గుల విగ్రహ స్థాపనకై విజ్ఞప్తి :

హైదరాబాదు రాష్ట్ర ప్రథమ ప్రజాప్రభుత్వ ముఖ్యమంత్రి, ఆంధ్రదేశ సమైక్య సాధకాగ్రేసరుడు, ఉత్తరప్రదేశ్ కేరళగవర్నర్ పదవిని సమర్థంగా నిర్వహించి తెలుగువారికి కీర్తి తెచ్చినవాడు, కవి, రచయిత అయిన డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు శిలావిగ్రహాన్ని నగరంలో స్థాపించాలని పోర్‌ఫ్రంట్ సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ కోవూరు హనుమంతరావుచేసిన విజ్ఞప్తిని బూర్గుల అభిమానులు గుర్తించాలి. ఈపని ఎప్పుడో జరుగవలసింది. ఏదో ఒక సంస్థను స్థాపించి అభిమానుల ఆదరంతో శిలా విగ్రహాలు స్థాపించుకుంటున్నప్పుడు, ఆంధ్రదేశ సమైక్యానికి గట్టి పునాదులు వేసి, సమగ్రతను చాల వరకు రక్షించిన దూరదర్శి డాక్టర్ బూర్గుల విగ్రహ స్థాపనకు యావదాంధ్ర జాతి కృషి చేయాలి. డాక్టర్ బూర్గులే ఆంధ్రప్రదేశ్ ప్రథమ ముఖ్యమంత్రి అయివుంటే, ప్రత్యేక వాదాల అల్లర్లు జరిగిఉండేవి కావని ఇప్పటికీ విశ్వసించే వారిలో నేనూ ఒకడిని.

డాక్టర్ జోనస్ సాల్క్ :

శిశువులకు పక్షవాతంరావడం, వారుమరణించడమో యావజ్జీవం అవిటివారు కావడమో చూస్తున్నాము. ఇలాటివారికి వరప్రసాదంగా టీకామందు కనుగొన్నవారు డాక్టర్ జోనస్‌సాల్క్. ఈటీకామందు [వాక్సిన్] కనుగొని విశ్వంలోని జననీజనకుల ఆశీర్వాదాలకుపాత్రమయ్యారు. డాక్టర్ సాల్క్ డిశంబరు చివరివారంలో హైదరాబాద్‌కు వచ్చారు. ప్రాంతీయ పరిశోధన ప్రయోగశాల [ఆర్. ఆర్. ఎల్] లోని సెక్యులర్, మోలిక్యూలర్, బయాలజీ కేంద్రాన్ని పరిశీలించారు.

కార్వాన్ ఉదంతం :

ఏ అలజడి జరిగినా, దానిలో ప్రవేశించి తమ దుర్మార్గ ప్రవృత్తిని వినియోగించుకొనే వారుంటారని కార్వాన్ ఉదంతం మరొకమారు రుజువుచేసింది. కార్వాన్ అసెంబ్లీనియోజకవర్గంలో డిశంబరు చివరి వారంలో ఎన్నికలప్రచారంలో జరిగిన ఘర్షణ, చినికి చినికి గాలివానయిందన్నట్టుగా మతకలహాలకు దారితీసి, దౌర్జన్యం, దహనకాండగా పరిణమించి సుమారు ఏడెనిమిది లక్షల రూపాయల ఆస్తి నష్టమయింది. ఈదౌర్జన్యకాండలో పలువురు స్త్రీలుగాయపడ్డారు. వారిని ఆస్పత్రిలో చేర్చారు. ఒక ఆయిల్ మిల్లు, ఏడు దుకాణాలు, 18 ఇళ్లు ధ్వంసమయినాయి. దాదాపు 30 మందిని పోలీసులు అరెస్టుచేసి, 29 కేసులు పెట్టారు. పోలీసులు మొదటే జాగ్రత్త పడివుంటే, ఈ అల్లర్లు జరిగి ఉండేవి కావని, ఆర్య సమాజనాయకులు శ్రీ దూసాజా మున్నగువారు ఆ ప్రాంతం పరిశీలన తర్వాతఅన్నారు. దేవాలయాలు ఏమి చేశాయని, వాటిపై దాడి ఎందుకని వారు ప్రశ్నించారు.

ఉపశ్రుతి :

ఏమిటిసార్ ఎలా గెలిచారు. ఆశ్చర్యంగా ఉందే ? అనడిగాను ఒక నాయకుణ్ని. చావుతప్పి కన్నులొట్టపోయినట్టయిందోయ్‌అన్నారు. అనంతర కార్యక్రమం ఏమిటి ? అనడిగాను. ఇంతవరకు జరిగినదాన్ని పూడ్చేదెలాగా అనిఆలోచిస్తున్నాఅన్నారు. గాలివాటుచూడండి. ఏ పార్టీ అధికారానికివస్తే దానిలో పాగా వేయండి— అన్నాను. గట్టిగా అనకోయ్—అన్నారు ఆయన.

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

కె. జి. హెచ్. ఎల్. - కుప్పం

అనురాగానికి సమానమైనది ఏది?

అనురాగమే.

బి. ఎస్. పి. - ధర్మవరం

సృష్టి అంతటిలో తేలికైనది ఏమిటి?

ఇచ్చే—మాట!

పి. ఎస్. బి. - హైదరాబాదు

ప్రపంచానికి మేధావులు చేసినమేలు గొప్పదా? రాజకీయనాయకులు చేసిన మేలు గొప్పదా?

ఇద్దరూ ఇద్దరే! భూమిదున్నే రైతు చేస్తున్నాడు అసలు మేలు. ఈ పై యిద్దరూ తిన మరిగి జనం ప్రాణాలు తోడుతున్నారు!

జి. ఎస్. ఎల్. - హైదరాబాదు

ఈ కాలం పువ్వులలో సువాసన వుండడంలేదు. ఎందుచేత?

ఏముంది? మల్లెలు సహితం — వ్యాపారపు వంటే కద?! రసాయనిక ఎరువులూ, కలుషిత వాతావరణం— ఏ పువ్వు రాణిస్తుంది? ఏపుగా పెరుగుతుందే తప్ప.

ఎ. పి. - విజయనగరం

మీ జవాబులు చాలా పరిశీలిస్తే దాన్నిపట్టి మీకు ప్రేమపై సదభిప్రాయం లేదనిపిస్తుంది. నిజమేనా?

అన్ని రిసెర్చిల్లాగే— ఇదీ వుందిసార్! ప్రేమంటే ఏమిటని మీ ఉద్దేశ్యం? పంచవన్నెల కలా? గ్రాహలోకం, డ్యూయెట్లూ అనుకుంటున్నారా? ప్రేమ చాలా బాధ్యతలని వెంటపెట్టుకువస్తుంది. గుడ్డిగా ప్రేమించినా, తొలి చూపులో ప్రేమించినా, పెళ్లి కుదిరినా, పెళ్లికి ముందే ప్రేమించినా— దాని బాధ్యత అది మరచిపోదు. అందుకనే— ఈపూట ప్రేమించి రేపు ప్రేమించడం లేదనుకునే కుర్రకారులకి ప్రేమ 'కాటు' అర్థంకాదు. అందుకే ఆడపిల్లలు ప్రేమించడానికే— వ్యవధి తీసుకుంటారు. తీరా ప్రేమించాక అదిశాశ్వతం అవాలని వాళ్లనమ్మకం. ఈ రోజు 'హయ్' రేపు 'బై' కాదు ప్రేమ. అంచేత ఈసారి మళ్లీ పరిశీలించండి.

కె. ఎస్. పి. - శ్రీకాకుళం

ఇటీవల చలనచిత్రాలలో డ్యూయెట్లలో కోతిని చూపి దానిచేత గంతులు వేయిస్తున్నా రెందుచేత?

ఆ కుప్పిగంతులకీ హీరో హీరోయిన్ల కుస్తీపట్లకీ— ఆట్టే తేడాలేదు— ప్రేక్షకులారా గమనించండి అని.

జి. డి. ఆర్. - ఏలూరు

రామాయణాలు ఖండనలు తెగరాసేస్తున్నారు రచయిత్రులు. దేవుడున్నాడు లేడు అనే వర్గాల వాగ్వివాదాలు ఆడుకుంటున్నాయి. ఏమిటీ గందగోళమంతా?

ఏంలేదు రావుగారూ, ఉందనడానికీ— లేదనడానికూడా భయం—రెండింటికీ కారణాలు అన్వేషించేలా చేస్తూ వుంటుంది. అంతే. ఇవి చూసి మనంభయపడడం శుద్ధ దండుగ.

టి. వి. ఎస్. ఆర్; ఎస్. ఆర్. ఏ. టి. పి. అండలూరు

కె. రా. గారూ, మీరు భార్యగా, తల్లి, రచయిత్రి, సెన్సారు సభ్యురాలు— పైగా యీ ప్రశ్నలకు జవాబులిస్తూ బహు పాత్రాభినయంచేస్తూంటే మాకు ఆశ్చర్యం కల్గుతోంది. అన్ని పాత్రలను సక్రమంగా ఎలా నిర్వహిస్తున్నారు?

ఏముందీ వెరిసింపుల్ రూల్ ఒకటి వుంది. ఒక పాత్రకీ యింకో పాత్రకీ ఘర్షణ రాకుండా చూసుకోడం. అది అంచేత భార్యగావున్నప్పుడు తల్లి ఆలోచనలు రానివ్వను. రచయిత్రిగా వున్నప్పుడు వంటపని ఆలోచించను. ఇక సెన్సారు సభ్యురాలిగా వున్నప్పుడు సినిమా వాళ్ల గురించి ఆలోచించను!

ఏంసాధిద్దామని రచయిత్రి అయ్యారు?

నాకే తెలియదు!

దీపావళి కథలపై మూడవ బహుమతి రు. 100 లు పొందిన వ్యాసం

ఎన్నికైన వివిధరకాలయిన యితివృత్తాలు గల కథలను పరిశీలించి చూశాక యించుమించు కథలన్నీ కర్తవ్యబోధకంగా వున్నట్లు అనిపిస్తాయి.

సూర్యుడ్ని ఎవరూ నేరుగా చూడరు... చూడలేరు. రంగుటద్దాల్లోంచి గానీ, మసిబూసి గానీ చూస్తారు. నిజం కూడా అలాంటిదే అన్న పోలికని లౌక్యం గురించి చెబుతూ నావడం, కథకు అన్వయించడం బావుంది. మనసు తృప్తికోసం అబద్ధం ఆడాల్సిన సందర్భాలు ఎలా ఏర్పాడతాయో 'నిజం' కథ చెబుతుంది... సంవత్సరారంభంలో నిర్ణయాలు తీసుకోవడం, వాటిని అనుసరించి తీరాలనుకోవడం సహజం. కానీ, అవి ఎంతవరకూ ఫలిస్తాయన్నది కాలమే చెబుతుంది. బావమరదళ్ల సంభాషణల్లో శృంగారపు ఛాయలు కనిపిస్తాయి.

నా దృష్టిలో రెండవ కథయిన 'పనిష్మెంట్' చాలా చిన్న కథ. ఎంత చిన్న కథో అంత అర్థమున్న కథ కూడా. చిన్న

(7 వ పేజీ తరువాయి)

చిన్న పొరపాట్లు ఎంత పెద్ద ప్రమాదాలకు దారి తీస్తాయో సుబ్బారావు అనుభవం గుర్తుచేస్తుంది.

అక్షరాలు అందంగా వుండాలని ప్రయత్నిస్తే కనీసం అర్థమన్నా అవుతాయి. అర్థంకానీ వ్రాతలు ఎటువంటి అనర్థాలకు దారి చూపుతుందో తెలియజేయడానికి రచయిత చక్కని వుదాహరణ తీసుకున్నారు ఈ కథలో.

ఫార్మసిస్ట్ తెలుసుకుంటాడనే ధీమా డాక్టర్ల చేత అలా వ్రాయిస్తుందేమో తెలియదుగాని ఏ డాక్టరైనా యిది చదివి ఓ నిముషం ఆలోచిస్తే మంచిదే.

ఒకదానిపై ప్రేమ అధికమని చూపించడానికి నిగిలిన పాత్రలు— సంఘటనలను అంత కఠినంగా చిత్రించాలా అనిపించింది 'హృదయం' కథ చదివినపుడు. ఇది ఓ ఎనిమిదేళ్ల కుర్రాడి కథ. ఆ కుర్రాడికి ఓ పిల్లికి వుండే అనుబంధం ఎలాంటిదో అది దూరమైనపుడు ఆ పసి మనస్సు ఎలా విలవిలలాడుతుందో యిందులో చూస్తాం. చాలా సునిశితమైన శైలిలో సాగుతుంది. ఈ అంతర్జాతీయ బాలల సంవత్సరంలో ఇటువంటి కథ వుండడం న్యాయమేనేమో..

తరువాతి కథ 'పెద్ద కొడుకు'. ఇదివరకిలాంటి వెన్నో వచ్చాయి కానీ పాత్రలు- పాత్రలతో పలికించిన సంభాషణలు - సంభాషణలతో కథను నడిపించిన తీరు ప్రశంసించదగినదిగా వుంది

ఇక చివరిగా పోటీ కథల ప్రచురణలో మొదటి కథ 'పులి వన్నె మేక'. శైలిలో పదునుతనం కనిపించలేదు కానీ చివరన- 'నా కష్టార్జితానికి తగిన విలువ నివ్వడం యివ్వకపోవడం నీ చేతుల్లో వుంది' అన్న గజపతి మాటలు కథకు బలాన్నిచ్చాయి.

కనీసం పోటీ రూపేణానైనా యిలాంటి మంచి కథలను చదవ గలుగుతున్నందుకు సంతోషంగా వుంది

— యం. మహేశ్వర్, హైదరాబాద్.

ధర్మపథం —బులుసు వేంకట రమణయ్య

ఆత్మజ్ఞానం

భగవంతుని సృష్టిలో పశుపక్ష్యాదుల కంటె మానవునిలో ఒక ప్రత్యేకత ఉన్నది. అదే జ్ఞానం. దాన్ని అనుసరించే అతనికి మంచి చెడ్డలు, యుక్తాయుక్తాలు తెలుస్తూ ఉంటాయి. ఆ విధంగానే భగవత్ప్రసాదితమైన ఆత్మజ్ఞానం అందరికీ ఉంటుంది. కాని, మానవుణ్ణి ఆక్రమించిన మాయ ఆ జ్ఞానాన్ని కప్పివేస్తుంది. ఆ మాయ తొలగిపోతే, మానవునికి నిధిరూపమైన ఆత్మ జ్ఞానం గోచరమవుతుంది.

దీనికి ఉదాహరణంగా ఒక కథను తీసుకోవచ్చును. ఒక గొప్ప ధనవంతుడు ఒక పుణ్యక్షేత్రంలో జరుగుతున్న ఒక ఉత్సవానికి ప్రయాణమైనాడు. ఆయన తనతో తన ధనాన్ని ఒక సంచిలో ఉంచుకుని తనవద్దనే భద్రంగా ఉంచుకొన్నాడు. ఈ సంగతిని ఒక దొంగ కనిపెట్టి ఆ ధనమున్న సంచిని అపహరింప దలచాడు. ఆ దొంగ తాను కూడా యాత్రికుడనేనని, తానూ ఆ ధనికుడు పోదలచిన క్షేత్రానికే పోతున్నానని అతనితో చెప్పి తాను కూడా అతనితో కలిసి వస్తానని చెప్పాడు. "సరే! తోడుగా ఉంటావు; అలాగే రావచ్చును" అని ధనికుడు తల ఊచాడు. ఇద్దరూ కలిసియే ప్రయాణం చేశారు.

వారు కొంత దూరం పోయేసరికి ఒక గ్రామం వచ్చింది. అక్కడికి వెళ్ళేసరికి సాయంకాలమయింది. ఆ రాత్రికి ఆ వూరిలోని సత్రంలో బసచేసి మరునాడు మధ్యాహ్నానికి గమ్యస్థానం చేరుకోవాలని నిశ్చయించారు.

దొంగలు అర్ధరాత్రి సమయంలోనే—ఊరంతా మాటుమణిగి నిద్రలో మునిగి ఉన్నప్పుడే తమ వృత్తిని జరుపుకొంటారు గదా! ఆ దొంగకు పెందలకడనే నిద్రపోయి అర్ధరాత్రి సమయంలో నిద్రలేచి తన జీవనోపాధిని చూచుకోవడం అలవాటు. ఆ దొంగ, ధనికుడు భోజనాలుచేసి, పడకలు వేసుకొని ఒకరి ప్రక్క మరొకరు పడుకుని కొంతసేపు ఏదో లోకాభిరామాయణం చెప్పుకొన్నారు. కొలది సేపటిలోనే దొంగ నిద్రపోయాడు. అర్ధరాత్రి సమయంలో ఆ ధనవంతుడు గాఢ నిద్రలో ఉన్నప్పుడు అతని డబ్బుల సంచిని అపహరించి పారిపోవాలని అతని సంకల్పం.

ధనవంతుడు ప్రతిభాశాలి. ఆవలిస్తే పేగులు లెక్కపెట్టేవాడు. తోడి ప్రయాణీకుడు దొంగ అని, తన ధన సంచీని దొంగిలించడానికే తనతో పరిచయం చేసుకుని తన వెంట పడ్డాడని అతనికి తెలుసు. అందువల్ల దొంగ నిద్రపోయిన వెంటనే తన రొక్కపు సంచిని, అతని తలగడ క్రింద పెట్టి, తాను నిర్విచారంగా నిద్రపోయాడు. అర్ధరాత్రి సమయంలో దొంగకు అలవాటు ప్రకారం మెలకువ వచ్చింది. అతడు ధనికుని సంచీకోసం అతని తల క్రింద, ప్రక్క భాగాల్లోను, పడకక్రిందా వెతికాడు. ఎక్కడా అతనికి తాను కోరిన ఆ రొక్కపు సంచీ దొరకలేదు. తాను నిద్రపోతూ ఉన్నప్పుడు తన్ను మించిన గజదొంగ దాన్ని అపహరించి ఉండవచ్చునని ఆ దొంగ అనుకున్నాడు.

ఉదయాన్నే ధనవంతుడు నిద్రలేచాక దొంగ "అయ్యా! ఇక్కడ దొంగలు ఎక్కువగా ఉన్నారట! రాత్రి మీ వస్తువులేవీ పోలేదు కదా!" అని అడిగాడు. ఆయన "ఏమీ పోయి వుండవు. నేను ముందుగనే జాగ్రత్తపడి, నీ తలగడ క్రింద నా రొక్కపు సంచిని భద్రంగా వుంచాను" అని చెప్పి ఆ తలగడ ఎత్తి దాని క్రింద ఉన్న తన ధనపు సంచిని తీసుకున్నాడు. దీనిని చూచి, ఆ దొంగ నిర్ఘాంతపోయాడు.

భగవంతుడు ఆ ధనికుని వంటి వాడే! దొంగ మాయావృతుడైన మానవుని వంటివాడు. తాను కోరిన సొత్తు తన తల దగ్గరనే ఉన్నా దానిని తెలుసుకోలేక-పోగొట్టుకొన్నాడు.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


ముద్దు బిడ్డ మొదటి ఘన ఆహారం. ఇందులో సులభంగా జీర్ణమయ్యే బియ్యం, పుష్టికరమైన 11 విటమినులు, మరియు యినుము కలసివున్నాయి

నెస్టమ్

బిడ్డలకై తయారు చేయబడిన బియ్యపు సారం.

మీ ముద్దు బిడ్డకు ఘన రూపమైన ఆహారం పెట్టడం ప్రారంభించారంటే, ఆ బిడ్డకు మంచి పుష్టినిచ్చే ఆహారం యివ్వండి. అంతేకాదు, ఆ ఆహారం అతి సున్నితమైన ఆ బిడ్డ జీర్ణావయవముల మీద తేలికగా పనిచేసేదిగా కూడా వుండాలి. సులంభంగా జీర్ణమయ్యే ధాన్య ఆహారం బియ్యమేనని డాక్టర్లు అంగీకరించారు. అందుచేతనే మేము బియ్యంతో నెస్టమ్ క్రీమ్ తయారు చేశాము. ఇందులో మీ బిడ్డ ఆరోగ్యంగా పెరుగుటకు ముఖ్యంగా అవసరమైన విటమినులు, ఇనుము తగినంత పాళ్లలో చేరియున్నది.

మీ ముద్దు బిడ్డకు 3 నెలలు నిండగానే యీ ఆహారం యివ్వడం ప్రారంభింపవచ్చు. బిడ్డ పెరిగే కొద్దీ, యీ ఆహారానికి పండ్లు, కాయగూరలు, పప్పు, కలిపి, క్రొత్త క్రొత్త రుచులు చవి చూపించవచ్చు మెల్ల మెల్లగా.




బిడ్డల జీర్ణ విధానమునకు యెంతో అనువైనది. బిడ్డల పెరుగుదలకు చాలా చక్కనిది.



గరిష్ఠ ధర రు. 7-00 స్థానిక పన్నులు అదనం.


పూర్తి పోషక పదార్థములతో సులభంగా జీర్ణమగు నిండు ఆహారాన్ని తయారు చేయుటకై దీనిని పాలతో కలపండి.



ముందుగా కాచియుంచిన పాలను వంచుకోండి.



దానికి నెస్టమ్ కలపండి.



వెంటనే యిచ్చుటకు తయారు

NESTLÉ

SAA/FSL/N/1134

వికశించిన బిన్నీ సొగసుల్లో... అందాలు చిందులు వేస్తాయి



ఆకర్షణీయమైన ప్రింట్లు...
మనస్సును మత్తెక్కించే
డిజైన్లు...నూలు, 100%
పాలియెస్టర్, పాలియెస్టర్
మేళవింపుల్లో మృదువైన,

మనోహరమైన బట్టలు.
వికశించిన బిన్నీ వినూత్న
ప్రపంచం నిండా రంగులు,
డిజైన్లు...బిన్నీ నుంచి

మీరు ఆశించే గట్టిదనం,
నాణ్యతలతో సహా.
వికశించిన బిన్నీ అందాల్లో
మీరూ వికశిస్తారు!

బిన్నీ
అందాల ప్రింట్లకు
పెట్టింది పేరు

CAS : BC 31/79TE